


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**తెలుగు వైభవం వర్ధిల్లాలి**

5

- తెలుగు భాషా దినోత్సవాన సీఎం చంద్రబాబు ఆకాంక్ష

# చంద్రన్న.. మానవీయత

**నిర్వాసితులపట్ల ఉదారత చాటుకున్న ముఖ్యమంత్రి**

**వెలిగొండ త్యాగజీవులకు అండగా కూటమి సర్కారు**

**పునరావాస కాలనీలకు తరలింపునకు తక్షణ ఆర్థిక సాయం**

**రూ.768 కోట్ల పరిహారం చెల్లింపు**


**మరో రూ.169 కోట్ల ఎక్స్‌గ్రేషియా..**

**అర్హులను గుర్తించి న్యాయం చేయాలని ఆదేశాలు**

**ఆగస్టు 31న వెలిగొండ తొలి దశ ప్రారంభం**

ప్రాజెక్టులు నిర్మించడమే కాదు, నిర్వాసితుల జీవితాలకు భరోసా కల్పించినప్పుడే అభివృద్ధికి అర్థముంటుందని సీఎం చంద్రబాబు మరోసారి చాటిచెప్పారు. మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ ఆగస్టు 31న ప్రారంభం కానున్న నేపథ్యంలో.. నిర్వాసిత కుటుంబాలపట్ల ఆదరణ చూపించారు. ఇప్పటికే భారీగా పరిహారం చెల్లించిన ప్రభుత్వం.. ఇప్పుడు పునరావాస కాలనీలకు స్వచ్ఛందంగా తరలివెళ్లే కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం, పశువులకు దాణా, నిత్యావసర సరుకుల కిట్లు, మహిళా నిర్వాసితులకు ప్రత్యేక కిట్లను అందించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

4



అరకులోయ నియోజకవర్గం గన్నెలిలో సంజీవని ప్రాజెక్టు అమలు తీరును పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**సంజీవని.. తదుపరి**

# ఆరోగ్య విప్లవం

**రూ.250 కోట్లతో గిరిజన ఆరోగ్య మిషన్: ముఖ్యమంత్రి**

2

మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్యం కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా వైద్యం వారి దగ్గరకు రావాలన్నదే ప్రజా ప్రభుత్వం సంకల్పమని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని వ్యక్తిగత డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందించేలా చేపట్టిన సంజీవనితో ప్రతీ ఒక్కరి ఆరోగ్యాన్ని సంరక్షిస్తామని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టును త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.





అరకులోయ నియోజకవర్గం గన్నెలిలో సంజీవని ప్రాజెక్టును పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..
అనంతరం అరకు నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు. సమీక్షకు హాజరైన పార్టీ శ్రేణులు.

## మెగా డీఎస్సీపై ‘గొడ్డలి పార్టీ’ కుట్రలు

- ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం
- డీఎస్సీ విజేతలకు కూటమి ప్రభుత్వమే రక్షణ కవచం
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్
- రేపల్లెలో డీఎస్సీ విజేతల ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పిన మంత్రి

7





## ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులు పోటీ పడాలి

10

- క్రీడలను ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- ప్రతి జిల్లాలోనూ ప్రత్యేక క్రీడా శిక్షణా కేంద్రాలు
- తిరుపతిలో జాతీయ క్రీడల దినోత్సవ వేడుకల్లో మంత్రి కొల్లు


**కౌంట్‌డౌన్-2**

## సీబీఎన్.. జల భద్రత మహా విజన్

వెలిగొండ ప్రాజెక్టు మాత్రమే కాదు. పోలవరం, కృష్ణా డెల్టా స్థిరీకరణ, గంగా-గోదావరి-కావేరి నదుల అనుసంధానం వరకు విస్తరించిన బృహత్తర జల భద్రత విజన్‌లో కీలక భాగం. రాష్ట్ర నీటి భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి వ్యూహాత్మక దృష్టికోణం. పోలవరం ప్రాజెక్టు పూర్తయి కృష్ణా డెల్టాకు గోదావరి జలాలను మళ్లించగలిగితే, శ్రీశైలం జలాశయంలో ఆదా అయ్యే కృష్ణా జలాలను ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ కడప, రాయలసీమ ప్రాంతాలకు మళ్లించవచ్చన్నది చంద్రబాబు జల భద్రతా విజన్‌కు నిదర్శనం.

7





# సంజీవని తదుపరి.. ఆరోగ్య విప్లవం!

- మారుమూల ప్రాంతాల్లోనూ చెంతకే వైద్యం
- రూ.250 కోట్లతో గిరిజన ఆరోగ్య మిషన్
- ఆదివాసీల అభివృద్ధికి ఐదు సూత్రాలు అమలు
- గత పాలనలో బలవంతపు మత మార్పిడులు
- జే బ్రాండ్ల మద్యంతో ఆరోగ్యం నాశనం చేశారు
- గ్రూప్-1 అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్నారు
- ఏకగ్రీవాలపై అధికారంలో ఒక మాట... ఇప్పుడొక మాట
- 31న వెలిగొండకు కృష్ణాజలాలు...
- సెప్టెంబర్ 2న అనకాపల్లికి గోదావరి జలాలు
- గన్నెలలో సంజీవని కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

అరకు (చైతన్య రథం): మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్యం కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా వైద్యం వారి దగ్గరకు రావాలన్నదే ప్రజా ప్రభుత్వం సంకల్పమని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని వ్యక్తిగత డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందించేలా చేపట్టిన సంజీవనితో ప్రతీ ఒక్కరి ఆరోగ్యాన్ని సంరక్షిస్తామని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టును త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. అరకు లోయ నియోజకవర్గం గన్నెలిలో సంజీవని ప్రాజెక్టు అమలు తీరును ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేదిక వద్ద ముఖ్యమంత్రి ప్రసంగించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, అదే నిజమైన అభివృద్ధి అని చంద్రబాబు అన్నారు. గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య సదుపాయాల కోసం రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంప్లీషన్ మిషన్ తీసుకొస్తున్నట్టు ప్రకటించారు. సికిల్‌సెల్, తలసేమియా బాధితులకు నెలకు రూ.10 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో తక్కువ ధరకే మందులు అందించే జన ఔషధి కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పారు. అల్లూరి జిల్లాలో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. గతంలోనే అల్లూరి సీతారామరాజు గిరిజనులకు ఆయుర్వేద వైద్యాన్ని అందించారని గుర్తుచేశారు. అలాంటి మహనీయుడిని నిత్యం స్మరించుకునేందుకు కొత్తగా నిర్మించిన ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టామని చెప్పారు. థింసా నృత్యంతో గిరిజన బిడ్డలు గిన్నీస్ వరల్డ్ రికార్డు సృష్టించడం అభినందనీయమన్నారు. యోగా, ధ్యానంవంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ పెంచేందుకు సెల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

## డ్రోన్లతో అత్యవసర ఔషధాలు, వ్యాక్సిన్ల తరలింపు

ఏజెన్సీ ప్రాంతాల నుంచి రోగుల రక్త నమూనాలను డ్రోన్ల ద్వారా పెద్ద ఆసుపత్రులకు తరలించి పరీక్షలు నిర్వహించి చికిత్స అందించేలా చర్యలు చేపట్టామని సీఎం తెలిపారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా గర్భిణులకు సేవలందిస్తున్నామని, 104 వాహనాల ద్వారా సంచార వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్దే 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, ఇది రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ గేమ్ చేంజర్‌గా మారుతుందని అన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం అల్లూరి జిల్లాలో 150 వాహనాలతో ఎమర్జెన్సీ లైఫ్‌లైన్ నెట్‌వర్క్ ఉందని చెప్పారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐదు సూత్రాలతో ప్రణాళికలు రూపొందించామని చంద్రబాబు తెలిపారు. 'అడవి తల్లి బాట' పేరుతో రూ.1,000 కోట్లతో 905 కిలోమీటర్ల రహదారులు నిర్మించామని చెప్పారు. 1.60 లక్షల ఇళ్లకు కుళాయి ద్వారా నీరు అందించడంతో పాటు సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి పెంచేందుకు అరకు కాఫీని మరో లక్ష ఎకరాల్లో సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అరకు ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య పెరిగిందని, హోమ్‌స్టేల ద్వారా ఆతిథ్యం అందిస్తే గిరిజన కుటుంబాలకు ఆదాయం వస్తుందని చెప్పారు. పరిశ్రమల్లో గిరిజన యువతకు ఉద్యోగాలు దక్కేలా నైపుణ్యాభివృద్ధి కల్పిస్తామని తెలిపారు. వచ్చే మూడేళ్లలో లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆలోచన అన్నారు.

## జీఓ నెంబర్ 3కు ప్రత్యామ్నాయం

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలన్నీ స్థానికులకే దక్కేలా జీఓ నంబర్ 3ను తమ ప్రభుత్వమే తీసుకొచ్చిందని సీఎం అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో సుప్రీంకోర్టు దాన్ని రద్దు చేసిందని ఆరోపించారు. అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయాన్ని త్వరలో తీసుకొస్తామని తెలిపారు. గిరిజన బిడ్డలు దేశంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదవాలన్న ఉద్దేశంతో ఐఐటీ మద్రాస్‌తో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఐఐటీ, నీట్ వంటి పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. గిరిజన రైతులు తమ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్ కు తరలించేలా చేయూత అందించటమే ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్‌లో గిరిజన ప్రాంతాల ప్రజలు ముందున్నారని, పిల్లలే మన సంపద అనే సిద్ధాంతాన్ని వారు ఆచరిస్తుండటం గర్వకారణమన్నారు. 2014లో విశాఖ జిల్లాలో ఏర్పాటు చేసిన మెడ్‌టెక్ జోన్ ఇప్పుడు ప్రపంచ స్థాయి వైద్య పరికరాలను తయారు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. కరోనా సమయంలో పెద్దఎత్తున వైద్య పరికరాలు అందించిందన్నారు. మెడ్‌టెక్ జోన్ ఉత్పత్తులు అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టు ద్వారా ప్రపంచానికి ఎగుమతి అవుతాయని చెప్పారు. సెప్టెంబరు 2న పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకొస్తున్నామని సీఎం తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే డీఎస్సీ ద్వారా పెద్దఎత్తున ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. తొలి సంతకంతో 16 వేల ఉద్యోగాలు ఇస్తే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

## బలవంతపు మత మార్పిడులకు కేరాఫ్ అడ్రస్ గొడ్డలి పార్టీ

గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేసి వ్యవస్థలను అస్తవ్యస్తం చేశారని చంద్రబాబు విమర్శించారు. జే బ్రాండ్లు, కల్తీ మద్యం ద్వారా కొన్ని వేల మందిని పొట్టన పెట్టుకుని ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేశారని ఆరోపించారు. జే బ్రాండ్లను రద్దు చేసి మద్యం విధానాన్ని ప్రక్షాళన చేశామని చెప్పారు. గతంలో గంజాయి ద్వారా ఏజెన్సీ ప్రాంతానికి చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఇప్పుడు కాఫీ, మిరియాలు వంటి ప్రత్యామ్నాయ పంటలతో గిరిజనులకు ఆదాయ మార్గాలు చూపుతున్నామని తెలిపారు. గ్రూప్-1 పరీక్షల్లో గత పాలకులు అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆర్డీఓ స్థాయి అధికారులను ఎంపిక చేసే పరీక్షా పత్రాలను ఓ ఎలక్ట్రీషియన్, ఓ అటెండర్ చేత దిద్దించారని అన్నారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. గత పాలనలో దేవాలయాల ప్రతిష్ఠను దెబ్బతీశారని, బలవంతపు మత మార్పిడులు చేశారని చంద్రబాబు ఆరోపించారు.

ఓ మాజీ మంత్రి కోడలు బయటకు వచ్చి ఇంట్లో జరిగిన ఘటనలను వెల్లడించిందన్నారు. బలవంతంగా మత మార్పిడి చేయించే ప్రయత్నం చేశారని ఆమె చెప్పినట్లు తెలిపారు. బయట హిందువులుగా చెలామణి అవుతూ మతం మార్చే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. మత విశ్వాసాలను ఎవరూ తప్పుపట్టరని, కానీ బలవంతంగా మత మార్పిడి చేయడం సరికాదన్నారు. గత పాలకుల ఐదేళ్లలో దేవాలయాలపై దాడులు జరిగాయని, వాటి పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. వారి పార్టీలో ఉండాలంటే మత మార్పిడి చేసుకోవాల్సిన పరిస్థితి తెచ్చారని ఆరోపించారు. ఆ పార్టీతో చేతులు కలిపిన ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు జైలు పాలయ్యారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపైనా పూటకో మాట ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని సీఎం ఎద్దేవా చేశారు. గతంలో ఏకగ్రీవమని ఇప్పుడు ఎక్కడా కాకూడదనటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.





అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు మండలం గన్నెల పంచాయతీ ఆర్కే నగర్‌లో సంజీవని కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఆర్‌కె నగర్‌లో సంజీవని లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి మాట్లాడారు. గన్నెల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం డ్రోన్ ద్వారా రక్త నమూనాల రవాణా విధానాన్ని పరిశీలించారు.














# చంద్రన్న మానవీయత!

- నిర్వాసితులపట్ల ఉదారత చాటుకున్న ముఖ్యమంత్రి
- వెలిగొండ త్యాగజీవులకు అండగా కూటమి సర్కారు
- పునరావాస కాలనీలకు తరలింపునకు తక్షణ ఆర్థిక సాయం
- రూ.768 కోట్ల పరిహారం చెల్లింపు
- మరో రూ.169 కోట్ల ఎక్స్‌గ్రేషియా..
- అర్హులను గుర్తించి న్యాయం చేయాలని ఆదేశాలు
- ఆగస్టు 31న వెలిగొండ తొలి దశ ప్రారంభం



అమరావతి (చైతన్య రథం): ప్రాజెక్టులు నిర్మించడం మాత్రమే అభివృద్ధి కాదని.. వాటి కోసం భూములు, ఇళ్లు, ఊళ్లను త్యాగం చేసిన కుటుంబాల జీవితాలకు భరోసా కల్పించినప్పుడే అభివృద్ధికి అర్థం ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి చాటిచెప్పారు. మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ ఆగస్టు 31న ప్రారంభం కానున్న నేపథ్యంలో.. నిర్వాసిత కుటుంబాలపట్ల ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోంది. ఇప్పటికే భారీగా పరిహారం అందించడంతోపాటు, పునరావాస కాలనీలకు స్వచ్ఛందంగా తరలివెళ్లే కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం, పశువులకు దాణా, నిత్యావసర సరుకుల కిట్లు, మహిళా నిర్వాసితులకు ప్రత్యేక కిట్లను అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో అధికార యంత్రాంగం ఈ ఏర్పాట్లను వేగవంతం చేసింది.

### నిర్వాసితులే తొలి ప్రాధాన్యం

వెలిగొండ ప్రాజెక్టు కోసం తమ భూములు, ఇళ్లు, పూర్వీకుల ఊళ్లను వదులుకుంటున్న కుటుంబాల త్యాగాన్ని గుర్తించిన ప్రభుత్వం.. ప్రాజెక్టు ప్రారంభానికి ముందే పునరావాస, పరిహార ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తోంది. కేవలం 48 రోజుల్లోనే 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించడం ఇందుకు నిదర్శనం. తొలి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లు, మూడో విడతలో 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు అందించారు. దీంతో ఆర్‌అండ్‌ఆర్ ప్రక్రియలో దాదాపు 85 శాతం పూర్తయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇక్కడితో కూటమి ప్రభుత్వం ఆగలేదు. కటాఫ్ తేదీ కారణంగా పరిహారం అందని అర్హులను కూడా ఆదుకునే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. 2019 కటాఫ్ తేదీ తర్వాత 2026 నాటికి 18 ఏళ్లు నిండిన అర్హులైన నిర్వాసిత యువతకు ఎక్స్‌గ్రేషియా అందించాలని నిర్ణయించింది. గెజిట్ నోటిఫికేషన్‌లో పేరు లేకపోయినా, సామాజిక-ఆర్థిక సర్వేలో నమోదు కాకపోయినా, అర్హత ఉన్న వారిని గుర్తించి న్యాయం చేయాలని సీఎం ఆదేశించారు. ఇందుకోసం రూ.169 కోట్ల ఎక్స్‌గ్రేషియా ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దాదాపు 1,800 గ్రీవెన్సులు, పిటిషన్లను పరిశీలించి అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టింది.

### ఊరు మారినా.. జీవితం ఇబ్బందుల్లో పడకూడదనే భరోసా

వెలిగొండ తొలి దశలో నీటిని నిల్వ చేసి విడుదల చేయాలంటే ముంపు గ్రామాలనుంచి నిర్వాసిత కుటుంబాలను పునరావాస కాలనీలకు తరలించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో కుటుంబాలను బలవంతంగా తరలించడం కాకుండా.. వారు స్వచ్ఛందంగా కొత్త కాలనీలకు వెళ్లేందుకు అవసరమైన తక్షణ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఇందులో భాగంగా మొత్తం రూ.4.068 కోట్లను మూడు ప్రధాన విభాగాల్లో ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పశువుల దాణా కోసం రూ.65.8 లక్షలు కేటాయించింది. పది గ్రామాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల వద్ద ఉన్న 4,933 పశువులకు 30 రోజులపాటు దాణా అందించనుంది. ఇందుకోసం 295.98 మెట్రిక్ టన్నుల దాణా అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇది చిన్న విషయం కాదు. గ్రామం మారిన కుటుంబానికి ఇల్లు, ఉపాధి మాత్రమే కాదు. పశువులు కూడా కుటుంబ ఆస్తిలో కీలక భాగమే. పశువులను వదిలి కొత్త ప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి రాకుండా, వాటి పోషణ బాధ్యతను కూడా ప్రభుత్వం తాత్కాలికంగా తీసుకోవడం పునరావాస ప్రక్రియలో మానవీయ కోణాన్ని ప్రతిబింబిస్తోంది.

### ఇంటి వంటగదికి సర్కారు అండ

పునరావాస కాలనీలకు తరలే కుటుంబాలకు నిత్యావసర సరుకుల కొరత రాకుండా ప్రభుత్వం మరో చర్య చేపట్టింది. సుమారు రూ.2.81 కోట్లతో 10 వేల నిత్యావసర సరుకుల కిట్లను అందించనుంది. ఒక్కో కిట్ విలువ రూ.2,818. ఇందులో 25 కిలోల బియ్యం, కిలో పప్పు, కిలో చక్కెర, లీటర్ వంటనూనె, రెండు కిలోల ఉల్లిపాయలు, రెండు కిలోల బంగాళాదుంపలు ఉంటాయి. అంటే కొత్త కాలనీలోకి అడుగుపెట్టిన వెంటనే కుటుంబం కనీసం నెల రోజులపాటు నిత్యావసరాల కోసం ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. పునరావాసాన్ని కేవలం ఇల్లు కేటాయించడంతో ముగించకుండా.. కొత్త జీవితాన్ని ప్రారంభించే తొలి రోజుల అవసరాల వరకూ ప్రభుత్వం పట్టించుకుంటోందనే సంకేతాన్ని ఇది ఇస్తోంది.

### మహిళల కోసం ప్రత్యేక గౌరవం

నిర్వాసిత మహిళలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక కిట్లను కూడా సిద్ధం చేస్తోంది. ఇళ్లలోకి ప్రవేశించే సందర్భంగా మొత్తం 6,000 మంది మహిళా నిర్వాసితులకు ఒక్కొక్కటి రూ.1,000 విలువైన ప్రత్యేక కిట్ అందించనుంది. ఇందులో చీర, గాజులు, పసుపు, కుంకుమ ఉంటాయి. ఇందుకోసం రూ.60 లక్షలు కేటాయించింది. పునరావాస ప్రక్రియలో మహిళల భావోద్వేగాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం ద్వారా.. కొత్త ఇంటిలోకి అడుగుపెట్టే సందర్భాన్ని ఒక ఆత్మీయ సందర్భంగా మార్చే ప్రయత్నం చేస్తున్నట్టు ఈ చర్య స్పష్టం చేస్తోంది. పునరావాసం అంటే కేవలం గణాంకాలు, పరిహారం, ఇళ్ల నిర్మాణం కాదని.. అది కుటుంబాల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న ప్రక్రియ అని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించారనడానికి ఇది నిలువెత్తు నిదర్శనం.

### ‘చివరి నిర్వాసితుడికీ న్యాయం’

వెలిగొండ నిర్వాసితుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటున్న తాజా నిర్ణయాల్లో అత్యంత కీలకమైనది.. ఇంకా పరిహారం అందని అర్హులెవరూ మిగలకూడదన్న వైఖరి. ఇటీవల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ చివరి నిర్వాసితుడికీ న్యాయం జరిగే వరకు పరిహారం, ఇతర సహాయ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. పునరావాస కాలనీల్లో అవసరమైన మౌలిక వసతులను కూడా వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇప్పటికే రూ.768 కోట్ల పరిహారం అందించినప్పటికీ.. ఇంకా సుమారు రూ.132 కోట్ల మేర చెల్లింపులు మిగిలి ఉన్నట్టు తాజా సమాచారం. వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది.

### వెలిగొండపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి

వెలిగొండ ప్రాజెక్టుతో చంద్రబాబు అనుబంధం మూడు దశాబ్దాల నాటిది. 1996లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు.. ఇప్పుడు అదే ప్రాజెక్టు తొలి దశను ప్రారంభించబోతున్నారు. అందుకే వెలిగొండను ఆయన తన రాజకీయ, పరిపాలనా ప్రయాణంలో ఒక ప్రత్యేక బాధ్యతగా భావిస్తున్నారు. ఇటీవల నిర్వాసితులతో మాట్లాడుతూ.. తానే శంకుస్థాపన చేశానని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తానే ప్రారంభిస్తున్నానని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా పరమైన అనేక అవరోధాలు ఎదురైనప్పటికీ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులకు వేగం పెంచింది. గత రెండేళ్లలోనే సివిల్, టన్నెల్ పనుల వేగవంతానికి సుమారు రూ.2,250 కోట్లు ఖర్చు చేసినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. తొలి దశ ద్వారా సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, దాదాపు నాలుగు లక్షల మందికి తాగునీరు అందనుంది.

### అభివృద్ధితో పాటు మానవీయత

వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం కరవు ప్రాంతాల ప్రజలకు ఎంతటి శుభవార్తో.. అదే సమయంలో ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాలకు కూడా ఇది ఒక కొత్త అధ్యాయం. మూడు దశాబ్దాలుగా ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన కుటుంబాలు ఇప్పుడు తమ త్యాగానికి ప్రతిఫలంగా పరిహారంతోపాటు పునరావాసం, కొత్త జీవితం కోసం ప్రభుత్వ భరోసాను కోరుకుంటున్నాయి. ఆ కోణంలో చూస్తే.. రూ.768 కోట్ల పరిహారం, మరో రూ.169 కోట్ల ఎక్స్‌గ్రేషియా, యువతకు ఆర్థిక సాయం, పశువులకు దాణా, కుటుంబాలకు నిత్యావసర కిట్లు, మహిళలకు ప్రత్యేక కిట్లువంటి చర్యలు ఒకే సందేశాన్ని ఇస్తున్నాయి. “వెలిగొండ కోసం మీరు త్యాగం చేశారు. మీ త్యాగాన్ని ప్రభుత్వం మరచిపోదు” అన్న భరోసాను కల్పించే ప్రయత్నంగా ఇది కనిపిస్తోంది. ఆగస్టు 31న కృష్ణా జలాలు నల్లమలసాగర్ వైపు పరుగులు తీయనున్న వేళ.. ఒకవైపు మూడు దశాబ్దాల కరవు ప్రాంతాల కల సాకారం కానుంది. మరోవైపు ఆ కల సాకారం కోసం తమ ఊళ్లను, భూములను త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాలకు కొత్త జీవితానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ప్రాజెక్టు ప్రారంభించడం ఒక బాధ్యత అయితే.. ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన ప్రతి కుటుంబాన్ని గౌరవంగా పునరావాసం కల్పించడం మరో బాధ్యత. ఈ రెండింటినీ సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధే.. వెలిగొండకు మరో మానవీయ కోణాన్ని జోడిస్తోంది.

## పుంగనూరు టీడీపీ ఇన్‌ఛార్జిగా మధు ఏనుగంటి




అమరావతి (చైతన్యరథం): పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా మధు ఏనుగంటిని నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు ఒక ప్రకటనలో పల్లా తెలిపారు.

# ప్రజా హృదయాలలో చైతన్య రథసారథికి చిరస్థానం



### సీఎం చంద్రబాబు నాయుడు నివాళి

అమరావతి (చైతన్య రథం): చైతన్య రథసారథి నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "నాకు అత్యంత ఆత్మీయుడు, మా బావమరిది నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పిస్తున్నాను. రాజ్యసభ సభ్యుడిగా, రాష్ట్ర మంత్రిగా ప్రజా సేవలో అశేష సేవలు అందించిన హరికృష్ణ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉంటారు. సినీ నటుడిగా కూడా ఆయన తనదైన ముద్ర వేశారు" అని పేర్కొన్నారు.

### చైతన్య రథసారథికి నివాళి: లోకేష్

చైతన్య రథసారథి నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా మంత్రి లోకేష్ ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "రాజకీయ నాయకుడిగా, నటుడిగా తెలుగు ప్రజలకు ఆయన విశేష సేవలందించారు. నిబద్ధతకు నిలువెత్తు రూపంగా నిలిచారు. హరి మామయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా వారి జ్ఞాపకాలు, ప్రేమ మా హృదయాలలో ఎప్పటికీ సజీవంగానే ఉంటాయి" అని పేర్కొంటూ నివాళి అర్పించారు.

# తెలుగు వైభవం వర్ధిల్లాలి

**భారతీయ భాషా యాప్‌ను ప్రస్తావిస్తూ.. సీఎం చంద్రబాబు ఆకాంక్ష**



అమరావతి (చైతన్య రథం): తరతరాలకు తెలుగు వైభవం వర్ధిల్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "దేశ భాషలందు తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన మన తెలుగు భాష.... మాటల్లోనే కాదు, అక్షరాల్లోనూ తరతరాలకు సజీవంగా నిలవాలి. తెలుగు వైభవం వర్ధిల్లాలి. నేటి డిజిటల్ తరంలో కూడా మన పిల్లలకు తెలుగు చదవడం, తెలుగు అక్షరాలు రాయడం అలవాటు కావాలి. చిన్ననాటి నుంచే అక్షరంపై ఆసక్తి, భాషపై అభిమానం పెంచితేనే మన తెలుగు లిపి భావితరాల్లో వెలుగుతుంది. ఇందులో భాగంగా పిల్లలకు ఆటపాటలతో పాటు తెలుగుతో భారతీయ భాషలను చదవడం, రాయడం నేర్పించే Coolphabets యాప్‌ను రూపొందించడం అభినందనీయం. అందుకు కారకులైన కొల్లు రంజిత్, వెంకట్ ఏలేటితోపాటు వారి బృందాన్ని అభినందిస్తున్నాను. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా యాప్ విడుదల చేయడం హర్షణీయం. ఏఐ సాంకేతికతతో పిల్లల చేతిరాతను పరిశీలించి, అవసరమైన మార్గదర్శకత్వం అందించేలా ఈ యాప్‌ను రూపొందించడం సంతోషకరం, సాంకేతికత మన భాషకు దూరం చేయకూడదు, మరింత చేరువ చేయాలి. మన భాష, మన లిపి మన సంస్కృతికి చిరునామా, మన తెలుగు జాతికి గుర్తింపు. తేనెలొలుకు తెలుగు భావితరాల్లోనూ చిరస్థాయిగా వెలుగొందాలని కోరుకుంటున్నాను.

# మన తెలుగు భాషకు పూర్వవైభవం

**తెలుగు భాషా దినోత్సవాన సీఎం చంద్రబాబు ఆకాంక్ష**

అమరావతి (చైతన్య రథం): తెలుగు భాష పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "తెలుగు ప్రజలందరికీ 'తెలుగు భాషా దినోత్సవం' శుభాకాంక్షలు. ప్రముఖ తెలుగు భాషా శాస్త్రవేత్త, రచయిత గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా నిర్వహించుకునే తెలుగు భాషా దినోత్సవం తెలుగు భాషా ప్రాశస్త్యాన్ని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదు. తెలుగు భాష పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

### గిడుగు స్మృతికి ఘన నివాళి

వాడుక భాషోద్యమానికి ఆద్యుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "తెలుగు భాషా వికాసానికి గిడుగు వెంకట రామమూర్తి అందించిన సేవలు చిరస్మరణీయం. గిడుగు రామమూర్తి కృషికి గుర్తింపుగా ప్రతి ఏటా జరిపే తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.


## సీఎం చంద్రబాబు చేతుల మీదుగా

# రేపు 'వెలిగొండ' ప్రారంభం

**ముఖ్యమంత్రి పర్యటనకు ముమ్మరంగా ఏర్పాట్లు - అధికారులతో మంత్రుల సమీక్ష**



మార్కాపురం (చైతన్యరథం): జలవనరుల అభివృద్ధి, రైతుల సంక్షేమం, కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు ఉద్ఘాటించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమప్రాంత ప్రజలకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. చిరకాల స్వప్నం వెలిగొండ ప్రాజెక్ట్ సాకారం కానున్న ఈ చారిత్రాత్మక ఘట్టానికి నియోజకవర్గ ప్రజలు, రైతులు, యువత, మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 31న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టు నుంచి నల్లమలసాగర్ రిజర్వాయర్‌కు నీటి విడుదల కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు, సమన్వయంపై మంత్రులు ఎమ్మెల్యేలు, అధికారులు శనివారం సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టు నుంచి నీటి విడుదల, సీఎం సభ జరిగే ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. మార్కాపురం జిల్లా దోర్నాల మండలం గంటవాని పల్లి గ్రామ వెలిగొండ ఫీడర్ కెనాల్ వద్ద సమీక్ష జరిపారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్, ప్రాజెక్ట్ పనులు, ఫీడర్ కెనాల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మార్కాపురం మార్కెట్ యార్డులో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్ బాబు, ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, అశోక్ రెడ్డి, మద్దిపాటి వెంకటరా, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, ముఖ్యమంత్రి టూర్ కోఆర్డినేటర్ రఘు, వెలిగొండ ప్రాజెక్ట్ అధికారులు, దోర్నాల మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



స్వర్గీయ నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పార్టీ నేతలు.











# సీబీఎన్.. జల భద్రత మహా విజన్

- పోలవరం నుంచి గంగా-గోదావరి-కావేరి వరకు..
- నీటి భద్రతపై ముఖ్యమంత్రి మహా ప్రణాళిక రాయలసీమకు వరం..
- వెలిగొండతో మొదలైన జల భద్రత యాత్ర

కౌంట్ డౌన్ 2



దేశంలో నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారంగా గంగా–గోదావరి–కావేరి నదుల అనుసంధానం చేయాలని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో తాను ప్రతిపాదించినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల పలు సందర్భాలలో ప్రస్తావించారు. ప్రధానమైన ఐదు నదులను అనుసంధానిస్తే నాలుగు రాష్ట్రాల్లో నీటి ఎద్దడి తీరడంతోపాటు, దేశానికే శాశ్వత నీటి భద్రత లభిస్తుందన్నది ఆయన అభిప్రాయం, జలవ్యూహం. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితమైన ఆలోచన కాదు, జాతీయస్థాయిలో నీటి వనరుల నిర్వహణపై ఆయనకున్న దీర్ఘకాలిక దృక్పథానికి నిలువెత్తు నిదర్శనం!

## వంశధార నుంచి పెన్నా వరకు

రాష్ట్ర అసెంబ్లీలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై జరిగిన చర్చ సందర్భంలో కూడా ముఖ్యమంత్రి నదుల అనుసంధానంపై తన దీర్ఘకాల ఆకాంక్షను వ్యక్తం చేశారు. గంగా–కావేరి నదుల అనుసంధానం తన చిరకాల కోరికగా పేర్కొన్న ఆయన, రాష్ట్రంలో వంశధార నుంచి పెన్నా నది వరకు జలాలను అనుసంధానిస్తే ఆంధ్రప్రదేశ్‌లో నీటి సమస్య అన్నదే ఉండదని స్పష్టం చేశారు. నదులను అనుసంధానం చేసిన "తెలుగు తల్లి"కి జలహారతి ఇస్తామని కూడా ఆయన భావోద్వేగంగా ప్రకటించారు. ఇప్పటివరకు ఇరిగేషన్ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్టు ఆయన వెల్లడించారు.

## రాయలసీమ: రాళ్లసీమనుంచి సస్యశ్యామలం వైపు

దశాబ్దాలుగా నీటి కొరతతో సతమతమవుతున్న రాయలసీమను "రాళ్లసీమ"గా మారకుండా కాపాడిన దార్శనికుడిగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావును ముఖ్యమంత్రి చంద్రబాబు స్మరించుకున్నారు. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ, వెలిగొండ, పోలవరం, ఇతర అనుసంధాన ప్రాజెక్టుల ద్వారా రాయలసీమకు శాశ్వత నీటి భద్రత కల్పించడమే తన లక్ష్యమని ఆయన అనేక సందర్భాలలో స్పష్టం చేయడం తెలుగు ప్రజలకు తెలీంది కాదు. వెలిగొండ జలాలు నేరుగా రాయలసీమలోకి ప్రవేశించకపోయినా, పోలవరం–శ్రీశైలం–వెలిగొండ అనుసంధాన వ్యూహం ద్వారా పరోక్షంగా రాయలసీమ జిల్లాలకు కూడా ప్రయోజనం చేకూరనుంది.

వెలిగొండ ఒక ప్రాజెక్టు మాత్రమే కాదు. పోలవరం, కృష్ణా డెల్టా స్థిరీకరణ, గంగా–గోదావరి–కావేరి నదుల అనుసంధానం వరకు విస్తరించిన బృహత్తర జల భద్రత విజన్‌లో ఒక కీలక మలుపు ముక్క. రాయలసీమ కరవు నివారణపై సీఎం చంద్రబాబు దీర్ఘకాలిక ప్రణాళిక ఏమిటి?

ఇప్పటివరకూ వెలిగొండ ప్రాజెక్టును ప్రత్యేక నిర్మాణంగా చూశాం. అయితే వాస్తవానికి ఇది రాష్ట్ర నీటి భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఉన్న విస్తృత దృష్టికోణంలో చిన్న భాగం మాత్రమే. ఆ మొత్తం చిత్రం స్వరూపమే వేరు. వెలిగొండ ప్రాజెక్టు జల భద్రత ప్రణాళికలో ఒంటరిగా నిలబడదు. ఇది పోలవరం ప్రాజెక్టుతో ముడిపడిన విస్తృత వ్యూహంలో భాగం. పోలవరం ప్రాజెక్టు పూర్తయి కృష్ణా డెల్టాకు గోదావరి జలాలను మళ్లించగలిగితే, శ్రీశైలం జలాశయంలో సాధారణంగా కృష్ణా డెల్టా అవసరాలకు వినియోగించే జలాలను ఆదా చేయవచ్చు. ఈ ఆదా అయిన జలాలను ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ కడప, రాయలసీమ ప్రాంతాలకు మళ్లించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో ప్రస్తావించారు, వివరించారు. అంటే వెలిగొండకు కావాల్సిన నీటి భద్రత, పోలవరం పూర్తయితే మరింత పటిష్టం అవుతుందన్నమాట. ఈ రెండు ప్రాజెక్టుల మధ్య అనుసంధానం రాష్ట్ర జల వ్యూహంలో కీలకమైన అంశం.

## ఎల్‌నినో సవాళ్ల మధ్య దీర్ఘకాలిక ఆలోచన

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సుమారు 50 శాతం వరకూ వర్షపాతం లోటు నమోదైంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలకు ఆశించిన స్థాయిలో నీరు చేరలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్క వర్షాకాలంపైనే ఆధారపడకుండా, నదుల అనుసంధానం, బహుళ జలాశయాల నిర్వహణ ద్వారా దీర్ఘకాలిక నీటి భద్రత సాధించాలన్నదే ప్రభుత్వ వ్యూహం. వెలిగొండ వంటి ప్రాజెక్టులు ఈ వ్యూహంలో కీలక మైలురాళ్లుగా నిలుస్తాయి.

## రెండో పుష్కరాల ఏర్పాట్లు

తన హయాంలో రెండోసారి కృష్ణా పుష్కరాలు జరగనున్నాయని, వాటికి భారీ ఏర్పాట్లు చేస్తున్నామని కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రస్తావించారు. నదీ జలాల పవిత్రతను, వాటి సద్వినియోగాన్ని ఏకకాలంలో గౌరవించే ఈ దృక్పథం, నీటి వనరుల నిర్వహణపై ఆయనకున్న సమగ్ర అవగాహనకు నిదర్శనం.

## వెలిగొండ: పెద్ద చిత్రంలో ఒక ముఖ్యమైన ముక్క

వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ ప్రారంభం అనేది విడిగా చూడాల్సిన జల సంబరం కాదు. ఇది రాష్ట్ర, జాతీయ స్థాయిలో నీటి భద్రతపై సాగుతున్న సుదీర్ఘ ప్రయత్నంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా చూడాల్సిన ప్రాధాన్యతాంశం. పోలవరం పూర్తయ్యాక కృష్ణా డెల్టా స్థిరీకరణ, ఆ తర్వాత ఆదా అయ్యే జలాల మళ్లింపు, గంగా–గోదావరి–కావేరి అనుసంధానం వంటి బృహత్తర ప్రణాళికలు కార్యరూపం దాలిస్తే, వెలిగొండలాంటి ప్రాజెక్టులు మరింత బలోపేతం అవుతాయి. కరవు ప్రాంతాల భవిష్యత్తు ఈ మొత్తం జల వ్యూహంపైనే ఆధారపడి ఉంది.



*(చివరి కథనంలో: ఆగస్టు 31న ప్రారంభోత్సవం రోజున ఏం జరగనుంది? ట్రయల్ రన్ వివరాలు, ఫేజ్–2 ప్రణాళికలు, మార్కాపురం హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన సహా పూర్తి వివరాలు.)*

చైతన్యరథం

# మెగా డీఎస్సీపై 'గొడ్డలి పార్టీ' కుట్రలు

- ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం
- డీఎస్సీ విజేతలకు కూటమి ప్రభుత్వమే రక్షణ కవచం
- రెవెన్యూ మంత్రి అనగాని
- రేపల్లెలో డీఎస్సీ విజేతల ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పిన మంత్రి

రేపల్లె (చైతన్యరథం): కేవలం రాజకీయ లబ్ధి కోసం, కష్టపడి ఉద్యోగాలు సాధించిన నిరుపేద ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా 'గొడ్డలి పార్టీ' నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి అబద్ధాలను తీవ్రంగా ఖండిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. మెగా డీఎస్సీ నియామకాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలతో మనోవేదనకు గురవుతున్న డీఎస్సీ విజేతల్లో ధైర్యం నింపేందుకు మంత్రి అనగాని శనివారం బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలో పర్యటించారు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన సుధీర్, ఫాసియా బేగం, లావణ్య, నవ్య, తదితర అభ్యర్థుల ఇళ్లకు స్వయంగా వెళ్లి, డీఎస్సీలో ఉద్యోగం కోసం వారు కష్టపడిన వైనాన్ని తెలుసుకుంటూ.. డీఎస్సీపై జరుగుతున్న ప్రచారాలతో వారు పడుతున్న ఆవేదనను తెలుసుకున్నారు. మెగా డీఎస్సీపై జరుగుతున్న ప్రచారంపై ఎలాంటి ఆందోళన చెందవద్దని, డీఎస్సీ విజేతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మనోధైర్యాన్ని అందించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం 16,347 ఉద్యోగాలతో మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారని, కేవలం 148 రోజుల్లోనే అత్యంత పారదర్శకంగా నియామక ప్రక్రియను పూర్తి చేశామని మంత్రి అనగాని తెలిపారు. కేవలం రూ.750 అప్లికేషన్ ఫీజు తప్ప ఎవరికీ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా, లంచాలకు తావులేకుండా అర్హత ఆధారంగానే నిరుపేదలకు ఉద్యోగాలు దక్కాయని స్పష్టం చేశారు.

మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి వైసీపీ నేతలు 300కు పైగా కోర్టు కేసులు వేసినప్పటికీ, న్యాయపోరాటంలో వాటన్నింటినీ అధిగమించి అభ్యర్థులకు ఉద్యోగాలు అందించామని పేర్కొన్నారు. సమాజానికి మార్గదర్శకులుగా నిలవాల్సిన ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని దెబ్బతీసేందుకు అరాచక శక్తులు కుట్రలు పన్నుతున్నాయని ధ్వజమెత్తారు. ఉద్యోగాలు సాధించిన వారిలో 90 శాతానికి పైగా ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, రెక్కాడితే గానీ డొక్కాడని పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలే ఉన్నారన్నారు. సొంత ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన వారిని 'డబ్బులిచ్చి కొనుక్కున్నారు' అని అవమానించడం గొడ్డలి పార్టీ నేతల అసహ్యకర రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. కష్టపడి ఉద్యోగం సాధించిన వారిని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రక్షణ కవచంలా కాపాడుకుంటారని మంత్రి తెలిపారు.

స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు జరిగాయంటూ వైసీపీ చేస్తున్న విమర్శలను మంత్రి అనగాని తిప్పికొట్టారు. స్పోర్ట్స్ కోటా కింద పోస్టులను కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా భర్తీ చేశామని, బాధితులెవరైనా ఉంటే ఆధారాలు బయటపెట్టాలి గానీ, ఒక్క అభ్యర్థి కూడా ఫిర్యాదు చేయకపోగా గొడ్డలిపార్టీ నీచ రాజకీయం చేయడం దారుణమని ఫైర్ అయ్యారు. ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా రెస్పాన్స్ షీట్లు, గ్రీవెన్స్ అవకాశాలు కల్పించి నియామకాలు చేపట్టిందని స్పష్టం చేశారు. కానీ కేవలం రాజకీయ కోణంలో 60 ఏళ్ల వయస్సున్న పార్టీ కార్యకర్తలను పక్కన పెట్టుకుని 'జెన్ జీ' పేరుతో గొడ్డలి పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కుటిల రాజకీయాలను వైఖరిని యువత గమనిస్తోందని అన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రతి ఏటా డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు కట్టుబడి ఉందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ఉద్యోగాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. డీఎస్సీ విజేతలు ఎవరూ భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, మీ ఉద్యోగాలకు ఎలాంటి ఢోకా లేదని పునరుద్ఘాటించారు...



### 12 ఏళ్ల పోరాటం... నా నమ్మకం గెలిచింది!

2014, 2019 డీఎస్సీలలో స్వల్ప మార్కులతో ఉద్యోగం చేజారినా ఆశ కోల్పోలేదు. 2024లో చంద్రబాబు రాగానే 'మెగా డీఎస్సీ'పై తొలి సంతకం చేయడంతో మళ్లీ ఆత్మవిశ్వాసంతో సిద్ధమయ్యాను. ఈ ప్రక్రియను అడ్డుకోవడానికి కోర్టు కేసులు వేసినప్పుడు, మంత్రి నారా లోకేష్ రక్షణ కవచంలా నిలబడి న్యాయపరమైన అడ్డంకులను తొలగించారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఏడాది తిరిగేసరికి ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి, 6 నెలల జీతం కూడా అందుకున్నాం. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సైతం ఎంతో పారదర్శకంగా జరిగింది. కోచింగ్‌కు వెళ్తూ ప్రమాదానికి గురై కాలర్ బోన్ ఫ్రాక్చర్ అయినా... సర్జరీ కూడా చేయించుకోకుండా నొప్పులు భరిస్తూ చదివాను. 12 ఏళ్ల రక్తం, చెమట ధారపోసి సాధించుకున్న ఉద్యోగాలపై ఇప్పుడు కొందరు రాజకీయ బురదజల్లడం తీవ్రంగా కలచివేస్తోంది. గత టీడీపీ ప్రభుత్వం నుంచి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 2018 డీఎస్సీలోనే పీఈటీ, పీడీ అభ్యర్థులకు పారదర్శకంగా ఈవెంట్స్ నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి. కానీ, నేడు కేవలం స్పోర్ట్స్ కోటాను నెపంగా చూపి రాజకీయ బురదజల్లడం దారుణం. మాకు కావలసింది ఉద్యోగ అవకాశాలు, భవిష్యత్తు... కానీ, కష్టపడి ఉద్యోగం సాధించిన తర్వాత దక్కే ఈ అవమానాలు కాదు.

**– సుధీర్, డీఎస్సీలో క్వాలిఫయర్, రేపల్లె**



### లారీ డ్రైవర్ కూతురిగా మొదలై.. డీఎస్సీ జిల్లా ఫస్ట్‌గా!

నా పేరు ఫాసియా బేగం, రేపల్లె. మా నాన్న లారీ డ్రైవర్. కష్టపడి నన్ను చదివించారు. 2018 డీఎస్సీలో కేవలం 0.93 మార్కులతో ఎస్జీటీ ఉద్యోగం మిస్ అయింది. ఆ తర్వాత ఐదేళ్లు వైసీపీ పాలనలో డీఎస్సీ నోటిఫికేషన్ రాకపోవటంతో తీవ్ర నిరాశ చెందాను.

2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు, మెగా డీఎస్సీ ఇస్తారనే నమ్మకంతో నా 9 నెలల బాబును చూసుకుంటూ ఏడాది ముందే ప్రిపరేషన్ మొదలుపెట్టాను. అనుకున్నట్లుగానే ఆయన అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే చేశారు.

కేవలం రూ.750 అప్లికేషన్ ఫీజుతో, ఎంతో పారదర్శకంగా జరిగిన ఈ డీఎస్సీలో బాపట్ల జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించి, నేను చదువుకున్న రేపల్లె నేతాజీ స్కూల్‌లోనే టీచర్‌గా జాయిన్ అవడం చాలా సంతోషంగా ఉంది.

లక్షలు ఇచ్చి ఉద్యోగాలు కొనే స్థోమత మాకు లేదు. కేవలం కష్టపడి చదివే ఈ ఉద్యోగం సాధించాం. నిరుద్యోగుల కష్టాన్ని అవమానిస్తూ బురదజల్లడం బాధాకరం. మాలాంటి పేద విద్యార్థుల కలను నిజం చేసిన సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు.

**– ఫాసియా బేగం, బాపట్ల జిల్లా డీఎస్సీ టాపర్, రేపల్లె**

### కేవలం రూ.750 ఖర్చుతో... మెగా డీఎస్సీలో ఉద్యోగం!



నా పేరు లావణ్య, 2018 డీఎస్సీలో 1.4 మార్కులతో ఉద్యోగం మిస్ అయ్యాను. 2019లో మెగా డీఎస్సీ ఇస్తామంటే నమ్మి వైసీపీకి ఓటేశాం. కానీ, ఐదేళ్లపాటు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను దారుణంగా మోసం చేశారు. 2024లో చంద్రబాబు అధికారంలోకి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందనే నమ్మకంతో కుటుంబానికి, పిల్లలకు దూరంగా ఉండి పామర్రులో కష్టపడి చదివాను. మెగా డీఎస్సీలో డిస్ట్రిక్ట్ ర్యాంక్‌తో ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యాను. ఈ ఉద్యోగానికి నేను పెట్టిన ఖర్చు కేవలం అప్లికేషన్ ఫీజు రూ.750 మాత్రమే! ఎవరికీ రూపాయి లంచం ఇవ్వలేదు.

గతంలో "అమ్మ పెట్టదు... అడుక్కు తిననివ్వదు" అన్నట్లు వ్యవహరించినవారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై బురదజల్లడం బాధాకరం. కష్టపడి ఉద్యోగం సాధించిన మా ఆత్మగౌరవాన్ని కించపరచవద్దు. హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్లపై కనీస అవగాహన లేకుండా మాట్లాడటం తగదు. స్పోర్ట్స్ కోటాలోనూ అర్హులకే ఉద్యోగాలు వచ్చాయి. అవకతవకలు జరిగితే ఆధారాలు చూపించాలి తప్ప, రాజకీయ లబ్ధి కోసం పారదర్శకమైన నియామకాలపై నిందలు వేయడం సబబు కాదు.

***– లావణ్య, రేపల్లె.***

### ఆటో డ్రైవర్ కుమార్తెగా గర్వపడుతున్నాను... మెగా డీఎస్సీలో నా కష్టమే నన్ను గెలిపించింది!



నా పేరు నవ్య, రేపల్లె పట్టణం. మా నాన్న ఆటో డ్రైవర్. పేదరికంలో పుట్టి, కష్టపడి చదివి 2025 మెగా డీఎస్సీలో మొదటి ప్రయత్నంలోనే ఎస్జీటీగా ఉద్యోగం సాధించి, మున్సిపల్ హైస్కూల్‌లో పోస్టింగ్ పొందాను. అయితే, డబ్బులిచ్చి అడ్డదారిలో ఉద్యోగాలు సాధించారంటూ కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలు మా కష్టాన్ని, ఆత్మగౌరవాన్ని తీవ్రంగా అవమానించడమే. ఈ డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన వారిలో 90 శాతానికి పైగా నాలాంటి నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలే ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోగా.. మంత్రి నారా లోకేష్ కేవలం 145 రోజుల్లోనే అత్యంత పారదర్శకంగా ఈ నియామక ప్రక్రియను పూర్తి చేశారు. ఏలాంటి దాపరికాలు లేకుండా మెరిట్ లిస్ట్‌లు, రెస్పాన్స్ షీట్‌లు విడుదల చేశారు. చిన్న సాంకేతిక సమస్యలు ఉన్నా గ్రీవెన్స్ ద్వారా సరిదిద్దుకునే అవకాశం కల్పించారు. ఇంత పారదర్శకంగా, కేవలం మెరిట్ ఆధారంగా మేము సాధించిన ఉద్యోగాలపై రాజకీయ లబ్ధి కోసం అపోహలు సృష్టించడం సబబు కాదు. మా కష్టాన్ని తక్కువ చేసి మాట్లాడి బాధించవద్దని కోరుతున్నాను.

***– నవ్య (ఆటో డ్రైవర్ కుమార్తె), రేపల్లె.***

## 34వ రోజూ విజయవంతంగా 'ఇంటింటికీ తెలుగుదేశం'



**- 1,87,654 ఇళ్లను సందర్శించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు**

**- మొత్తంగా 92.43 లక్షల ఇళ్లకు చేరుకున్న కార్యక్రమం**

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత దగ్గరగా చేర్చడం, ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందనను నేరుగా తెలుసుకోవడం లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం – 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 34వ రోజు శనివారం కూడా రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. 34వ రోజు రాష్ట్రవ్యాప్తంగా 1,87,654 ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 92.43 లక్షల ఇళ్లను సందర్శించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలుస్తూ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరిస్తున్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్యతరగతి వర్గాలకు అందుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలియజేస్తున్నారు. అదే సమయంలో ప్రజల సమస్యలు, అభిప్రాయాలను నేరుగా సేకరించి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో ఈ కార్యక్రమం మరింత ఉత్సాహంగా, ప్రజా భాగస్వామ్యంతో విస్తృతంగా కొనసాగుతోంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు సాధారణ ప్రజలు కూడా పెద్ద ఎత్తున భాగస్వామ్యం వహిస్తున్నారు.

చైతన్యరథం

# వైసీపీకి మింగుడు పడని 'వెలిగొండ'

- ప్రాజెక్ట్ పూర్తి కావడంతో గొడ్డలిపార్టీకి కడుపుమంట
- సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో చిరకాల స్వప్నం సాకారం
- రెండేళ్లలో రూ.2400 కోట్లతో వేగంగా పనులు
- నిర్వాసితుల పునరావాసం, పరిహారం చెల్లింపులకు ప్రాధాన్యత
- మంత్రి డోలా, ఎమ్మెల్యేలు కందుల, ఉగ్రనరసింహారెడ్డి




మార్కాపురం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకోవడాన్ని వైసీపీ నేతలు ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో మార్కాపురం, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తో కలిసి మంత్రి డా.స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు రక్కసితో తల్లడిల్లుతున్న మార్కాపురం జిల్లా ప్రజలకు ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి కావడం వైసీపీకి ఏ మాత్రం ఇష్టం లేదని, అందువల్లనే అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారన్నారు.

**సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి**

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని, అందులో భాగంగానే గత రెండు సంవత్సరాల కాలంలో రూ 2,400 కోట్లను వెచ్చించి వేగవంతంగా పనులు పూర్తి చేశారన్నారు. అలాగే ఫీడర్ కెనాల్ నిర్మాణ పనులను 485 కోట్ల రూపాయలతో కొద్ది మాసాలలోనే పూర్తి చేశారన్నారు. గతంలో పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును కేవలం ఓట్ల కోసం జాతికి అంకితం చేస్తున్నట్లు జగన్‌మోహన్ రెడ్డి డ్రామాలు ఆడటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. అనేక దశాబ్దాలుగా వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 32 మండలాల్లోని 4.32 లక్షల ఎకరాలకు సాగునీరు, 20 లక్షల మందికి పైగా తాగునీటిని అందించే పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఈ ప్రాంతం సస్యశ్యామలం కాబోతుందన్నారు. ప్రాజెక్టుకు 1996 మార్చి 5వ తేదీన శంకుస్థాపన చేసి, తిరిగి మూడు దశాబ్దాల అనంతరం ఆగస్టు 31న ప్రారంభోత్సవం చేసే ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.

**నిర్వాసితుల సంక్షేమం ముఖ్యం**

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్ల నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నిర్లక్ష్యం ప్రదర్శించారన్నారు. తమ ప్రభుత్వం కేవలం 40 రోజుల్లోనే నిర్వాసితులకు 800 కోట్ల రూపాయలకు పైగా ఆర్ఆర్ ప్యాకేజీని మంజూరు చేసిందన్నారు. ప్రాజెక్టు వలన లబ్దిపొందే ప్రజలు ఎంత ముఖ్యమో, ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల సంక్షేమం మాకు అత్యంత ముఖ్యమని, అలాగే వారి సేవలు మరువలేమని ఆయన అన్నారు. 2019-2026 మధ్య కాలంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2013 భూ సేకరణ చట్టంలో ఇటువంటి నిబంధన లేకపోయినప్పటికీ ముఖ్యమంత్రి మానవతా దృక్పదంతో నిర్వాసితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఈ నిర్ణమం తీసుకున్నారన్నారు.

**మార్కాపురం అభివృద్ధికి ప్రాధాన్యత**

ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం గణనీయంగా పడిపోయిందని ఇలాంటి పరిస్థితుల్లో గుక్కెడు నీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడేటువంటి ప్రమాదం ఉందని, ఇలాంటి ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 31వ తేదీన వెలుగొండ ప్రాజెక్టులోకి 10.6 టీఎంసీల సాగర్ జలాలను విడుదల చేస్తున్నారన్నారు. దీని వలన ఈ ప్రాంతంలో భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం ఉందని తద్వారా బోర్లలో నీరు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. ఏ ఒక్క నిర్వాసితునికి నష్టం జరగకుండా ఉండే విధంగా తమ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, దానిలో భాగంగా ముంపు గ్రామాలను ఖాళీ చేసే ప్రజలందరికీ ఒక నెల రోజుల పాటు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామన్నారు. అలాగే నివాసాలు దొరకని నిర్వాసితులకు ప్రభుత్వం షెల్టర్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు సాగర్ జలాలు రావడం పట్ల మార్కాపురం జిల్లాతో పాటు ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని రైతులు, ప్రజలు ఎంతో ఉత్సాహంతో ఆనందంతో ఎదురు చూస్తున్నారని అన్నారు. మార్కాపురం జిల్లా అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో వైసీపీ ఈ ప్రాంతంలోని ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా మార్చుకొని నిట్టనిలువునా మోసం చేసిందని విమర్శించారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలని, వెలుగొండ పూర్తి చేయాలని పెద్ద ఎత్తున ప్రజలు ఆందోళన చేసినప్పటికి నాటి వైసీపీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.

# వెలిగొండపై జగన్ క్రెడిట్ చోరీ డ్రామాలు

- రూ.10 వేల కోట్ల ప్రాజెక్టులో జగన్ ఖర్చు చేసింది రూ.800 కోట్లే
- నిర్వాసితులకు రూపాయి కూడా ఇవ్వని జగన్
- 40 రోజుల్లో రూ.768 కోట్లు అందజేసిన కూటమి ప్రభుత్వం
- వెలిగొండకు కూటమి ప్రభుత్వంలో రూ.3,900 కోట్లు వ్యయం
- సీఎం చంద్రబాబు సమర్థపాలనలో వేగంగా పనులు
- రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా, ఏ ప్రాజెక్టు తీసుకొచ్చినా, ఏ పథకం ప్రారంభించినా క్రెడిట్ చోరీ చేసేందుకు జగన్ రెడ్డి సిద్ధమవుతున్నారని రాష్ట్ర వ్యవసాయ మిషనర్ వైఎస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి మండిపడ్డారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గడిచిన 26 నెలల కాలంలో వ్యవసాయ, సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నీటి వనరుల కల్పనకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత వెలిగొండ ప్రాజెక్టు పూర్తి ద్వారా అర్థమవుతోందన్నారు. 1996 మార్చి 5న చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 25 లక్షల మందికి తాగునీరు అందించేందే ఈ ప్రాజెక్టును ఈ నెల 31న, 30 సంవత్సరాల తర్వాత చంద్రబాబే ప్రారంభించబోతున్నారు. నాలుగు జిల్లాల రైతాంగానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది.

**జగన్ నాటకాలు**

2019-24లో వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టుకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదు. రూ.10 వేల కోట్ల ప్రాజెక్టుకు జగన్ రెడ్డి కేవలం రూ.800 కోట్లు మాత్రమే ఖర్చు చేసి క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారు. ప్రాజెక్టుకు ఇంకా రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉండగానే హడావుడిగా ఎన్నికల ముందు 2024 మార్చిలో జాతికి అంకితం చేశారు. ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వకుండా, ఒక్క నిర్వాసితుడికి కూడా రూపాయి ఇవ్వకుండా ప్రాజెక్టును జాతికి అంకితం అంటూ ప్రజలను జగన్ మోసం చేశాడు. టీబీఎం మిషన్ టన్నెల్ లోనే వదిలేశారు, మూడు చోట్ల రెండు టన్నెల్స్ కు రంధ్రాలను పెట్టారు. లైనింగ్, ప్యాచింగ్, బెంచింగ్, ఫీడల్ కెనాల్ వంటి ఇతర పనులు ఏవీ చేయకుండానే ప్రాజెక్టును ఎన్నికల స్టంట్ కోసం జగన్ రెడ్డి జాతికి అంకితం అంటూ నాటకాలు ఆడారని శ్రీనివాస రెడ్డి దుయ్యబట్టారు.

**కూటమి హయాంలో వేగంగా పనులు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 11 నిర్వాసిత గ్రామాల్లోని 7,500 కుటుంబాలకు రూ.903 కోట్లు విడుదల చేసింది. రూ.768 కోట్లు ఇప్పటికే అందజేశాం. మరో రూ.168 కోట్లు అదనంగా నిర్వాసితులకు అందజేయబోతున్నాం. పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేశాం. టీబీఎం మిషన్ ను టన్నెల్ లో నుంచి తొలగించాం. ఆగస్టు 31న సీఎం చంద్రబాబు నాయుడు ప్రాజెక్టును జాతికి అంకితం చేసి నల్లమలసాగర్‌లో 10 టీఎంసీల నీరు విడుదల చేయనున్నారు. 30 ఏళ్ల క్రితం సీఎం హోదాలో చంద్రబాబు శంకుస్థాపన చేసిన ప్రాజెక్ట్‌ను నేడు ఆయనే ముఖ్యమంత్రిగా పూర్తి చేయడం చారిత్రాత్మకమని శ్రీనివాస రెడ్డి అన్నారు.

**జగన్ చేసిందేమీ లేదు**

వెలిగొండ ప్రాజెక్టు కేవలం ఒక ప్రాంతానికే పరిమితమైన ప్రాజెక్టు కాదు. భవిష్యత్తులో గోదావరి-కృష్ణా జలాల అనుసంధానంలోనూ కీలక పాత్ర వెలిగొండ ప్రాజెక్టు పోషించనుంది. మార్కాపురం జిల్లా సహా పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి ఇది వరప్రదాయిని అవుతుంది. జగన్ ఆరోపణలు ఎన్ని చేసినా, ప్రజలకు అవసరమైనది నీరు. అభివృద్ధిని అడ్డుకునే జగన్ రాజకీయాలకు ప్రజలు తగిన సమాధానం చెప్పారు. అయినా జగన్ రెడ్డి బుద్ధి మారలేదు. నిత్యం కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై విషం చిమ్మడం, లేదా అది నా క్రెడిట్ అంటూ తప్పుడు ప్రచారం చేయడం పనిగా పెట్టుకున్నారు. కనీసం జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునే కార్యక్రమాలు, జనం మధ్య విభేదాలు సృష్టించే కార్యక్రమాలు జగన్ ఆపితే చాలు. ఐదేళ్ల పాలనలో నేను రాయలసీమ బిడ్డను, ఈ ప్రాంతానికి చాలా మేలు చేయడానికే ఉన్నానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి.. వెలిగొండ ప్రాజెక్టుకు ఏం చేయలేదు. రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో మిగులు జలాల వినియోగానికి సంబంధించి భవిష్యత్ ప్రాజెక్టుల జాబితాలో వెలిగొండ ప్రాజెక్టును చేర్చేలా కృషి చేసింది టీడీపీ. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో ప్రజలందరూ భాగస్వాములై, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం ద్వారా అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలకు తగిన సమాధానం చెప్పాలి, జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని శ్రీనివాస రెడ్డి కోరారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్..

# సామాజిక న్యాయసాధనలో బలమైన ముందడుగు

- బీసీల పార్టీ టీడీపీ.. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు కొండంత అండగా నిలిచారు
- వైసీపీ పాలనలో బీసీలకు తీరని అన్యాయం
- రిజర్వేషన్ల కోతతో 16 వేల రాజకీయ పదవులకు దూరం
- ఎన్ని డ్రామాలు ఆడినా జగన్‌ను బీసీలు ఎన్నటికీ నమ్మబోరు
- స్థానిక ఎన్నికల్లో కూటమి ఘన విజయం ఖాయం
- మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు



అమరావతి (చైతన్యరథం): బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాజిక న్యాయసాధన దిశగా బలమైన ముందడుగు అని మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లతో కూటమి ప్రభుత్వం రాబోయే రోజుల్లో చరిత్ర సృష్టించబోతోందని పేర్కొన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచే ఆ పార్టీ గుర్తింపు బీసీలతో ముడిపడి ఉందన్నారు. 1982 నుంచే తెలుగుదేశం పార్టీని ప్రత్యేకంగా బీసీల పార్టీగా చూడటం ప్రారంభమైందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ బీసీల కోసం ఎప్పుడు ఏ కార్యక్రమం చేపట్టినా అది బీసీలకు ఎంతగానో మేలు చేసిందని రామారావు అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు బీసీలకు నాయకత్వం కల్పించారని, స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా ఎన్టీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లి వారికి సమాజంలో ఘనమైన స్థానం కల్పించారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో ఉన్న 20 శాతం బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని అన్నారు. ఈ విధానం 2019 వరకు కొనసాగిందని గుర్తు చేశారు.

### వైసీపీ పాలనలో బీసీలకు చీకటి రోజులు

గొడ్డలి పార్టీ పాలన బీసీలకు చీకటి రోజులను తెచ్చిందని దువ్వారపు రామారావు విమర్శించారు. బీసీలను అణగదొక్కారని, వారికి నాయకత్వం లేకుండా చేశారని ఆరోపించారు. బీసీలకు సంబంధించిన అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వీర్యం చేశారన్నారు. ఆదరణ పథకం, రుణ సౌకర్యాలు, బీసీ సబ్‌ప్లాన్, బీసీ భవనాలు వంటి కార్యక్రమాలన్నింటినీ గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. అటువంటి పార్టీ ఇప్పుడు బీసీల గురించి గొప్పగా చెప్పుకోవడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి బీసీల పార్టీగానే ఉందని స్పష్టం చేశారు. 34 శాతంగా ఉన్న బీసీ రిజర్వేషన్లను 2019–24 మధ్య కాలంలో 24 శాతానికి తగ్గించడం ద్వారా బీసీలకు 10 శాతం రిజర్వేషన్ల కోత విధించారని ఆరోపించారు. హైకోర్టులో 24 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తీర్పు వచ్చినప్పటికీ దానిపై కనీసం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసే ఆలోచన కూడా గత ప్రభుత్వానికి లేకపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ అసమర్థత వల్ల బీసీలు సుమారుగా 10 శాతం రిజర్వేషన్లు కోల్పోయారని, దీంతో 16,800 రాజకీయ పదవులను బీసీలు కోల్పోయారని రామారావు అన్నారు. బీసీలకు గత ప్రభుత్వం ఎంత ద్రోహం చేసిందో ఈ పరిణామాలను బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. బీసీలు ఎవరితో ఉన్నారు, ఎవరితో మమేకమయ్యారు అనే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు.

### 34 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు నిలబెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని మాజీ ఎమ్మెల్సీ అన్నారు. రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ప్రక్రియలో భాగంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశామని, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్ర ఆధ్వర్యంలో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసిన తరువాత ఆ కమిషన్ విస్తృతంగా అధ్యయనం చేసిన తరువాత ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక సంస్థల్లో, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీసీలకు సుమారుగా 34 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చట్టపరమైన చర్యలు తీసుకోవడం చరిత్రాత్మకమని రామారావు అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారికి బలమైన ప్రాతినిధ్యం లభిస్తుందని పేర్కొన్నారు.

### టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలు అనేక కష్టనష్టాలు పడ్డారని, వారిని అణగదొక్కారని, వారి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేశారని రామారావు ప్రశ్నించారు. అనేక సంక్షేమ పథకాలను నిలిపివేశారని ఆరోపించారు. 56బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ వాటికి ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చారని విమర్శించారు. 2014–19 మధ్య ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో బీసీల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని తెలిపారు. బీసీలకు రుణ సౌకర్యాలు కల్పించామని, బీసీ భవనాలు నిర్మించామని, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేశామని, బీసీ సబ్‌ప్లాన్ అమలు చేశామని చెప్పారు.అనేక బీసీ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కూడా టీడీపీదేనని పేర్కొన్నారు. బీసీల కోసం ప్రత్యేకంగా ఆదరణ పథకాన్ని తీసుకొచ్చి అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని అన్నారు.

### కూటమి ప్రభుత్వంలో బీసీల సంక్షేమానికి ప్రాధాన్యం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండేళ్ల కాలంలో బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రామారావు అన్నారు. బీసీలను ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వపరంగా అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈఎస్ఏడీ సబ్‌ప్లాన్ కింద రూ.15 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూ ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళు న్నామని అన్నారు. బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు పింఛన్లు, తల్లికి వందనం, రైతు భరోసా కింద రైతులకు, అన్నదాత సుఖీభవ కింద సబ్సిడీ వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి విషయంలోనూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.

### రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పరుగులు

శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని దువ్వారపు రామారావు అన్నారు. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వరకు అభివృద్ధికి కొత్త రెక్కలు కల్పించేలా భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కూడా దాదాపు పూర్తయ్యే దశకు చేరుకుందని అన్నారు. 2027 జూలైలో పోలవరం ప్రాజెక్టును ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా అనకాపల్లి వరకు పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా నీటిని తీసుకురావడం ద్వారా చరిత్ర సృష్టించబోతున్నారని తెలిపారు. ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రజలకు అంకితం చేయనున్నామని, సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు, పడుతున్న శ్రమను ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు.

### ఒక్కో బీసీ వర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత

బీసీ వర్గాల్లోని ఒక్కో సామాజిక వర్గాన్ని ప్రాధాన్యతగా తీసుకొని, వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రాయితీలు కల్పిస్తున్నామని రామారావు తెలిపారు. బీసీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు, నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను దృష్టిలో పెట్టుకొని ఒక్కో సామాజిక వర్గానికి ప్రాధాన్యత ప్రాతిపదికన రాయితీలు కల్పిస్తున్నామని అన్నారు. మత్స్యకారులకు గతంలో రూ.10 వేలుగా ఉన్న భృతిని రూ.20 వేలకు పెంచడం ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పించామని తెలిపారు. నాయీ బ్రాహ్మణులకు సంబంధించి వాయిద్య కళాకారులు, సన్నాయి కళాకారులకు రూ.20 వేల భృతి పెంచడం ద్వారా వారికి వెసులుబాటు కల్పించామని చెప్పారు. దేవాలయాల్లో ట్రస్ట్ బోర్డు సభ్యులుగా వారికి అవకాశం కల్పించామని పేర్కొన్నారు. గౌడ, శెట్టిబలిజ సామాజిక వర్గాలకు సంబంధించి మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించామని అన్నారు. వడ్డెరలకు మైనింగ్ కార్యకలాపాల్లో 33 శాతం కేటాయింపులకు హామీ కల్పించామని తెలిపారు.

### చేనేతకు ప్రత్యేక ప్రోత్సాహం

చేనేత కార్మికుల కోసం కూడా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రామారావు అన్నారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మరమగ్గాలకు 500 ఉచిత విద్యుత్ యూనిట్లు కల్పిస్తున్నామని తెలిపారు. 25 వేల మంది చేనేతలకు భృతి పెంచడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇవన్నీ బీసీల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యల్లో భాగమని పేర్కొన్నారు. బీసీల్లోని కొన్ని వర్గాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు వారికి రక్షణ అవసరమని భావించి రక్షణ చట్టం రూపకల్పన కోసం కేబినెట్ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, దానికి సంబంధించిన నియమ నిబంధనలను రూపొందిస్తున్నామని తెలిపారు. బీసీలకు వ్యవస్థలో, సమాజంలో రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత, నైతిక బాధ్యతగా భావిస్తోందన్నారు. బీసీలకు ఆర్థికంగా ఉన్నత స్థితి కల్పించడంతో పాటు రక్షణ కల్పించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని ఉన్నతమైన స్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రామారావు అన్నారు.

### బీసీలను రెచ్చగొట్టే ప్రయత్నాలు విఫలం

గత వైసీపీ ప్రభుత్వం బీసీలను లక్ష్యంగా చేసుకుని వ్యవహరించిందని రామారావు ఆరోపించారు. ఇప్పుడు కొన్ని కులాల మధ్య విభేదాలు, కొన్ని మతాల మధ్య విభేదాలు, కూటమి నాయకుల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. జోగి రమేష్, సీదిరి అప్పలరాజు, తదితరుల ఘటనలను బీసీ అంశాలుగా బయటకు తీసుకువస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో అనేక అకృత్యాలు, అరాచకాలు జరిగాయని ఆరోపించారు. చట్ట ప్రకారం ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటోందని, ఎవరూ చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేశారు. చట్టపరమైన ప్రక్రియలో భాగంగా కొంతమందిపై చర్యలు తీసుకుంటే రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసి బీసీలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేయడం సరికాదన్నారు. ఇలాంటి ప్రయత్నాలను బీసీలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. 2014–19 మధ్య కాలంలో కూడా ఇదే తరహా కార్యక్రమాలు చేసి అసత్య ప్రచారాలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. అయితే ఇప్పుడు ప్రజలు వాటిని నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు.

చంద్రబాబు సామర్థ్యం ప్రజలకు తెలుసు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామర్థ్యం, ఆయన దూరదృష్టి ఏమిటో ప్రజలకు తెలుసని రామారావు అన్నారు. ప్రతి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అందుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సంతోషంగా స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. 34 శాతం రిజర్వేషన్లను బీసీలకు నిలబెట్టడం ద్వారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు వారి ఉన్నతికి కృషి చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన మోసాన్ని తెలుసుకున్న బీసీలు ఇకపై జగన్‌మోహన్‌రెడ్డిని నమ్మే పరిస్థితి లేదన్నారు. వైసీపీ నాయకులు అనేక ధర్నాలు, కార్యక్రమాలు నిర్వహిస్తూ కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రయత్నాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని మరోసారి స్పష్టం చేశారు.

### స్థానిక ఎన్నికల్లో టీడీపీదే విజయం

బీసీలందరూ ఐక్యంగా ఉండాలని దువ్వారపు రామారావు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన గౌరవం, కల్పించిన 34 శాతం రిజర్వేషన్లను నిలబెట్టుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల్లో బీసీలు తమ సత్తా చాటాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా 151 అసెంబ్లీ స్థానాలు ఉన్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 11 స్థానాలకు పడిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీకి అసెంబ్లీ స్థానాలు కోల్పోయినట్లే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎలాంటి స్థానం ఉండదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ అనేక ప్రయత్నాలు చేస్తోందని, ఆ పార్టీ నాయకుల ద్వారా హైకోర్టులో అనేక కేసులు వేయడం కూడా గమనిస్తున్నామన్నారు. ఈ ప్రయత్నాలేవీ ప్రజాభీష్టం ముందు, కూటమి ప్రభుత్వం శక్తిశుద్ధి ముందు పనిచేయవని రామారావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి భంగపాటు తప్పదని, తెలుగుదేశం పార్టీకి ప్రజలు ఘన విజయం అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీసీలందరూ ఐక్యంగా ఉండి తెలుగుదేశం పార్టీకి ఘన విజయం తీసుకురావాలని కోరారు. 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొంటూ, తమ నాయకుడు చంద్రబాబు నాయుడు, లోకేష్, స్వర్గీయ నందమూరి తారకరామారావు బీసీలకు ఆత్మబంధువులన్నారు. జగన్ రెడ్డి బీసీలకు ద్రోహి అని, బీసీ నాయకత్వాన్ని అణగదొక్కారని ఆరోపించారు. ఇప్పటికీ బీసీ నాయకత్వాన్ని ఇబ్బందులకు గురిచేస్తూ, బీసీలను అణగదొక్కే పరిస్థితిలో వైసీపీ ఉందని విమర్శించారు. బీసీలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీతో మమేకమై ఉన్నారని, స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటాలని, ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టి ఘన విజయం సాధించాలని బీసీ సోదరులందరికీ మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు దువ్వారపు రామారావు తెలిపారు.

# ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులు పోటీ పడాలి

- క్రీడలను ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- ప్రతి జిల్లాలోనూ ప్రత్యేక క్రీడా శిక్షణా కేంద్రాలు
- తిరుపతిలో జాతీయ క్రీడల దినోత్సవ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర

తిరుపతి (చైతన్యరథం): ప్రపంచ స్థాయిలో మన క్రీడాకారులు రాణిచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తిరుపతి ఎస్.వి.యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన జాతీయ క్రీడల దినోత్సవ వేడుకలలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. అమరావతి ఛాంపియన్ షిప్ -2026 విజేతలకు స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా అవార్డులు అందించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గ్రామస్థాయి నుండి క్రీడాకారుల్ని వెలికితీయడమే లక్ష్యంగా అమరావతి చాంపియన్ షిప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న శాప్ ఛైర్మన్, ఎండీకి ప్రత్యేక ధన్యవాదాలు. క్రీడల్ని ప్రోత్సహించాలి. క్రీడాకారుల్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో.. గతంలో



హైదరాబాద్ కేంద్రంగా కామన్ వెల్త్ గేమ్స్ నిర్వహించాం. గత ఐదేళ్ల రాష్ట్రంలో క్రీడలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. 2014-19 మధ్య ఏపీలో అనేక కార్యక్రమాలు చేపట్టినా.. తర్వాత వచ్చిన పాలకులు పట్టించుకోలేదు. ఆడుదాం ఆంధ్ర పేరుతో వాళ్లు ఆడుకున్నారు తప్ప క్రీడాకారుల్ని ప్రోత్సహించలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో క్రీడలకు మహర్దశ పట్టింది. అమరావతి మహానగరంలో 2500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ నిర్మిస్తున్నాం. స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నాం.

గతంలో పుల్లెల గోపీచంద్ అకాడమీకి సీఎం చంద్రబాబు నాయుడు భూమి కేటాయించి ప్రోత్సహించడంతో పి.వి.సింధు లాంటి ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి వచ్చారు. ఇప్పుడు ఏపీలో పుల్లెల గోపీచంద్, పి.వి.సింధు, శ్రీకాంత్ అకాడమీల ఏర్పాటుకు భూమి కేటాయించాం. శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు ఎంతో మంది మెరికల్లాంటి క్రీడాకారులు ఉన్నారు. రాష్ట్రంలో ఆరు అకాడమీలు ఏర్పాటు చేసి.. మెరుగైన శిక్షణ ఇచ్చి ప్రపంచ స్థాయిలో జరిగే క్రీడల్లో ఏపీ క్రీడాకారులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని క్రీడాకారులు కష్టపడాలి. కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుందాం. యోగా దినోత్సవాన్ని విశాఖలో 5 లక్షల మందితో నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించాం. రాష్ట్రాన్ని హెల్తీ, వెల్తీ స్టేట్ గా మార్చాలనేదే కూటమి లక్ష్యం. త్వరలో జరగబోయే ఒలింపిక్ క్రీడల్లో రాష్ట్రానికి ప్రతి క్రీడలో కూడా ఒక బహుమతి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఆ లక్ష్యాన్ని గుర్తుంచుకుని క్రీడాకారులు కూడా కష్టబడాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# 30 ఏళ్లుగా నడుస్తున్న దారి మూసివేతల

- దివ్యాంగుడి భూమి ఆక్రమణ
- వందేళ్ల నుండి పత్రాలున్నా దౌర్జన్యంగా భూ కబ్జా యత్నం
- రెవెన్యూ అక్రమాలు.. చనిపోయిన కుమారుడి స్థలాన్ని మరొకరి పేరిట ఎక్కించేశారు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతుల వెల్లువ
- అర్జీలు స్వీకరించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి



అమరావతి (చైతన్యరథం): సరిహద్దు భూ యజమాని తన భూమిని కూడా ఆక్రమించుకున్నారని, తనకు న్యాయం చేయాలని టీడీపీ నేతలకు వైఎస్ఆర్ కడప జిల్లా తొండూరు మండలం గంగాదేవిపల్లికి చెందిన రామిరెడ్డి విన్నవించుకున్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి పలు సమస్యలపై తరలి వచ్చిన ప్రజలు అర్జీలు అందించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి.. అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషిచేశారు.

ఈ కార్యక్రమంలో రామిరెడ్డి అర్జీ ఇచ్చి..మల్లేల పంచాయతీ పరిధిలోని తమ భూమిని అదే గ్రామానికి చెందిన వి. చల్ల రామమునిరెడ్డి దౌర్జన్యంగా ఆక్రమించి సాగు చేస్తున్నారు. ఈ విషయమై సరిహద్దులు నిర్ధారించేందుకు పులివెందుల రెవెన్యూ కార్యాలయంలో తేదీ 03-02-2022, 31-01-2023, 24-04-2023లలో ప్రభుత్వ సర్వే నిమిత్తం చలానాలు కూడా చెల్లించాను. అయితే సదరు రామమునిరెడ్డి తన రాజకీయ, ఆర్థిక పలుకుబడిని ఉపయోగించి సర్వేయర్లు కొలతలు వేయకుండా అడ్డుకుంటున్నారు. సర్వే సిబ్బందిని సైతం భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. తగు చర్యలు తీసుకోని దివ్యాంగుడినైన తనకు రక్షణ కల్పించి, అధికారులతో సర్వే కొలతలు వేయించి, పోలీసుల సహకారంతో తన భూమి తనకు దక్కేలా న్యాయం చేయాలని అభ్యర్థించారు.

కృష్ణా జిల్లా గన్నవరానికి చెందిన సామ్రాజ్యం విజ్ఞప్తి చేస్తూ..1988లో నిడమర్తి వెంకట అశోక్ రెడ్డి (లేట్) నుంచి కొనుగోలు చేసిన ఇంటి స్థలానికి వెళ్లేందుకు దారిని కేటాయిస్తూ ఆయన రాతపూర్వకంగా అంగీకరించారని తెలిపారు. అప్పటి నుంచి గత 30 ఏళ్లుగా అదే దారిని వినియోగిస్తున్నాం. అయితే, ఇటీవల ఆయన కుమారుడు నిడమర్తి నాగేశ్వరరావు, ఆయన భార్య నిడమర్తి సౌజన్య కలిసి ఆ దారి గుండా నడవనివ్వకుండా మార్గాన్ని పూర్తిగా మూసివేశారు. వృద్ధాప్యంలో ఉన్న తనకు ఇంటికి వెళ్లేందుకు వేరే మార్గం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాను. దీనిపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

నంద్యాల జిల్లా కొండజూటూరు గ్రామానికి చెందిన వడ్ల సైజున్ అర్జీ ఇచ్చి ..తమ కుటుంబానికి ఇంటి పక్కనే పూర్వీకుల కాలం నాటి ఖాళీ స్థలం ఉందన్నారు. ఈ స్థలానికి సంబంధించి 1927 నుంచి సరైన రాతపూర్వక ఖరారు నామా పత్రాలు తమ వద్ద ఉన్నాయి. అయితే, తమ స్థలానికి పడమర వైపున ఉన్న బీరం జయలక్ష్మి అనే మహిళ ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ, దివ్యాంగుడైన తన కుమారుడిపై, తనపై గొడవలకు దిగుతోంది. ఆమెకు సంబంధం లేని 5 సెంట్ల స్థలం తనదేనంటూ కలెక్టర్ కార్యాలయంలో తప్పుడు ఫిర్యాదు ఇచ్చింది. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం చిట్యాల గ్రామానికి చెందిన గద్దే వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ..వెంకటాయపాలెం రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 363/2లో గల 3.67 సెంట్ల ఎకరాల తమ తండ్రి తన కుమారుడైన గద్దే నాగేంద్ర చౌదరి పేరిట గతంలో రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. అయితే, వివాహం కాకుండానే కుమారుడు నాగేంద్ర చౌదరి మరణించారు. తన భార్య కూడా 20 ఏళ్ల క్రితమే విడాకులు తీసుకుని, కోర్టు ద్వారా జీవితకాల భరణం పొందుతున్నారు. కుమారుడు చనిపోయిన తర్వాత, ఆ భూమిని అమ్మేయాలనే ఉద్దేశంతో రెవెన్యూ సిబ్బందితో కుమ్మక్కై రికార్డులను అక్రమంగా గద్దె విజయలక్ష్మి పేరిట ఆన్‌లైన్ చేయించారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించినందుకు పుట్టా కేశవరావు, నెక్కంటి ప్రసాద్ అనే వ్యక్తులు తనను చంపేస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారు. దీనిపై అర్జీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా సరైన సమాధానం చెప్పకుండా కోర్టుకు వెళ్లాలని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరుకు చెందిన తాయారమ్మ అర్జీ ఇచ్చి .కొవ్వాడ గ్రామ పరిధిలోని సర్వే నెం. 57 (పాత సర్వే నెం. 47)లో తమ తాత, తండ్రుల నుంచి సంక్రమించిన 0-65 సెంట్ల (సుమారు 3,146 చ.గ.) భూమిలో తల్లి, 10 మంది సంతానానికి కలిపి ఒక్కొక్కరికి 1/11వ వంతు చట్టబద్ధమైన హక్కు ఉందన్నారు. అయితే, బ్యాంకు ఉద్యోగి అయిన సోదరుడు బావిశెట్టి మురళీకృష్ణ.. భూమి కొలతలను రికార్డుల్లో మారుస్తున్నామని నమ్మబలికి, కుటుంబ సభ్యులందరినీ మభ్యపెట్టి 2019 అక్టోబర్ 3న తాళ్లరేవు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సెటిల్మెంట్ దస్తావేజు (ద.నెం. 6080/2019, 6081/2019) ద్వారా ఆస్తిని తన పేరిట రాయించుకున్నాడు. గతంలో గుండె శస్త్రచికిత్స జరిగి, వృద్ధాప్యంలో పెన్షన్‌పై జీవిస్తున్న తనకు రావాల్సిన వాటా ఇవ్వాలని కోరగా, మురళీకృష్ణ బెదిరింపులకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడు. మరో సోదరుడు బావిశెట్టి సత్యనారాయణ తన వాటా కోసం ఇప్పటికే కాకినాడ కోర్టును ఆశ్రయించారు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఏలూరు జిల్లా నూజివీడు మండలం మెర్సపూడి గ్రామానికి చెందిన రమాదేవి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తనకు 3.45 ఎకరాల నిమ్మతోట ఉందన్నారు. ఈ తోటను ఆనుకుని గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఉంది. అయితే, ఈ మార్గాన్ని అడ్డుగా స్థానికుడైన పుట్టు రాధాకృష్ణ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. మరికొందరు పెద్ద దిబ్బలు, వరిగడ్డి వాములు వేసి దారిని పూర్తిగా మూసివేశారు. ఈ రహదారి ద్వారా సుమారు 200 ఎకరాల వ్యవసాయ భూములకు రైతులు రాకపోకలు సాగిస్తుంటారు. వ్యవసాయ పనులకు, పాడి గేదెలను తీసుకెళ్లడానికి ఇది కీలకమైన మార్గం. అంతేకాకుండా, వర్షాలు పడినప్పుడు గ్రామంలోని మురుగు, వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు కూడా ఇదే మార్గం ఆధారం. ఇప్పుడు ఈ అక్రమ ఆక్రమణల వల్ల నీరు నిలిచిపోయి, రాకపోకలు బంద్ అయి గ్రామ ప్రజలకు, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లికి చెందిన మైనగునూరి పెద్ద ఓబులేసు విజ్ఞప్తి చేస్తూ..తమ కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమి ప్రస్తుతం తన తాత ఆనకాయ బుచ్చయ్య పేరిట రికార్డుల్లో నమోదై ఉందన్నారు. చట్టబద్ధమైన వారసుడిగా ఆ భూమి రికార్డులను, పట్టాదారు పాసు పుస్తకాలను తన పేరిట మార్చుకునేందుకు అవసరమైన రెవెన్యూ ప్రక్రియను పూర్తి చేయాలని అనుకున్నాం. ఈ భూమికి సంబంధించి రికార్డుల పరిశీలన, రీ-సర్వే ప్రక్రియ కోసం స్థానిక వీఆర్వోను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ, ఆయన నుంచి ఎటువంటి సరైన స్పందన గానీ, మార్గదర్శకత్వం గానీ లభించలేదు. అవసరమైన పత్రాలు ఏమిటి, ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలనే విషయంపై కూడా సరైన సమాధానం చెప్పకుండా కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన పల్లపు శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ..గుడివాడలోని ఒక సీఐ వల్ల తాను తీవ్ర మానసిక క్షోభకు గురవ్వడమే కాకుండా లక్ష రూపాయల వరకు ఆర్థికంగా నష్టపోయానన్నారు. దీనిపై గుడివాడ డీఎస్పీ కార్యాలయం నుంచి విచారణ చేపట్టినప్పటికీ, అసలు వాస్తవాలను దాచిపెట్టి నివేదిక సమర్పించారు. తాను ఆర్థికంగా నష్టపోయినట్లు అధికారులు అంగీకరించినప్పటికీ, ఎవరి వల్ల ఆ నష్టం జరిగిందనే ప్రధాన అంశాన్ని నివేదికలో కావాలనే దాటవేశారని తెలిపారు. అంతేకాకుండా, తాను ఇచ్చిన ఫిర్యాదులో లేని సెక్షన్ 498 ఏ అంశాన్ని ఎండార్స్‌మెంట్‌లో ప్రస్తావిస్తూ తప్పుదోవ పట్టించారు. సామాన్యుడికి ఒక న్యాయం, పోలీసులకు మరొక న్యాయం అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా కిందిస్థాయి అధికారులు సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# బొప్పరాజు అతి పోకడలు

- ఉద్యోగులను రెచ్చగొట్టేలా ఏపీ జేఏసీ అమరావతి నేత వ్యవహారం
- ఉద్యోగుల సమస్యలపై కాకుండా పొలిటికల్ అజెండాతో పనిచేస్తున్నారా?
- గత ప్రభుత్వ పాపాలను కూడా కూటమి ఖాతాలో వేసి తప్పుదారి పట్టిస్తున్నారు
- సీఎం చంద్రబాబును అవమానించేలా ఆయన తీరు
- మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపాటు
- ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అతి పోకడలపై రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మేలు చేసేందుకు ప్రభుత్వం చర్చలు జరుపుతున్న సమయంలో వారిని రెచ్చగొట్టేలా బొప్పరాజు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బొప్పరాజు వ్యవహార శైలిపై అనుమానాలు వస్తున్నాయన్నారు. ఉద్యోగుల సమస్యల అజెండాగా బొప్పరాజు పనిచేస్తున్నారా... లేక పొలిటికల్ అజెండాతో పని చేస్తున్నారా అని అనగాని ప్రశ్నించారు. అమరావతిలో శనివారం మీడియాతో మంత్రి అనగాని మాట్లాడుతూ ఉద్యోగులకు-ప్రభుత్వానికి ఉన్న సఖ్యతను చెడగొట్టడానికి బొప్పరాజు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిలనూ కూటమి ప్రభుత్వమే పెట్టిందనే రీతిలో బొప్పరాజు దుష్ప్రచారం చేస్తున్నారు. రెండేళ్లలో ప్రభుత్వం ఇచ్చిన నిధుల గురించి కనీసం ప్రస్తావించకపోవడం చూస్తుంటే బొప్పరాజు ఆలోచనా ధోరణి ఏంటో అర్థమవుతోంది. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై బొప్పరాజు సహా వివిధ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరుపుతున్నాం. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఆర్థిక కష్టాలున్నా... ప్రభుత్వం ఉద్యోగ సమస్యలను పరిష్కరిస్తూనే ఉందని మంత్రి అనగాని తెలిపారు.

**ఉద్యోగుల ఖాతాల్లోని సొమ్మునూ వదలని గత ప్రభుత్వం**

గత ప్రభుత్వ పెండింగ్ బిల్లులను చాలా వరకు చెల్లించాం.. ఇంకా చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నాం. 11 వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీం వర్తింప చేశాం. సీపీఎస్ కాంట్రిబ్యూషన్‌ను గత ప్రభుత్వం సొంత అవసరాలకు వాడుకుంటే... తిరిగి వారి ఖాతాల్లో జమ చేశాం. ఉద్యోగుల ఖాతాల్లోని సొమ్మును కూడా గత ప్రభుత్వం తమ అవసరాలకు వాడుకుంది... వాటిని తిరిగి ఉద్యోగుల ఖాతాల్లో వేశాం. రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాం. ఇవే కాకుండా ఇంకా చాలా చేశాం...ఉద్యోగుల బకాయిల నిమిత్తం విడతల వారీగా వేల కోట్ల రూపాయలు చెల్లిస్తూనే ఉన్నాం. ఉద్యోగులను.. ఉద్యోగ సంఘాలను మేం గౌరవిస్తున్నాం... చర్చలు జరుపుతున్నాం. గత వైసీపీ ప్రభుత్వం రివర్స్ పీఆర్సీ ఇచ్చింది.. జీతాల్లో నుంచి రికవరీ పెట్టింది... ఇలాంటి వాటిని బొప్పరాజు మరిచారో.. మరిచినట్టు నటిస్తున్నారో మరి ఆయనకే తెలియాలని మంత్రి అనగాని అన్నారు.

**ఉద్యోగులను తప్పుదారి పట్టిస్తున్నారు..**

గత ప్రభుత్వ పాపాలను కూడా కూటమి ప్రభుత్వం ఖాతాలో వేసి బొప్పరాజు ఉద్యోగులను తప్పుదారి పట్టిస్తున్నారు. బొప్పరాజు వ్యవహారశైలిని ఉద్యోగులూ గమనించాలని కోరుతున్నాం. ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న పనులను అడ్డుకునేలా బొప్పరాజు వ్యవహార శైలి ఉంది. ఉద్యోగుల అజెండా కంటే.. పొలిటికల్ అజెండానే బొప్పరాజు అమలు చేస్తున్నట్టుగా కన్పిస్తోంది. సీఎం చంద్రబాబును అవమానించేలా... అవహేళన చేసేలా బొప్పరాజు సభ నిర్వహించారు. ఉద్యమాలు చేయడాన్ని... ప్రభుత్వాన్ని ప్రశ్నించడాన్ని సహిస్తాం కానీ... కుట్రపూరితంగా సీఎంను అవహేళన చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం. బొప్పరాజు సహా ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో నాటి సీఎం జగన్ ఏ విధంగా వ్యవహరించారో... నేటి సీఎం చంద్రబాబు ఏ విధంగా వ్యవహరిస్తున్నారో ఉద్యోగులు గమనించాలని మంత్రి అనగాని విజ్ఞప్తి చేశారు.

# అసాధ్యం.. సుసాధ్యం, అదే చంద్రబాబు సామర్థ్యం!

- 30 ఏళ్ల పశ్చిమ ప్రకాశం ప్రజల కల సాకారం
- వెలిగొండ ప్రాజెక్ట్ రేపు జాతికి అంకితం
- చంద్రబాబు సంకల్పం, కూటమి ప్రభుత్వ కార్యాచరణకు నిదర్శనం
- టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీటీడీసీ చైర్మన్ డా. నూకసాని బాలాజీ





ఒంగోలు (చైతన్యరథం): పశ్చిమ ప్రకాశం, మార్కాపురం ప్రాంత ప్రజలు గత 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు ఎట్టకేలకు పూర్తయిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి ప్రజలకు అంకితం చేయడం పశ్చిమ ప్రకాశం చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) చైర్మన్ డా. నూకసాని బాలాజీ తెలిపారు. 30 ఏళ్ల క్రితం వెలిగొండకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు నాయుడే... నేడు ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తున్న నాయకుడిగా చరిత్రలో నిలిచిపోతున్నారు... ఇది పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల కల సాకారమైన రోజు అని డా. బాలాజీ పేర్కొన్నారు.

**వెలిగొండ - 30 ఏళ్ల ప్రస్థానంలో కీలక మైలురాళ్లు**

5 మార్చి 1996: అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన

8 జనవరి 1999: మొదటి దశ పనులకు రూ.138 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు.

2005-2014: ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినప్పటికీ పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగలేదు.

2014-2019: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలిగొండకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పనులను వేగవంతం చేసింది. రూ.964.49 కోట్లుగా ఉన్న అంచనాలను రూ.1,385.81 కోట్లకు పెంచి టన్నెల్ పనులను ముందుకు తీసుకెళ్లింది.

2019-2024 మధ్య ప్రాజెక్టు పనులు మందగించడంతో పాటు నిధుల వినియోగం కూడా ఆశించిన స్థాయిలో జరగలేదని డా. బాలాజీ తెలిపారు.

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలిగొండకు కొత్త ఊపిరి పోశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా గుర్తించి పెండింగ్ పనులకు నిధులు, ఆర్ అండ్ ఆర్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిందని డా. బాలాజీ తెలిపారు. పెండింగ్ బిల్లుల పరిష్కారానికి చర్యలు తీసుకుంది.

టన్నెల్ పనుల్లో వేగం పెంచింది. హెడ్ రెగ్యులేటర్, ఫీడర్ కాలువల పనులకు ప్రాధాన్యత ఇచ్చి కొనసాగించింది. ఆర్ అండ్ ఆర్ ప్రక్రియను వేగవంతం చేసింది. ప్రాజెక్టుకు అవసరమైన నిధులకు ప్రాధాన్యత ఇచ్చి సమీకరించి చివరకు ప్రాజెక్టును పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిందని డా. బాలాజీ తెలిపారు.

**రూ.768 కోట్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ**

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన నిర్వాసిత కుటుంబాల పునరావాసం, పరిహారం విషయంలో కూడా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని డా. బాలాజీ తెలిపారు. 2026 జూన్ 29 నుంచి ఆగస్టు 22 వరకు మూడు విడతల్లో సుమారు రూ.768 కోట్ల మేర ఆర్ అండ్ ఆర్ పరిహారం విడుదల చేసి వేలాది నిర్వాసిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించింది. విడతల వారీగా 2,557 కుటుంబాలకు - రూ.318 కోట్లు, 1,622 కుటుంబాలకు - రూ.200 కోట్లు, 2,027 కుటుంబాలకు - రూ.250 కోట్లు, మొత్తంగా 6,206 కుటుంబాలకు సుమారు రూ.768 కోట్లు అందించింది. ప్రాజెక్టును నిర్మించడమే కాకుండా, ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాలకు కూడా భారీగా పరిహారం అందించడం సీఎం చంద్రబాబు ప్రజా సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని డా. బాలాజీ అన్నారు.

ఆగస్టు 31 - పశ్చిమ ప్రకాశం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఇక కల కాదు... పూర్తయిన వాస్తవం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి ప్రజలకు అంకితం చేయడం ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల నిరీక్షణకు ముగింపు పలికే చారిత్రాత్మక ఘట్టమని డా. బాలాజీ తెలిపారు. 1996లో శంకుస్థాపన చేసిన నాయకుడే... మూడు దశాబ్దాల తర్వాత అదే ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తున్న నాయకుడు కావడం విశేషమన్నారు.

**వెలిగొండ కొత్త వెలుగు**

వెలిగొండ ప్రాజెక్టు పూర్తితో మార్కాపురం, పొదిలి, పెద్దారవీడు, యర్రగొండపాలెం, దర్శి, తదితర పశ్చిమ ప్రకాశం ప్రాంతాలకు సాగునీరు, తాగునీటి భద్రత మరింత బలోపేతం కానుందని డా. బాలాజీ తెలిపారు. వ్యవసాయ రంగానికి కొత్త ఊపు వస్తుందన్నారు. తాగునీటి భద్రతకు బలం చేకూరుతుందన్నారు. రైతులకు శాశ్వత ప్రయోజనం, ఉపాధి అవకాశాలకు కొత్త మార్గాలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం.. వెరసి పశ్చిమ ప్రకాశం సమగ్ర అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ బాటలు వేస్తుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి, ఆగస్టు 31న ప్రజలకు అంకితం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి పశ్చిమ ప్రకాశం ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి, 30 ఏళ్లుగా పశ్చిమ ప్రకాశం ప్రజలు ఎదురుచూస్తున్న కలను సాకారం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదే. వెలిగొండ ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల భవిష్యత్తుకు ఒక గొప్ప వరం, చంద్రబాబు నాయకత్వానికి చిరస్థాయి గుర్తింపు అని

చైతన్యరథం

# బీసీలను బిచ్చగాళ్లగా చూసింది జగన్‌రెడ్డే!

జగన్మోహన్‌రెడ్డి మాయ రాజకీయాల్లో బహు నేర్పరి. అధికా రం ఉన్నప్పుడు బీసీలను అణచి వేసి, ఉక్కుపాదం మోపి, అధికారం పోయిన తర్వాత అదే బీసీల కోసం మొసలి కన్నీరు కార్చడం రాజకీయ విచిత్రం కాక మరేమిటి? వెనుకబడిన వర్గాలపై ఆయన కురిపించే మొసలి కన్నీళ్లు చూస్తే సామాన్యుడికి నవాబుల కాలం నాటి కథలు గుర్తుకు వస్తాయి. అదే కోవలో నిన్న తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్‌రెడ్డి ప్రెస్‌మీట్ ప్రవచనాల్లో బీసీల ఉద్ధరణ ప్రధానంగా చెప్పాలి. ఐదేళ్ల తన ఏలుబడిలో బీసీలకు ఏ గతి పట్టించారో రాష్ట్ర ప్రజలందరికీ గుర్తున్నప్పటికీ, అయినా తానూ మాత్రమే బీసీ వర్గాలకు ఏకైక రక్షకుడిగా నిలిచానని చెప్ప డం ఆయన సిగ్గులేని అబద్ధాలకు నిదర్శనం. బీసీలపై ఉక్కుపాదం మోపి, అణచివేత ధోరణిని ప్రదర్శించిన జగన్‌రెడ్డి నేడు వారి కోసం పరితపించి పోతున్నట్లు బిల్డప్ ఇస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. తన రాజకీయ మనుగడ కోసం మళ్లీ బీసీ కార్డును బయటకు తీసి తానే వారి ఏకైక శ్రేయోభిలాషినని నమ్మించే ప్రయత్నం చేయ్యడం ఆయన నయ వంచనకు నిదర్శ నం. మాయమాటలు చెబితే చైతన్యవంతమైన బీసీ సమాజం నమ్మడానికి సిద్ధంగా లేదు. వారి పట్ల ఎంత మొసలి కన్నీరు కార్చినా, ఎన్ని విన్యాసాలు చేసినా మీ పాలనలోని పాపాలు, అణచివేత జ్ఞాపకాలు బీసీల గుండెల్లో బలంగా ఉన్నంత కాలం, మీ కపట ప్రేమ నాటకాలు రక్తి కట్టవు అని జగన్‌రెడ్డి తెలుసు కోవాలి.

**బీసీ కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు!**

స్వతంత్ర చరిత్రలో జగన్‌రెడ్డి బీసీలకు చేసిన ద్రోహం, దగా, మోసం ఏ రాష్ట్రంలో ఎక్కడా ఏ పాలకుడూ చేయలేదు. ఆయన దుర్మార్గమైన ప్రజాకంఠక పాలనతో రాష్ట్రంలోని బీసీలు అత్యంత గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నారు. 139 బీసీ కులాలకు 56 కార్పొ రేషన్లు ఏర్పాటు చేసి పైసా ఖర్చు చెయ్యకుండా బీసీ కార్పొరేషన్ల ను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు అమలు చేసిన 28 పథకాలను రద్దు చేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారు. రాష్ట్ర పదవులు, ఆర్థికంగా పటిష్టంగా ఉన్న శాఖలు, ఆదాయవనరులు ఉన్న శాఖల నామినే టెడ్ పదవులు తన సామాజికవర్గానికి 1000 పైగా ఇచ్చి, ఆదాయం లేని, పనిలేని, పనికిమాలిన పదవులు బీసీలకు ఇచ్చా రు. అన్ని ప్రధాన శాఖల్లోను తన సామాజికవర్గం వారినే నియ మించుకున్నారు. ప్రభుత్వ అవినీతి అక్రమాలు బయటికి రాకుం డా నామినేట్ పదవులు, ఉన్నత ఉద్యోగాల్లోనూ తన వారికే అవ కాశం ఇచ్చారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు ఉండాల్సిన 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి పరిమితం చేసి వేల మంది బీసీలకు రాజకీయ అవకాశాలు లేకుండా చేశారు. వారికి రిజర్వేషన్లు తగ్గించడం వల్ల 140 వెనుకబడిన కులాలకు అన్యాయం జరిగింది. అత్యంత వెనుకబడిన కులాలు, సంచార జాతులను, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతను జగన్ విస్మరించి అన్ని వర్గాలకు, అన్నీ కులాలకు ముఖ్యమంత్రిని అన్న విషయం మర్చిపోయి తన కులానికే ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.

**కీలకమైన కార్పొరేషన్లను సొంత సామాజికవర్గానికి కట్ట బెట్టారు!**

కీలక విభాగాలకు చెందిన అధిపతులు స్టేట్ పోలీస్ అధిపతి, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ప్రధాన సలహదారు, రాయలసీమ, ఉత్తరాంధ్ర ఇన్‌చార్జులు, ఆప్కాబ్, పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, ప్రాజెక్టులు, మీడియా, టెంపుల్ కమిటీలు, మార్కెట్ కమిటీలు వంటి కీలకమైన బాధ్యతలు తన సామాజికవర్గానికే పెద్ద పదవు లు అప్పగించారు. ఏపీఐఐసీ, ఫైబర్‌నెట్, డిజిటల్ కార్పొరేషన్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, పౌరసరఫరాల కార్పొరేషన్, సీడ్ డెవలేప్ మెంట్ కార్పొరేషన్, ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్, స్కిల్ డెవలేప్‌మెంట్ కార్పొరేషన్, స్పోర్ట్స్ అథారిటీ, ఏపీ టూరిజం డెవలేప్‌మెంట్ కార్పొరేషన్ ఇవన్నీ రాష్ట్రస్థాయిలో బలమైన, కీలకమైన కార్పొరేషన్లు. వీటన్నింటినీ తన సొంత సామాజిక వర్గానికి చెందిన నేతలకే అప్పగించారు. విలాసవంతమైన భవనా లు, నిధులు, కార్లు, సిబ్బంది ఉన్న నామినేటెడ్ పోస్టులు అన్నింటి ని తన వాళ్లకే కట్టబెట్టారు. ఆర్థికంగా పరిపుష్టమైన, బాధ్యతల పరంగా కీలకమైన కార్పొరేషన్లకు సొంత సామాజికవర్గానికి చెందిన వారిని అధ్యక్షులుగా నియమించిన జగన్ ఇప్పుడు బీసీల పట్ల మొసలికన్నీరు కారుస్తూ బీసీల అభివృద్ధికి తాను పాటుపడి నట్లు చెప్పడం సిగ్గుచేటు. కార్పొరేషన్లు ఉన్నట్లు కూడా ఎవరికీ తెలియని, ఉన్నా ఎక్కడున్నాయో తెలియని పేరుకు మాత్రమే ఉన్న కార్పొరేషన్లను ఏరికోరి బీసీలకు అప్పగించారు. కార్పొరేషన్లకు నిధులూ, విధులూ ఉండవు. ఒక్క లబ్ధిదారుడిని కూడా ఎంపిక చేసే అధికారం కూడా వీటికి లేదు. దీంతో ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు నెలకోసారి కూడా అటు వైపు చూసే వారు కాదు. బీసీలకు 10 మంత్రి పదవులిచ్చి బీసీలను అందరినీ ఉద్ధ రించినట్లు చెప్పారు జగన్. బీసీ మంత్రులు ఎవరూ స్వేచ్ఛగా, సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదు. సజ్జల రామకృ ష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వై.వీ.సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆడమన్నట్లు ఆడే తోలుబొమ్మలుగా బీసీలను మిగిల్చారు. కేబినెట్‌లో బీసీ మంత్రులు కనీసం వారి శాఖలకు సంబంధించిన అంశాలపై స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదు. బీసీ మంత్రులను డమ్మీలను చేసి అసెంబ్లీలో, బయట తనకు భజన చేయించుకున్నారు. బీసీ మంత్రులను మాట్లాడనీయకుండా అన్ని శాఖల మంత్రుల తరపున సమాధానం చెబుతూ సకల శాఖా మంత్రిగా సజ్జల వ్యవహరిస్తున్నారని ప్రజలు చెప్పుకున్నారు. బడుగు బలహీనవర్గాల్లో స్థానిక నాయకత్వాన్ని ఎదగ నీయకుండా ఉండటం కోసం పంచాయతీలకు ఎన్నికైన వెనుకబడిన వర్గాల వారిపై తన సామాజిక వర్గీయులతో దాడులు చేయించారు.

**విద్య, ఉపాధి, పారిశ్రామిక అవకాశాల్లో మొండిచెయ్యి!**

ఐదేళ్లలో బీసీ సబ్‌ప్లాన్ నిధులు దాదాపు రూ.లక్షా 30 వేల కోట్ల నిధులను దారి మళ్లించారు. జీవో నెం-217తో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 15 లక్షల మంది మత్స్యకారులను రోడ్డున పడేసి దాదాపు 15.74 లక్షల మంది మత్స్యకారులు ఉంటే మత్స్యకార భరోసాను లక్ష మందికే పరిమితం చేశారు. రాష్ట్రంలో 3.50 లక్షలు మందికి పైగా చేనేతలు ఉంటే నేతన్న నేస్తం పేరుతో 81 వేల మందికే 24 వేలు ఇచ్చి మిగిలిన వారికి మొండిచెయ్యి చూపించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆదరణ పథకం ద్వారా 124 కుల వృత్తులకు చెందిన వారికి రూ.964 కోట్ల విలువైన 341 రకాల పనిముట్లను 90 శాతం సబ్సిడీతో అందిస్తే ఆ పథకా న్ని రద్దు చేసిన పాపి జగన్. స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి బీసీలు 16,800లకు పైగా స్థానిక సంస్థల్లో పదవులు కోల్పోయే విధంగా చేసిన ఘనుడు జగన్. ఎప్పటినుండో బీసీల అదీనంలో ఉన్న అసైన్డ్ భూమి 8 వేల ఎకరాలను సెంటు స్థలం పేరుతో బలవం తంగా గుంజుకున్న ద్రోహి జగన్. డీఎస్సీ, ఏపీపీఎస్సీ, పోలీస్ నోటిఫికేషన్లు, ఇతర ఖాళీలు భర్తీచేయకుండా బీసీ యువతను రోడ్డున పడేసిన, బీసీ యువత కోసం తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన విదేశీ విద్య (రూ.10 లక్షల ఆర్థికసాయం) విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలు రద్దు చేసిన పాపాత్ముడు జగన్. రాష్ట్ర విద్యారంగాన్ని భ్రష్టుపట్టించి బీసీ విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను దూరం చేసి బీసీ యువతను అటు విద్యకు, ఇటు ఉపాధికి దూరం చేసి, ఇసుక పాలసీ రద్దు చేసి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడవేసిన జగన్ రెడ్డి బీసీలను ఉద్ధరించినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు.


**బీసీలపై ఉక్కుపాదం మోపి వారి హక్కులు కాలరాశారు!**

రాష్ట్రంలో ఉన్న యూనివర్శిటీల్లో దాదాపు 16 యూనివర్శిటీ లకు వైస్ ఛాన్సలర్లుగా తన సామాజికవర్గం వారినే నియమిం చు కున్నారు. జగన్ నియమించుకున్న ప్రభుత్వ సలహాదారులను తన వారినే నియమించుకున్నారు. 1000కి పైగా నియమించిన నామి నేటెడ్ పదవులలో ఎంతమంది బీసీలు ఉన్నారో చెప్పగలరా? తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వగా జగన్‌రెడ్డి టీటీడీ బోర్డ్ మొత్తాన్ని తన సామాజికవర్గంతో నింపారు. ప్రభుత్వ న్యాయవాదులు సహా రాష్ట్రంలోని అన్ని కీలక నామినేటెడ్ పదవుల్లో తెలుగుదేశం ప్రభుత్వం బీసీలను నియమి స్తే, తానూ మాత్రం మొత్తం తన సామాజిక వర్గం వారితో నింపిం ది నిజంకాదా? తెలుగుదేశం హయాంలో యూనివర్శిటీ వీసీలుగా బీసీలను నియమిస్తే జగన్‌రెడ్డి వచ్చాక వారందరినీ బెదిరించి రాజీనామాలు చేయించి సొంత సామాజికవర్గం వారిని నియమిం చుకున్నది వాస్తవం కాదా? అంతే కాదు బీసీలపై ఉక్కుపాదం మోపి వారి హక్కులు కాలరాసి ఎన్నో ఏళ్లుగా ప్రజా ప్రతినిధులుగా మచ్చలేని బీసీ నాయకుల ఇళ్లపైకి అర్ధరాత్రి వందల మంది పోలీసులను పంపించి వారిని దొంగల్లాగా బయటకు లాక్కొస్తూ వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తూ, వారి ఇళ్లను కూలగొట్టిస్తూ, వారి ఆస్తులు ధ్వంసం చేస్తూ, ఐదేళ్లలో 300 మంది బీసీ నేతల ను హత్య చేసి ఇంకా వారిని ఉద్ధరించినట్లు చెప్పుకోవడం జగన్ రెడ్డి అబద్ధాలకు నిలువెత్తు నిదర్శనం. ఐదేళ్లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీలను అణగదొక్కి ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని తన రాజకీయ అవసరాలు నెరవే ర్చుకొనేందుకు జగన్నాటకం ఆడుతున్నారు.

**జగన్ మొసలికన్నీళ్లకు కొదవ లేదు!**


బీసీలకు పదవులు ఇచ్చామని, కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని, సంక్షేమ పథకాల లెక్కలు చెప్పుకోవచ్చు. కానీ బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఎంత పెరిగింది? వారి స్థానిక సంస్థల రిజర్వేషన్ల పరిస్థితి ఏమైంది? వారి ఆర్థిక స్వావలంబన ఎంత పెరిగింది? విద్య, ఉపాధి, పారిశ్రామిక అవకాశాల్లో ఎంత ముందుకు వెళ్లారు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్య త జగన్‌రెడ్డిదే. కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించే నిర్ణయం తీసు కుంది. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం పట్టణ స్థానిక సంస్థ ల్లో 33.33 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడటం సామాజిక న్యాయం కాదు. వారికి అధికారం, అవకాశాలు, ఆర్థిక స్వావలంబన, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే నిజమైన బీసీ సాధికారత. ఏది ఏమైనా జగన్ మొసలి కన్నీళ్లకు కొదవ లేదు, ఆయన మీడియా సమావేశాల్లో బీసీలపై మొసలి కన్నీళ్లు కార్చడం కన్నా, అధికారంలో ఉన్నప్పుడు తమను బిచ్చగాళ్లగా చూసిన విధా నంపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత జగన్‌రెడ్డిపై ఉంది అంటు న్నారు బీసీలు.

- నీరుకొండ ప్రసాద్



రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమం ఎంత అవసరమో బలమైన ఆర్థిక వ్యవస్థ కూడా అంతే అవసరం. ఆర్థిక క్రమశిక్షణ లేకపోతే సంక్షేమం నిలవదు, పెట్టుబడులు రావు, ఉపాధి అవకాశాలు పెరగవు. ఈ సూత్రాన్నే ఆచరణలో పెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం గత రెండేళ్లలో ఏపీ ఆర్థిక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించేందుకు, అభివృద్ధికి దీర్ఘకాలిక దిశ నిర్దేశించేందుకు, పారదర్శక పాలనకు కొత్త ప్రమాణాలు నెలకొల్పేందుకు అనేక కీలక సంస్కరణలు చేపట్టింది.




# నవ ఆర్థిక శకం

**'మూలధన వ్యయ' పునాదితో 'స్వర్ణాంధ్ర' దిశగా అడుగులు**

**రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్ నుంచి పీ4 మోడల్ దాకా**

**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్నిర్మాణానికి 'చంద్రన్న' బాసట**

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సమీక్షించి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా బడ్జెట్‌ను రూపొందించింది. 2024-25 పూర్తిస్థాయి బడ్జెట్‌తో ప్రారంభమైన ఈ ప్రయాణం 2025-26లో రూ.3.22 లక్షల కోట్లకు పైగా 2026-27లో రూ.3,32,205 కోట్ల భారీ బడ్జెట్ వరకు విస్తరించింది. వరుసగా మూడు బడ్జెట్లను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర ఆర్థిక పునర్నిర్మాణానికి బలమైన దిశ అందించారు. బడ్జెట్ కేవలం ఖర్చుల పత్రం కాకుండా ఫలితాలను లక్ష్యంగా పెట్టుకున్న అభివృద్ధి ప్రణాళికగా రూపొందించడం ఈ ప్రభుత్వ ప్రత్యేకత. శాఖల వారీ కేటాయింపులు, ఫలితాల బడ్జెట్, పనితీరు ఆధారిత వ్యయ నియంత్రణకు ప్రాధాన్యమిచ్చారు. రుణ చెల్లింపులు మినహాయించి ప్రభుత్వ వ్యయాన్ని గణనీయంగా పెంచడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే వ్యూహాలను అమలు చేశారు.

### వినియోగ వ్యయం కాదు... మూలధన వ్యయమే అభివృద్ధికి పునాది

చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చిన అంశాల్లో మూలధన వ్యయం ఒకటి. రోడ్లు, నీటి ప్రాజెక్టులు, పారిశ్రామిక మౌలిక వసతులు, రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి వంటి దీర్ఘకాలిక ఆస్తుల సృష్టికి భారీ నిధులు కేటాయించింది. 2025-26లో రూ.40,635 కోట్ల మూలధన వ్యయం ప్రతిపాదించగా 2026-27లో దాన్ని రూ.53,915 కోట్లకు పెంచడం ద్వారా అభివృద్ధి పెట్టుబడులపై ప్రభుత్వ నిబద్ధత స్పష్టమైంది. అభివృద్ధి అంటే భవిష్యత్ తరాలకు ఆస్తులు సృష్టించడం అనే భావనతో ఈ పెట్టుబడులను ముందుకు తీసుకెళ్లడం రాష్ట్ర ఆర్థిక దిశను పూర్తిగా మార్చే నిర్ణయంగా నిలిచింది.

### రెవెన్యూ లోటు తగ్గింపు... బాధ్యతాయుత ఆర్థిక నిర్వహణ

గతంలో పెరిగిపోయిన రెవెన్యూ లోటు, అధిక రుణ భారం వంటి సమస్యలను దశలవారీగా తగ్గించే వ్యూహాన్ని ప్రభుత్వం అమలు చేసింది. రెవెన్యూ లోటును జీఎస్‌డీపీలో క్రమంగా తగ్గించే లక్ష్యాలను నిర్దేశించడంతో పాటు ద్రవ్యలోటును కూడా నియంత్రించే కార్యాచరణను రూపొందించింది. అధిక వడ్డీ రుణాలను తక్కువ వడ్డీ రుణాలతో భర్తీ చేసే డెట్ రీస్ట్రక్చరింగ్, డెట్ స్వాపింగ్ వంటి చర్యల ద్వారా ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల వడ్డీ భారం తగ్గించే విధానాన్ని అమలు చేసింది. అదే సమయంలో 2025-26లోనే రూ.24,430 కోట్ల రుణాలను తిరిగి చెల్లించే ప్రణాళికను రూపొందించడం ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనం.

### కేంద్ర నిధుల సమీకరణలో సమర్థత

రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర పథకాలను సమర్థంగా వినియోగించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. సాస్కీ పథకం కింద 50 సంవత్సరాల వడ్డీరహిత మూలధన సహాయంగా రూ.7,901 కోట్లకు పైగా కేంద్ర నిధులను రాష్ట్రానికి తీసుకురావడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు ఊతమిచ్చింది. బడ్జెట్ కేటాయింపులు శాఖలకు వేగంగా చేరేలా Comprehensive Budget Release Order (CBRO) విధానాన్ని అమలు చేసి నిధుల విడుదలలో జాప్యాన్ని తగ్గించింది.




### డిజిటల్ ఫైనాన్స్... ఈ-గవర్నెన్స్‌కు బలమైన అడుగులు

ఆర్థిక శాఖను పూర్తిగా డిజిటల్ దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పలు సంస్కరణలు చేపట్టింది. Comprehensive Financial Management System (CFMS)ను మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆదాయం, వ్యయం, బిల్లులు, చెల్లింపులు, బడ్జెట్ పర్యవేక్షణను ఒకే వేదికపైకి తీసుకొచ్చింది. బడ్జెట్ అంచనాలు, సవరించిన అంచనాలను పూర్తిగా ఆన్‌లైన్‌లో సమర్పించే విధానాన్ని అమలు చేసింది. ఈ-ఆఫీస్ ద్వారా ఫైళ్ల పరిష్కార వేగం పెరిగింది. ఉద్యోగుల







ఉద్యోగోన్నతులకు ఈ-DPC విధానం, GPF, పెన్షన్ సేవలను పేపర్‌లెస్ చేసే చర్యలు, సమీకృత బిల్లింగ్ వ్యవస్థలు వంటి సంస్కరణలు పరిపాలనా సామర్థ్యాన్ని పెంచాయి.

### ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం

ఆర్థిక క్రమశిక్షణతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం సమానంగా పరిగణించింది. DA, DR బకాయిల విడుదల, GPF, GLI చెల్లింపుల క్రమబద్ధీకరణ, CPS ప్రభుత్వ వాటా చెల్లింపులు, ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అదనపు భద్రత కల్పించే బ్యాంకు శాలరీ ప్యాకేజీలు వంటి చర్యలు చేపట్టింది. గతంలో పెండింగ్‌లో ఉన్న వేల కోట్ల రూపాయల ఉద్యోగుల బకాయిలను విడతలవారీగా విడుదల చేయడంతో పాటు పోలీసు సిబ్బందికి సంబంధించిన TA, DA, వైద్య ఖర్చులు, సెలవు నగదీకరణ బిల్లులను కూడా క్లియర్ చేసింది.

### బ్యాంకింగ్, రుణాల ద్వారా ఆర్థిక చైతన్యం

రాష్ట్ర అభివృద్ధిలో బ్యాంకింగ్ రంగం కీలకమనే భావనతో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ద్వారా భారీ వార్షిక రుణ ప్రణాళికలను రూపొందించింది. 2025-26లో రూ.6.60 లక్షల కోట్ల రుణ ప్రణాళిక రూపొందించగా 2026-27లో దాన్ని రూ.8.10 లక్షల కోట్లకు పెంచి వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్వయం ఉపాధికి ప్రాధాన్యం ఇచ్చింది.

### స్వర్ణాంధ్రప్రదేశ్ @2047... అభివృద్ధికి బ్లూ ప్రింట్

రాష్ట్రాన్ని తాత్కాలిక లక్ష్యాలతో కాకుండా దీర్ఘకాలిక దిశలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వర్ణాంధ్రప్రదేశ్ @2047' విజన్‌ను రూపొందించారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదు... మానవ వనరులు, నాణ్యమైన విద్య, ఉపాధి, పారిశ్రామికీకరణ, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం అన్నింటినీ కలిపే సమగ్ర దృక్పథంతో ఈ విజన్ రూపుదిద్దుకుంది. దీని రూపకల్పనలో విద్యార్థులు, పరిశ్రమలు, నిపుణులు, ప్రజల అభిప్రాయాలను సేకరించడం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళిక రూపొందించడం విశేషం. రాష్ట్ర స్థాయి విజన్‌తో పాటు జిల్లాలు, నియోజకవర్గాలవారీగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం ద్వారా అభివృద్ధిని గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లే ప్రయత్నం ప్రారంభమైంది.

### పీ4తో పేదరిక నిర్మూలనకు కొత్త నమూనా

పేదరిక నిర్మూలనలో కూడా ప్రభుత్వం వినూత్నమైన Public-Private-People Partnership (P4) నమూనాను తీసుకొచ్చింది. ఆర్థికంగా బలమైన కుటుంబాలు, సంస్థలు, ప్రవాసాంధ్రులను 'మార్గదర్శులు'గా, అవసరమైన కుటుంబాలను 'బంగారు కుటుంబాలు'గా అనుసంధానిస్తూ సమాజ భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించే విధానాన్ని రూపొందించింది. 2029 నాటికి తీవ్ర పేదరికాన్ని నిర్మూలించడం, దాదాపు 15 లక్షల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఇందుకోసం ప్రత్యేక డిజిటల్ పోర్టల్, కుటుంబాల అనుసంధానం, కాల్ సెంటర్ వంటి వ్యవస్థలను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

### ప్రాంతీయ సమతుల అభివృద్ధి

రాష్ట్ర అభివృద్ధి ఒకే నగరానికి పరిమితం కాకూడదనే ఉద్దేశంతో విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను మూడు ప్రధాన ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా గుర్తించారు. నీతి ఆయోగ్ సహకారంతో విశాఖ ఎకనామిక్ రీజియన్ మాస్టర్ ప్లాన్ రూపొందించారు. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి ప్రాంతాలను అనుసంధానిస్తూ పరిశ్రమలు, సేవలు, మౌలిక సదుపాయాలు, పట్టణీకరణ, వ్యవసాయ రంగాల్లో 41 హై-ఇంపాక్ట్ ప్రాజెక్టులను రూపొందిస్తున్నారు. అమరావతి ప్రాంతానికి ప్రత్యేక ఆర్థిక అధ్యయనం, రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం ఉద్యాన క్లస్టర్ల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

### వాణిజ్య పన్నుల శాఖలో సాంకేతిక విప్లవం

పన్నుల వసూళ్లను పెంచడానికి ప్రభుత్వం సాంకేతికతను సమర్థంగా వినియోగించింది. ఏఐ ఆధారిత డేటా అనలిటిక్స్, GST రిటర్నుల స్క్రూటినీ, IGST క్రెడిట్ ఆటోమేటెడ్ విశ్లేషణ, UPI లావాదేవీల ఆధారంగా పన్ను పరిధిలోకి రాని వ్యాపారాల గుర్తింపు, విద్యుత్ వినియోగ డేటాతో GST సమాచార అనుసంధానం వంటి చర్యలు చేపట్టింది. రియల్ ఎస్టేట్, రెస్టారెంట్లు, ఈ-కామర్స్ వంటి రంగాల్లో డేటా ఆధారిత తనిఖీలతో పన్ను ఎగవేతను అరికట్టే చర్యలు చేపట్టింది. నిర్మాణ రంగం నుంచి కార్మిక, గనుల శాఖల వరకు వివిధ డేటాబేస్‌లను అనుసంధానం చేసి పన్ను పరిపాలనను మరింత సమర్థవంతం చేసింది.

### రికార్డు స్థాయిలో పన్నుల వసూళ్లు

ఈ సంస్కరణల ఫలితంగా వాణిజ్య పన్నుల శాఖ అనేక రికార్డులు నమోదు చేసింది. 2026 ఏప్రిల్‌లో రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా రూ.5,543 కోట్ల నెలవారీ పన్ను ఆదాయం సాధించింది. GST, VAT, వృత్తి పన్ను వసూళ్లలో గణనీయమైన వృద్ధి నమోదైంది. దేశ సగటుతో పోలిస్తే మెరుగైన GST వృద్ధి సాధించడం రాష్ట్ర ఆర్థిక చైతన్యానికి సంకేతంగా నిలిచింది.

### అభివృద్ధి లక్ష్యాలకు ఆర్థిక పునాది

గత రెండేళ్లలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కేవలం బడ్జెట్ గణాంకాలకే పరిమితం కాలేదు. ఆర్థిక క్రమశిక్షణ, మూలధన పెట్టుబడులు, డిజిటల్ ఫైనాన్స్, ఉద్యోగుల సంక్షేమం, పన్ను సంస్కరణలు, దీర్ఘకాలిక అభివృద్ధి విజన్, పేదరిక నిర్మూలన, ప్రాంతీయ సమతుల అభివృద్ధి... ఇలా ప్రతి అంశాన్ని సమగ్రంగా అనుసంధానిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త పునాది వేసింది. స్వర్ణాంధ్రప్రదేశ్ @2047 లక్ష్య సాధనకు అవసరమైన ఆర్థిక బలం, సాంకేతిక సంస్కరణలు, పారదర్శక పరిపాలన, బాధ్యతాయుత ఆర్థిక నిర్వహణ అనే నాలుగు స్తంభాలపై ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టే ప్రయత్నమే ఈ రెండేళ్ల పాలనలో స్పష్టంగా కనిపిస్తోంది.

శశికుమార్
తెలుగుదేశం సైనికుడు



## ఉద్యోగులు, అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి

● విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతి



విజయనగరం (చైతన్యరథం): ఉద్యోగులు, అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలను వారికి అందించాలని ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు సూచించారు. శనివారం విజయనగరం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె ఉద్యోగులతో మాట్లాడారు. విజయనగరం నగరపాలక సంస్థ డివిజన్లు, గ్రామాల్లో ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించే బాధ్యత ఉద్యోగులు తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం విజయనగరం నియోజకవర్గంలో రూ.కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిందని, ఉద్యోగులు నిరంతరం వాటిని పర్యవేక్షించి, వేగవంతం చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఎంపీడీవో జి.వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యులు పూసపాటి రాజేష్ బాబు, వేచలపు శ్రీనివాసరావు, మృణాళిని, శంకర్రావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు దిశానిర్దేశం... ఎమ్మెల్యేను అభినందించిన అధినేత చంద్రబాబు



ఆమదాలవలస (చైతన్యరథం): పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ను సీఎం చంద్రబాబు అభినందించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన నాయకులు, కార్యకర్తల శిక్షణ తరగతుల్లో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణపై తమ అనుభవాలను వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో బోధకులుగా పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించి.. ప్రశంసా పత్రాలు అందించారు. శిక్షణ తరగతులకు బోధకులుగా హాజరై, పార్టీ క్రమశిక్షణ, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కార్యకర్తలకు సమర్థంగా అవగాహన కల్పించిన ఎమ్మెల్యే కూన రవికుమార్ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించి.. అభినందించారు.

# వచ్చే నెల నుంచి పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

●లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి.. అక్టోబర్ నుంచి పింఛన్ల పంపిణీ : మంత్రి అచ్చెన్నాయుడు



నిమ్మాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పింఛన్లను కొత్తగా మరో 3 లక్షల మందికి అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. తొలివిడతలో వితంతువులు, వృద్ధులకు పింఛన్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ తొలివారం నుంచి అర్హులైన లబ్ధిదారుల నుంచి పింఛన్ల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి తెలిపారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన అనంతరం వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతను నిర్ధారించిన వారికి అక్టోబర్ నెల నుంచి పింఛన్లు పంపిణీ చేసేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందన్నారు. మిగిలిన కేటగిరీలకు చెందిన అర్హుల నుంచి కూడా దశలవారీగా దరఖాస్తులు స్వీకరించి, వారికి పింఛన్లు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, పంపిణీకి సంబంధించిన విధివిధానాలపై సెప్టెంబర్ లో ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్నారు.

**ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలి**

నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను పరిశీలించిన మంత్రి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి వచ్చే వినతులను అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## తెలుగు భాషను కాపాడుకోవడం.. మన సంస్కృతిని కాపాడుకోవడమే!

●గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకున్న నివాళులర్పించిన ఎంపీ కలిశెట్టి



శ్రీకాకుళం (చైతన్యరథం): తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండల హెడ్ క్వార్టర్ లోని గ్రంథాలయంలో విజయనగరం పార్లమెంట్సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఆధునిక తెలుగు భాషా ప్రదాత, ప్రముఖ భాషావేత్త, సంఘ సంస్కర్త అయిన గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ తెలుగు ప్రజలందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మన మాతృభాష తెలుగు కేవలం మాట్లాడుకునే భాష మాత్రమే కాదని.. మన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, భావోద్వేగాలకు ప్రతీక అని పేర్కొన్నారు. తెలుగు భాషకు అపారమైన సేవ చేసిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ప్రజలు మాట్లాడే సరళమైన భాషలోనే విద్యాబోధన, రచనలు సాగాలంటూ గిడుగు వారు సాగించిన వ్యావహారిక భాషోద్యమం తెలుగు భాష అభివృద్ధిలో చారిత్రాత్మక మలుపు అని కొనియాడారు. తెలుగు భాషను సామాన్యులకు మరింత చేరువ చేసిన మహనీయుల స్ఫూర్తితో నేటి తరానికి తెలుగు భాషపై అభిమానం పెంపొందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ముఖ్యంగా పిల్లలు, యువత తమ మాతృభాషను ప్రేమించి, గౌరవించి, నిత్య జీవితంలో విస్తృతంగా ఉపయోగించాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలుగు భాష, సాహిత్య ఖ్యాతిని పెంపొందించేందుకు విశేషంగా కృషి చేస్తున్న నలుగురు తెలుగు ఉపాధ్యాయులను ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లావేరు మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి సురేష్, లావేరు మండల లైబ్రేరియన్ అధికారి శ్రీనివాస్ రావు, తెలుగు భాష ఉపాధ్యాయులు కొండల రావు మాస్టర్, వసంతరావు మాస్టర్, సూర్య నాగరాజు మాస్టర్, కృష్ణ మాస్టర్, రవికుమార్ మాస్టర్, గోవిందరావు మాస్టర్ తదితర తెలుగు భాష ఉపాధ్యాయులతో పాటు టీడీపీ సీనియర్ నాయకులు ఇనపకుర్తి తోటయ్య దొర, లంకలపల్లి శ్రీను, పిన్నింటి మధుబాబు,నిడగండ్ల త్రినాద్, మాకన శంకర్, ఇనపకుర్తి రమణ, కోరాడ వెంకటరమణ, సురేష్, సూరడా రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషితో జిల్లాలో రహదారులకు కొత్త వెలుగు

●33.20 కి.మీ. మేర రోడ్ల అభివృద్ధికి రూ.55.70 కోట్లు

●రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు

●శ్రీకాకుళం జిల్లాలో రూ.55.70 కోట్లతో రోడ్ల విస్తరణ, అభివృద్ధి

●రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషి ఫలితమే



శ్రీకాకుళం (చైతన్యరథం): జిల్లాలో మౌలిక వసతుల కల్పనకు, రవాణా సౌకర్యాల మెరుగుదలకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. టెక్కలి, నరసన్నపేట సహా, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో దెబ్బతిన్న కీలక రహదారుల పునర్నిర్మాణానికి భారీగా నిధులు తీసుకురావడంలో ఆయన విజయం సాధించారు. మంత్రి అచ్చెన్నాయుడు నిరంతర కృషి, పట్టుదలతో ప్రతిపాదించిన రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా ముందస్తు అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**దోల-పొలాకి-నౌపడ రహదారికి పూర్వవైభవం**

జిల్లాలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన దోల-పొలాకి-నౌపడ రహదారి విస్తరణ, బలోపేతం పనులకు నిధులు కేటాయించారు. ఈ పనులను రెండు విభాగాలుగా చేపడుతున్నారు. మొదటి విడత (నరసన్నపేట/శ్రీకాకుళం పరిధి): కిలోమీటర్ 0/0 నుండి 17/0 వరకు మొత్తం 13.00 కిలోమీటర్ల పరిధిలోని రహదారి పనులకు రూ. 25.20 కోట్లు (రూ. 2,520 లక్షలు) మంజూరయ్యాయి.

రెండో విడత (టెక్కలి/శ్రీకాకుళం పరిధి): కిలోమీటర్ 17/0 నుండి 37/200 వరకు మిగిలిన 20.20 కిలోమీటర్ల పరిధిలోని రోడ్డు పనులకు రూ. 30.50 కోట్లు (రూ. 3,050 లక్షలు) కేటాయించారు. మొత్తంగా దోల-పొలాకి-నౌపడ మార్గంలో 33.20 కిలోమీటర్ల పొడవైన రహదారి విస్తరణ కోసం రూ. 55.70 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

**మంత్రి అచ్చెన్నాయుడికి కృతజ్ఞతలు**

కేంద్ర రహదారుల నిధి (సి.ఆర్.ఐ.ఎఫ్) స్కీమ్ ద్వారా నిధులు సమీకరించి, ఈ ముఖ్యమైన రహదారుల పనులకు జీవో (జీవో ఆర్టీ నం. 459, రవాణా, రహదారులు, భవనాల శాఖ, తేదీ: 28-08-2026) విడుదలయ్యేలా చేసిన మంత్రి అచ్చెన్నాయుడికి జిల్లా ప్రజలు, ఆయా ప్రజాప్రతినిధులు, వాహనదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే తీరప్రాంత గిరిజన, మత్స్యకార గ్రామాలతో పాటు నరసన్నపేట, టెక్కలి, నౌపడ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థ మెరుగవుతుందని, ప్రయాణ సమయం తగ్గడంతో పాటు స్థానిక వ్యాపార, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఊతం లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేశారు.

## నందమూరి హరికృష్ణకు విశాఖ నేతల ఘన నివాళి



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి హరికృష్ణ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ... నందమూరి హరికృష్ణ తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించారని, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, కార్యకర్తలతో ఆయనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చీపురుపల్లిలో ఉద్యోగ మేళా... 1500 ఉద్యోగాల భర్తీ




చీపురుపల్లి (చైతన్యరథం): ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించింది. టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ఈ ఉద్యోగ మేళాను ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో నిరుద్యోగులు హాజరయ్యారు. 1,500 వరకు ఉద్యోగాల భర్తీకి 23 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. నిరుద్యోగుల అర్హత, ఆసక్తికి అనుగుణంగా ఆయా కంపెనీల ప్రతినిధులు ముఖాముఖి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కళాశాల ప్రిన్సిపల్ డి. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మండపేట పట్టణ సుందరీకరణకు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శ్రీకారం



మండపేట (చైతన్యరథం): మండపేట పట్టణ సుందరీకరణకు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు తమ కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్ల అభివృద్ధి, సంక్షేమ ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 18, 19 అలాగే 21వ వార్డు నుండి 30వ వార్డు వరకు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే వేగుళ్ళ మోటార్ సైకిళ్లపై భారీ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా సుమారు 4 కోట్ల 80 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు కీలక అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ రంగారావు, కూటమి నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే వేగుళ్ళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముఖ్యంగా 24వ వార్డులోని డంపింగ్ యార్డ్ వద్ద 3 కోట్ల 05 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే పొడి చెత్త ప్రాసెసింగ్ యూనిట్‌కు భూమి పూజ నిర్వహించారు. అలాగే మహిళల కోసం పింక్ టాయిలెట్, చిరు వ్యాపారుల జీవనోపాధి కొరకు రజక చెరువు వద్ద ఫుడ్ కోర్టు ఏర్పాటు పనులకు, 22, 28, 29 వార్డుల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు.

# పేదలు - బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన మహానేత ఎన్టీఆర్



ఆచంట (చైతన్యరథం): ఆచంట కచేరి సెంటర్‌లో నియోజకవర్గ ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మతో కలిసి పాల్గొని ఆవిష్కరించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా, పేదలు-బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసి, తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఎన్టీఆర్ ఆదర్శాలు, ప్రజాసేవా స్ఫూర్తి, తెలుగు జాతి గౌరవం కోసం ఆయన చేసిన కృషి నేటి తరాలకు కూడా స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాన్ని సైతం లెక్కచేయని నాయకుడు.. అభివృద్ధే ఊపిరిగా సాగుతున్న ఎమ్మెల్యే ప్రస్థానం!



చింతలపూడి (చైతన్యరథం): మాటలు కాదు.. చేతలే నిదర్శనం అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ నిరూపిస్తున్నారు. చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేగి లింగేశ్వరస్వామి చెరువు మరియు మొహిద్దీన్ కుంట చెరువుల సుందరీకరణ పనులను ఎమ్మెల్యే శుక్రవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శనివారం ఉదయం కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంజనీరింగ్ అధికారులు, నగర పంచాయతీ కమిషనర్‌తో కలిసి చెరువుల వద్దకు చేరుకుని పనుల నాణ్యతను, పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన, అందమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న ఈ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చి చింతలపూడి రూపురేఖలు మార్చే దిశగా ఎమ్మెల్యే చేస్తున్న కృషి పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల చిరునవ్వే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న నాయకుడిని కొనియాడుతున్నారు.

# పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్‌కు తృటిలో తప్పిన ప్రమాదం



కంకిపాడు (చైతన్యరథం): కృష్ణా జిల్లా పెడన టీడీపీ ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాదుకు తృటిలో ప్రమాదం తప్పింది. విజయవాడ నుంచి పెడన వెళ _ుండగా.. గంగూరు వద్ద ఉయ్యూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కృష్ణప్రసాద్ కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం ధ్వంసం కాగా.. ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ఘటన తర్వాత ఎమ్మెల్యే తన నివాసానికి వెళ్లిపోయారు.

# చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలి

**●అమరావతి ఛాంపియన్‌షిప్ 2006 రాష్ట్రస్థాయి ముగింపు వేడుకలో పాల్గొన్న ఏపీ స్పీకర్**




తిరుపతి (చైతన్యరథం): జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం శ్రీనివాస ఆడిటోరియంలో శాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్-2026 రాష్ట్రస్థాయి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారుల సందడితో ఆడిటోరియం క్రీడా సంబరాలను తలపించింది. విజేతలకు నగదు బహుమతులు, ప్రోత్సాహకాలు అందజేయడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటాలకు నివాళులర్పించారు.

**విజేతలకు నగదు బహుమతి అందజేత:**

రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్‌లో విజేతలైన క్రీడాకారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ.92 లక్షల ప్రైజ్ మనీ అందజేశారు. అలాగే జాతీయ, అంతర్జాతీయ వేదికల్లో పతకాలు సాధించిన 264 మంది క్రీడాకారులకు రూ.8.80 కోట్ల ప్రోత్సాహకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... తల్లిదండ్రులు పిల్లల చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఓర్పు, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. ఆటలతో భవిష్యత్తు ఉండదనే అపోహను వీడాలని, క్రీడలను చదువుతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో మరింత ప్రాధాన్యం కల్పించేలా క్రీడా కోటా పెంపుపై అసెంబ్లీలో తీర్మానం తీసుకొస్తామని ప్రకటించారు.

**ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొనేలా:**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అమరావతిలో 500 ఎకరాల్లో అత్యాధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతోందని, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలోనూ భారీ క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచ స్థాయి పోటీల్లోనూ ఆంధ్రప్రదేశ్ నుంచి క్రీడాకారులు పాల్గొనేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి తీర్చిదిద్దేందుకు శాప్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. పాఠశాలల్లో క్రీడా మైదానాలు, వాకింగ్ ట్రాక్‌లు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆసియా బుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు:**

మరోవైపు అమరావతి ఛాంపియన్‌షిప్‌కు ఆసియా బుక్ ఆఫ్ రికార్డు దక్కింది. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి హరీష్ చేతుల మీదుగా క్రీడలశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ఛాంపియన్‌షిప్‌లో 26 జిల్లాల నుంచి అండర్-17, అండర్-23 విభాగాలకు చెందిన 9 వేలకుపైగా బాలబాలికల క్రీడాకారులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

# రాజధాని అమరావతికి ఎన్‌హెచ్ -16 అనుసంధానికి కీలక ముందడుగు

**●రహదారి నిర్మాణానికి కీలకమైన 3.34 ఎకరాల భూమి కేటాయింపుకు కేంద్రం ఆమోదం...**

**●ప్రతిగా 10 ఎకరాల భూమిని అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు... వెల్లడించిన కేంద్ర మంత్రి పెమ్మసాని**



అమరావతి (చైతన్యరథం): మంగళగిరి ఎయిమ్స్ పరిధిలోని 3.34 ఎకరాల భూమిని ఎన్‌హెచ్ -16తో అనుసంధానించే ఈ-13 రహదారి విస్తరణ కారిడార్ నిర్మాణం కోసం కేటాయించేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. ఈ భూమికి ప్రత్యామ్నాయంగా 10 ఎకరాల భూమిని జిల్లా యంత్రాంగం ద్వారా మంగళగిరి ఎయిమ్స్‌కి త్వరగా అప్పగించే ప్రక్రియను చేపట్టాలని కేంద్ర ఆరోగ్య శాఖ సూచించింది. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఈ-13 రోడ్‌ను ఎన్‌హెచ్ -16తో అనుసంధానించే ఈ కీలక ప్రాజెక్టుకు అవసరమైన భూ సమస్య పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ అనుసంధాన రహదారి పూర్తయితే మంగళగిరి-గుంటూరు ప్రాంతాల్లో రహదారి కనెక్టివిటీ మరింత మెరుగుపడి, ప్రజలకు వేగవంతమైన రాకపోకలు, మెరుగైన రహదారి మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన సుమారు 183 ఎకరాల భూమిలో ఇంకా పెండింగ్‌లో ఉన్న 6.04 ఎకరాల భూమి డీమార్కేషన్, అప్పగింత ప్రక్రియను కూడా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పూర్తి చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ సూచించినట్లు తెలిపారు. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ-13 రోడ్‌ను ఎన్‌హెచ్ -16తో అనుసంధానించే ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూ సమస్యలను పరిష్కరించి, మంగళగిరి-గుంటూరు ప్రాంతానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించేలా చర్యలు కొనసాగిస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

# తప్పుపై గర్జించే గొంతు వర్ల రామయ్య: ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీలో దశాబ్దాలుగా నిబద్ధతతో పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగిన సీనియర్ నాయకులు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య శాసనమండలి సభ్యునిగా (ఎమ్మెల్సీ) ఎన్నికైన సందర్భంగా గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని, ఎమ్మెల్సీగా ఎన్నికైన వర్ల రామయ్యను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... వర్ల రామయ్య రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడటానికి తన వయస్సు, అనుభవం రెండూ సరిపోవని, తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఆయన వీరవిధేయుడని నిలిచారని కొనియాడారు. మైక్ ముందు ప్రత్యర్థుల తప్పులను నిర్భయంగా ఎండగడుతూ, తన వాణితో రాజకీయ ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించే సింహగర్జనగా వర్ల రామయ్య పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. శాసనమండలిలోకి ఆయన అడుగుపెట్టడం పార్టీకి మరింత బలాన్నిస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. గతంలో శాసనమండలి పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేసిన వర్ల రామయ్య, ఇప్పుడు అదే సభలో ప్రజల గొంతుకగా నిలబడి ప్రజా సమస్యలపై గట్టిగా పోరాడాలని ఆకాంక్షించారు. తన వాణితో వైసీపీ నాయకత్వానికి నిజమైన వణుకు పుట్టించేలా ప్రజా ప్రయోజనాల కోసం గళం విప్పాలని కోరారు. యువ నాయకులను ప్రోత్సహించడం, వారికి రాజకీయ దిశానిర్దేశం చేయడం వర్ల రామయ్య గారి ప్రత్యేకత అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# న్యాయం.. ధర్మం గెలిచాయి: దేవినేని ఉమామహేశ్వరావు

●కొండపల్లి అక్రమ మైనింగ్‌ను ప్రశ్నించినందుకు వైసీపీ హయాంలో పెట్టిన కేసులు కొట్టివేత

●దేవినేని ఉమా సహా 18 మంది నిర్దోషులుగా మచిలీపట్నం కోర్టు తీర్పు



మచిలీపట్నం (చైతన్యరథం): అక్రమ కేసులు ఎక్కువ కాలం నిలవవని, చివరకు న్యాయం, ధర్మమే గెలుస్తాయని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కొండపల్లిలో అక్రమ మైనింగ్‌ను ప్రశ్నించినందుకు నాటి వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో నమోదు చేసిన కేసులో దేవినేని ఉమాతో పాటు 18 మంది టీడీపీ నాయకులను న్యాయస్థానం నిర్దోషులుగా ప్రకటించింది. జి.కొండూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసిన కేసులో హత్యాయత్నం, అల్లర్లు, దాడి, ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం తదితర తీవ్ర సెక్షన్లతో పాటు ఎక్స్‌ప్లోసివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టంలోని సెక్షన్లను కూడా పోలీసులు నమోదు చేశారు. ఈ కేసులో దేవినేని ఉమాను 12 రోజులకు పైగా రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించారు. నేడు మచిలీపట్నంలోని 10వ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయస్థానం కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ.. "కొండపల్లిలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను ప్రశ్నించినందుకు మాపై దాడి చేసి, తిరిగి మాపైనే అక్రమ కేసులు పెట్టారని.. న్యాయం కోసం మేము పోరాడాం. నేడు కోర్టు తీర్పుతో నిజం బయటపడిందని అక్రమ కేసులు ఎక్కువ కాలం నిలవవని మరోసారి తేలిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. తనపై సైతం సుమారు 90 కేసులు పెట్టారని, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని అక్రమంగా 53 రోజుల పాటు జైలులో నిర్బంధించి వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని విమర్శించారు. "మేము అక్రమ మైనింగ్‌ను ప్రశ్నించినందుకు కేసులు ఎదుర్కొంటే.. వైసీపీ నేతలు అవినీతి కేసుల్లో కోర్టుకు హాజరుకాకుండా డిశ్చార్జి పిటిషన్లతో కాలం వెళ్లదీస్తున్నారని. ప్రజల కోసం పోరాడిన మాపై పెట్టిన అక్రమ కేసులు నేడు కోర్టుల్లో నిలబడలేదని న్యాయం, ధర్మం గెలిచాయని దేవినేని ఉమా పేర్కొన్నారు.

# కేజీబీవీ నూతన భవనం ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ




వినుకొండ (చైతన్యరథం): వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి గ్రామంలో రూ.123 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. అనంతరం జీవీ మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్‌కు బొండా ఉమా పరామర్శ



విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టీఎన్టీయూసీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు పరుచూరి ప్రసాద్‌ను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల పరుచూరి ప్రసాద్ కాలికి శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న బొండా ఉమా శనివారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ వివరాలతో పాటు ప్రస్తుతం అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... పార్టీకి, కార్మికుల సంక్షేమానికి నిరంతరం సేవలందిస్తున్న సీనియర్ నాయకులు పరుచూరి ప్రసాద్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీఎన్టీయూసీ ప్రతినిధులు ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొని పరుచూరి ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

# ప్రశంసా పత్రం, సైకిల్ అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను




మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం నాకు ఎంతో ఆనందంగా, గౌరవంగా అనిపించిందని, అంతేకాకుండా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తున్న టాప్-10 సభ్యుల్లో ఒకరిగా గుర్తించి సైకిల్‌ను అందజేయడం నాకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను కలిగించిందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాం ప్రసాద్ వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలకు, యువ నాయకులు నారా లోకేష్ నాయకత్వానికి అనుగుణంగా పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తూ, ప్రజలకు పార్టీ సిద్ధాంతాలను, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేయడమే నా ప్రధాన లక్ష్యం. నాకు లభించిన ఈ ప్రశంసా పత్రం, సైకిల్ కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు.. పార్టీ పట్ల నా బాధ్యతను మరింత పెంచిన ప్రోత్సాహం. ఈ గౌరవాన్ని అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి, యువ నాయకులు నారా లోకేష్‌కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గుర్తింపు వెనుక నన్ను ప్రోత్సహించిన పార్టీ నాయకులకు, నాతో కలిసి నిరంతరం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. వారి సహకారం, ఆశీస్సులతో మరింత ఉత్సాహంగా పనిచేస్తూ, తెలుగుదేశం పార్టీ జెండా ఎల్లప్పుడూ ప్రజల కోసం ఎగురుతూ ఉండేలా చంద్రబాబు, నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి నా వంతు కృషి నిరంతరం కొనసాగిస్తాను. ఈ గౌరవం నాది మాత్రమే కాదు.. నన్ను నమ్మి నాతో కలిసి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తది. అని బుచ్చిరాం ప్రసాద్ వ్యాఖ్యానించారు.

# 49వ డివిజన్‌లో ఇంటింటికీ తెలుగుదేశం..

## ప్రజల సమస్యలపై నేతల స్పష్టమైన భరోసా

●ప్రజల వద్దకే నాయకత్వం.. సమస్యల పరిష్కారమే టీడీపీ లక్ష్యం



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ 49వ డివిజన్‌లో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంపై పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న, నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ కే.నాగుల్ మీరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ... "తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూర్చుని ప్రజల సమస్యలు తెలుసుకునే పార్టీ కాదు.. ప్రజల గడప వద్దకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకునే పార్టీ. అందుకే 49వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తున్నాం. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నాం. ప్రజలు తమ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తున్నారు. వాటిని కేవలం విని వదిలేయకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించే బాధ్యతను తీసుకుంటాం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మా రాజకీయ బాధ్యత. పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తాం" అని పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్దా వెంకన్న అన్నారు. 49 డివిజన్ జైరామ్ వీధిలో నివాసం ఉంటున్న దివ్యాంగుడు కొప్పురావూరు శ్రీనివాస్‌కు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్దా వెంకన్న రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.

**అనంతరం కే.నాగుల్ మీరా మాట్లాడుతూ...**

"ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మాట్లాడే అవకాశం కలుగుతోంది. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్నాం. ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రజల సమస్యలే మా ఎజెండా.. ప్రజల సంక్షేమమే మా లక్ష్యం. 49వ డివిజన్ ప్రజలకు ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకువస్తే .. పరిష్కారం కోసం మా వంతు కృషి చేస్తాం" అని నాగుల్ మీరా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు మాట్లాడుతూ.. టీడీపీ కార్యకర్తలు ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబానికి కష్టం వస్తే.. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది



పెడన (చైతన్యరథం): టీడీపీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుందని, కేవలం రూ.100 సభ్యత్వ రుసుముతో రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో బంటుమిల్లి మండలం కోర్లపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు బోడవుల నాగేంద్రబాబు, నీలపాల వెంకన్న మృతి చెందారు. వారు టీడీపీ సభ్యత్వం కలిగి ఉండటంతో, వారి కుటుంబాలకు రూ.5 లక్షల ప్రమాద బీమాను శనివారం అందజేశారు. కష్టకాలంలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, మంత్రి నారా లోకేష్‌కి నాగేంద్రబాబు, నీలపాల వెంకన్న కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల సంక్షేమం పట్ల నారా లోకేష్ చూపిస్తున్న శ్రద్ధకు ఈ ప్రమాద బీమా పథకం నిదర్శనం. కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచే ఇలాంటి నాయకత్వంలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.

# ఉయ్యూరు పట్టణ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం



ఉయ్యూరు (చైతన్యరథం): ఉయ్యూరు పట్టణ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వ్యాఖ్యానించారు. శనివారం టీడీపీ మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఆయన ఉయ్యూరు పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ... ఉయ్యూరు పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లభనేని నాని జంపాన పూర్ణచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# నర్రవాడలో 'ఇంటింటికీ తెలుగుదేశం'

## పాల్గొన్న మంత్రులు ఫరూఖ్, వాసంశెట్టి, ఎమ్మెల్యే కాకర్ల



దుత్తలూరు (చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గ పర్యటనలో భాగంగా దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసిన శ్రీ వెంగమాంబ పేరంటాల అమ్మవారిని నెల్లూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరూఖ్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం రామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చెంచల్ బాబు యాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం లభించింది. అనంతరం శ్రీ వెంగమాంబ పేరంటాల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ ఆనందంగా, సుభిక్షంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సవివరంగా వివరించారు. ముఖ్యంగా పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రజలకు మరింత చేరువై, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి అందించాలనే లక్ష్యంతో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# వెలిగొండకు తరలిరండి

## ఎమ్మెల్యే ముత్తుముల పిలుపు

గిద్దలూరు (చైతన్యరథం): ఈ నెల 31వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి భారీగా జన సమీకరణ, నాయకులు కార్యకర్తల సమన్వయం, ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. నియోజకవర్గంలోని గిద్దలూరు, కంబం పట్టణాల పరిశీలకులుగా వచ్చిన నంద్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటుపల్లె హరిబాబు, మాజీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలీల్, సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లంపాడు మద్దిలేటి సమావేశంలో పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమ విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. వెలిగొండ నీటి విడుదల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా కృషి చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు.

# విద్యార్థులను క్రీడల్లోనూ ప్రోత్సహించాలి : ఎమ్మెల్యే సోమిరెడ్డి పిలుపు



సర్వేపల్లి (చైతన్యరథం): అమరావతి ఛాంపియన్ షిప్ క్రీడాపోటీలను రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో నిర్వహించడం సంతోషదాయకమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగి అమరావతి ఛాంపియన్ షిప్ -2026 ముగింపు కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ 1996లో క్రీడాశాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 8 రకాల క్రీడలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఒక్కో నియోజకవర్గానికి 150 కిట్లు అందించామన్నారు. అమరావతిలోనూ ఒలింపిక్స్ నిర్వహించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్టేడియాలు నిర్వహించే సన్నాహాల్లో ఉన్నారన్నారు. చక్కగా చదువుకోకుండా ఆటలు ఎందుకు దండగ అని చాలా మంది తల్లిదండ్రులు కూడా పిల్లలను నిరుత్సాహపరుస్తున్నారు ఇండియా డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ నివేదిక ప్రకారం శారీరక వ్యాయామం లేక చిన్నారుల్లో షుగర్ లెవల్స్ అసాధారణంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఐదుగురు చిన్నారుల్లో ఒకరు షుగర్ ముప్పు ముంగిట్లో ఉన్నారన్నారు. పిల్లలను మైదానాల్లోకి పంపకపోతే రాబోయే రోజుల్లో షుగర్ తో పాటు ఊబకాయం సమస్య పెరిగిపోతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు. చాలా ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో క్రీడామైదానాలు లేకపోవడం చూస్తున్నాం..బిడ్డలు స్కూలు, ట్యూషన్, ఖాళీ దొరికితే ఫోన్, టీవీలకు పరిమితమవుతున్నారు ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలను చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమిచ్చేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. పెద్దలు ప్రోత్సహిస్తే ప్రతి బిడ్డలోనూ ఒక టాలెంట్ ఉంటుందని ఆ ప్రతిభకు పదును పెట్టాలని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన 8 ఏళ్ల చేవూరు భవిష్ రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో క్రీడాప్రతిభ చాటారని గుర్తు చేశారు. ఇటీవల బెల్జియంలో జరిగిన పోటీల్లో రోలర్ స్కేటింగ్ లో 4 బంగారు, 2 రజత పతకాలు గెలుచుకుని ప్రపంచ ఛాంపియన్ గా నిలిచాడన్నారు. యూరప్ దేశాల్లో ఉచితంగా విద్యతో పాటు క్రీడాశిక్షణ పొందే అవకాశాన్ని అందుకున్నాడని అభినందించారు. అమరావతి ఛాంపియన్ షిప్ లో భాగస్వాములైన క్రీడాకారులందరూ .ఒలిపింక్స్ స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.




# ఉత్సాహంగా జెన్ జీ

మాగుంట లేఅవుట్‌లోని ఓవల్ జూనియర్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తో కలిసి ఆయన కుమార్తె కోటంరెడ్డి సాయి వైష్ణవి పాల్గొన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమాధానాలు ఇచ్చారు. యువత ఆలోచనలు, భవిష్యత్తు, విద్య, రాజకీయాలు, సమాజంలో యువత పాత్ర తదితర అంశాలపై విద్యార్థులతో ఆసక్తిగా చర్చించారు. కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది.



# సుందర దర్శిగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలోని మూడు, నాలుగు వార్డుల్లో శనివారం 57 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల మరియు డ్రైన్స్ ని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ కె అర్జున్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ లి కూటమి రెండేళ్ల పాలనలో అభివృద్ధి ఏమిటో ప్రజలు చూస్తున్నారన్నారు. నగర పంచాయతీగా ఉన్న దర్శిని 3 గ్రేడ్ మున్సిపాలిటీగా మార్చుకున్నామన్నారు. దాదాపు 10 కోట్లతో పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. రోడ్లు డ్రైన్లు మౌలిక సదుపాయాలతో పాటు ఇంటింటికీ కొలాయి అందించే లక్ష్యంగా అమృత పథకం ద్వారా త్వరలో దర్శి ప్రజలకు తాగునీటి కష్టాలు తీరనున్నామన్నారు. టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణం శరవేగంగా సాగుతోందని వెల్లడించారు. అన్న క్యాంటీన్ ప్రారంభించామన్నారు. మినీ స్టేడియం, క్రికెట్ స్టేడియం, పార్కును సుందరంగా చేసుకోవడం, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, డిగ్రీ కాలేజీ నిర్మాణం, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. ప్రజలసమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా మన కూటమి పాలన సాగుతుందన్నారు. గత ఐదేళ్లు ఎలాంటి అభివృద్ధి లేదని విధ్వంసం కులమతాల మధ్య చిచ్చు పెట్టడం విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప అభివృద్ధి చూడలేదన్నారు. కూటమి పాలనలో అభివృద్ధి ప్రతి గడపకీ అందించామన్నారు. అదే ధైర్యంతో ప్రతి ఇంటికి వెళ్లగలుగుతున్నామన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఏకపక్షంగా గెలిపించి అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, కౌన్సిలర్ ఇత్తడి, సునీత దినకర్, దర్శి మండలం, టౌన్ టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, చిన్నా, దర్శి టౌన్, మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# కుందుర్పిలో ఇంటింటికీ టీడీపీకి భారీ స్పందన

## పాల్గొన్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అడుగడుగునా విరాళాల ప్రకటన



కళ్యాణదుర్గం (చైతన్యరథం): రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని గాడిన పెడుతూ అన్ని వర్గాలకు అండగా నిలుస్తోందని, ఏ ఇంటికి వెళ్లి అడిగిన రెండేళ్ల పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శనివారం కుందుర్పి మండలం తెనగల్లు గ్రామంలో రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి తెలియజేశారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ తెలుసుకునేందుకు చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, టీడీపీ నాయకులకు మండల టీడీపీ నాయకులు, గ్రామస్థులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. మహర్షి వాల్మీకి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, పార్టీ జెండా ఎగురవేసి అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలను కలసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరుతో అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక వైపు అభివృద్ధి చేస్తూ, ఎక్కడా కూడా సంక్షేమ పథకాలను ఆపకుండా అందిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక మోడల్‌గా నిలిపారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క గ్రామంలో కూడా సీసీ రోడ్లు కూడా వేయలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామంలో ప్రధాన రహదారిని కోటి రూపాయలు వెచ్చించి సీసీ రోడ్డు వేయడం జరిగిందని, కాలనీల్లో కూడా సీసీ రోడ్లు వేస్తామని తెలిపారు..వీరశైవ లింగాయత్‌ల విన్నపం మేరకు యల్లమ్మ ఆలయ అభివృద్ధికి స్వంత నిధులు 50,000 రూపాయలను అందజేశారు. గ్రామంలో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి పైకప్పు నిర్మాణం కోసం తన వంతుగా 1,00,000 రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు..



# టీడీపీలోకి రోళ్ల వైసీపీ నాయకులు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తిప్పేస్వామి

రోళ్ల (చైతన్యరథం): కొడాగార్లగుట్ట, హోట్టేబెట్ట, గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీరామప్ప, చిన్నరంగప్ప, వెంకటరమణ, శశికుమార్, లక్ష్మన్న, రోజమణి తదితరులు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి తిప్పేస్వామి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వీరన్న ప్రశ్న దాసిరెడ్డి రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ భరత్ కిరణ తదితరులు పాల్గొన్నారు.

# కేఎస్ ఆర్టీసీ, స్కూల్ బస్సు ఢీ

## 16 మంది విద్యార్థులకు గాయాలు, పరిమర్శించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర (చైతన్యరథం): మండలం ఆమిదాల గొంది గ్రామంలో కేఎస్ ఆర్టీసీ బస్సు, బుల్లసముద్రం సూర్య విద్య నికేతన్ స్కూల్ బస్సు ఢీకొన్న విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళారు. గాయపడిన 16 మంది విద్యార్థులను ప్రయాణికులను రెండు బస్సు డ్రైవర్లను పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం కొంతమందిని ఇతర ఆసుపత్రికి దగ్గరుండి తరలించారు. బాధితులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గ్రామాల్లో కానీ పట్టణాల్లో కానీ కె ఎస్ ఆర్ టి సి బస్సులు వేగం తగ్గించుకొని డ్రైవర్లు బస్సు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మడకశిర ఆర్డీవో, తాసిల్దార్, ఎంఈఓ ,టిడిపిరాష్ట్ర మైనార్టీ సెల్ డైరెక్టర్ భక్తర్ సాబ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహరాజు, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, కాంట్రాక్టర్ బాబు, మంజునాథ్, నాగభూషణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా వెలుగొండ ప్రారంభోత్సవ ఏర్పాట్లు

## సమీక్షించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు

దోర్నాల (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వెలిగొండ జల ప్రదాత నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి, నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా దోర్నాల మండలం గంటవాని పల్లి గ్రామ వెలిగొండ ఫీడర్ కెనాల్ వద్ద జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తముల అశోక్ రెడ్డి, వినుకొండ శాసన సభ్యుడు జీవి ఆంజనేయులు, గోపాలపురం శాసన సభ్యుడు మద్దిపాటి వెంకట రాజు, యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు, ముఖ్యమంత్రి టూర్ కోఆర్డినేటర్ రఘు, వెలిగొండ ప్రాజెక్ట్ అధికారులు దోర్నాల మండల నాయకులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్, వెలిగొండ ప్రాజెక్ట్ పనులు, ఫీడర్ కెనాల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు. వెలిగొండ జలాలతో యర్రగొండపాలెం నియోజకవర్గ రైతుల చిరకాల స్వప్నం సాకారం కానున్న ఈ చారిత్రాత్మక ఘట్టానికి నియోజకవర్గ ప్రజలు, రైతులు, యువత, మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు.



పలమనేరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

# వెలుగొండకు మద్దతుగా ముస్లింల భారీ ర్యాలీ

గిద్దలూరు (చైతన్యరథం): దశాబ్దాలుగా గిద్దలూరు ప్రాంత ప్రజలు, రైతులు ఎదురుచూస్తున్న వెలుగొండ ప్రాజెక్టు నీటి కలను సాకారం చేస్తూ ఈ నెల 31వ తేదీన ప్రాజెక్టు నుంచి నీటి విడుదల కార్యక్రమం జరగనున్న సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పాములపల్లె గేటు వద్ద ఉన్న నూరాని మసీదు నుంచి రైల్వే స్టేషన్ సమీపంలోని పెద్ద మసీదు వరకు ఈ భారీ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వెలుగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో దశాబ్దాల కల సాకారం అవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు, నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు టౌన్ పరిశీలకులుగా వచ్చిన నంద్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటు పల్లె హరిబాబు, కంబం పరిశీలకులుగా మాజీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు , గిద్దలూరు మండల పరిశీలకులు రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలీల్, సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లంపాడు మద్దిలేటి వీరితో పాటుగా గిద్దలూరు మండల, పట్టణ, ప్రముఖులు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో సంఘీభావ ర్యాలీలో పాల్గొన్నారు.



# మలేషియాలో మంత్రి కొండపల్లితో మీట్ అండ్ గ్రీట్

## ◆ ఏపీ అభివృద్ధిలో ఎన్నారైల భాగస్వామ్యంపై చర్చలు

**కౌలాలంపూర్:** ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన తెలుగు సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడంతో పాటు, మాతృభూమి అభివృద్ధికి ప్రవాసాంధ్రుల సహకారాన్ని అందిపుచ్చుకోవడంలో తెలుగు ఎక్స్‌పాట్స్ అసోసియేషన్ ఆఫ్ మలేషియా(టీఈఏఎం) కీలకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా మలేషియాలో నివసిస్తున్న తెలుగు ప్రవాసుల కోసం టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విదేశీ పర్యటనలో భాగంగా మలేషియాకు వచ్చిన మంత్రికి టీమ్ పతినిధులు, స్థానిక తెలుగు ప్రముఖులు సంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు. తమ మధ్య రాష్ట్ర మంత్రిని కలుసుకోవడం మలేషియా తెలుగు సమాజానికి ప్రత్యేక ఆనందాన్ని కలిగించింది.



**ఏపీ-ప్రవాసాంధ్రుల మధ్య బంధం మరింత బలోపేతం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విదేశాల్లో స్థిరపడిన ప్రవాసాంధ్రుల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. మలేషియాలోని వివిధ రంగాలకు చెందిన తెలుగు వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారితో మంత్రి నేరుగా మాట్లాడారు. ఏపీ పునర్నిర్మాణంలో ఎన్నారైల మేధోసంపత్తి, పెట్టుబడులు, నైపుణ్యాలను ఎలా వినియోగించుకోవచ్చనే అంశంపై చర్చ జరిగింది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ప్రవాసాంధ్రులను మరింత చురుకైన భాగస్వాములుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపైనా అభిప్రాయాలను పంచుకున్నారు.

**ఎంఎస్‌ఎంఈ పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై వివరణ**

ప్రవాస తెలుగు సమాజ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఐటీ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సింగిల్ విండో అనుమతులు, పెట్టుబడి అవకాశాలను మంత్రి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రవాసాంధ్రులకు ఉన్న అవకాశాలను ఆయన వివరంగా తెలియజేశారు. అదే సమయంలో సెర్ప్ ద్వారా మహిళా సంఘాల సాధికారతను పెంచేందుకు చేపడుతున్న కార్యక్రమాలను కూడా వివరించారు. మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రవాసాంధ్రులు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ఎలా భాగస్వాములు కావచ్చనే అంశంపై చర్చ జరిగింది.



**ప్రవాసాంధ్రులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా**

ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచిన అంశం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వ్యవహరించిన తీరు. కేవలం ప్రసంగానికి పరిమితం కాకుండా కార్యక్రమానికి వచ్చిన ప్రతిఒక్కరితో ఆయన నేరుగా మాట్లాడారు. మలేషియా తెలుగు ప్రవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు, వారి అభిప్రాయాలు, మాతృభూమి అభివృద్ధిపై వారికి ఉన్న వినూత్న ఆలోచనలను మంత్రి ఓపికగా తెలుసుకున్నారు. విదేశాల్లో నివసిస్తున్న తెలుగు వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఎన్ఆర్ఐ సాధికారత శాఖ ద్వారా ప్రవాసుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**మంత్రికి ఘన సత్కారం**

కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు టీమ్ ప్రతినిధులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. టీమ్ డిప్యూటీ ప్రెసిడెంట్ కంచర్ల ఆనంద్, టీమ్ కోర్ కమిటీ సభ్యులు లక్ష్మీకాంత్, ఇంద్రనీల్, చందు, శైలేంద్ర, ప్రత్యూష, మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మా ప్రెసిడెంట్ శ్రీరామ్, శారద, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 26న ట్రాయ్ తెలుగు సంఘం 20వ వార్షికోత్సవం

**అమెరికా:** మిచిగన్ రాష్ట్రంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రాయ్ తెలుగు అసోసియేషన్ 20వ వార్షికోత్సవ వేడుకలను సెప్టెంబర్ 26న ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు బ్లూమ్‌ఫీల్డ్ హిల్స్‌లో నిర్వహించనుంది. 2006లో ప్రారంభమైన ఈ సంస్థ రెండు దశాబ్దాలుగా తెలుగు సమాజాన్ని ఒకే వేదిక పైకి తీసుకువస్తూ సభ్యులు, దాతల సహకారంతో కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకుసాగుతోంది. ఈ వేడుకల్లో భాగంగా శ్రీనివాస కల్యాణం, సాంస్కృతిక కార్యక్రమాలు, ధ్యాన కార్యక్రమాలు, వివాహ పరిచయ కార్యక్రమాలు, యువ, ఆర్థిక అంశాలపై సెమినార్లు, తెలుగు పాటల పోటీ, ఒక నిమిషం రీల్/షార్ట్ వీడియో పోటీలను నిర్వహిస్తున్నారు. పాటల పోటీలో 16 ఏళ్ల లోపు పిల్లలకు, 16 ఏళ్లు పైబడిన వారికి ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. పోటీల ద్వారా వచ్చే ఆదాయాన్ని భారతదేశంలోని అవసరాల్లో ఉన్న మహిళలకు సహాయం చేసే హ్యాండ్ సంస్థకు అందించనున్నట్లు సంస్థ పేర్కొంది. ట్రాయ్ తెలుగు సంఘం కేవలం సభ్యుల చేత నిర్వహించబడే ప్రవాస తెలుగు సంస్థగా గుర్తింపు పొందింది. సభ్యులు, వాలంటీర్లు, దాతల సహకా రంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 20వ వార్షికోత్సవ వేడుకలకు సెయింట్ మార్టినస్ యూనివర్శిటీ, స్మైల్ సెంటర్స్ గ్రాండ్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నాయి. వేడుకల ప్రాంగణంలో వివిధ రకాల స్టాళ్లను ఏర్పాటు చేయడంతో పాటు తెలుగు కుటుంబాలు, యువత, పిల్లలను ఆకట్టుకునేలా పలు కార్యక్రమాలను రూపొందించారు. అతిథులకు ప్రవేశం ఉచితం. ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు సంస్థ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.




# కృష్ణ చైతన్యంతోనే ప్రపంచ శాంతి స్థాపన

## ❑ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ❑ న్యూయార్క్ ఇస్కాన్ ఆలయం సందర్శన

**న్యూయార్క్:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా అమెరికా పర్యటనలో ఉన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ న్యూయార్క్‌లోని ప్రఖ్యాత ఇస్కాన్ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన..నిరాశ్రయులకు స్వయంగా ఆహారాన్ని అందిస్తూ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి మోహన్ భగవత్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో పెరుగుతున్న విభేదాలు, ఘర్షణలను రూపుమాపి అందరినీ ఏకం చేసే అద్భుత శక్తి ఒక్క కృష్ణ చైతన్యానికే ఉందని ఉద్ఘాటించారు. మనుషుల మధ్య ఎన్ని తేడాలు ఉన్నా.. అంతిమంగా అంతా కృష్ణమయమనే భావన ప్రతిఒక్కరి హృదయంలో నిండినప్పుడే ప్రపంచం స్వర్గధామంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. అమెరికా, కెనడా, బ్రిటన్ దేశాల పర్యటనలో భాగంగా న్యూయార్క్ చేరుకున్న మోహన్ భగవత్ మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో జరగనున్న 'యూనివర్సల్ వన్‌నెస్ సెలబ్రేషన్' వేడుకలలో ప్రవాస భారతీయులను



ఉద్దేశించి ప్రసంగించనున్నారు. బహుళ సంస్కృతులు, భిన్న మతాల కలయికగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ అఖిల భారత ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్ తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంపై కొందరు నిరసనలు తెలుపుతున్నప్పటికీ వసుధైక కుటుంబకం అనే భారతీయ సనాతన సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే తమ ముఖ్య ఉద్దేశమని ఈ వేడుకకు హాజరవుతున్న ఆధ్యాత్మిక గురువు ఆచార్య మహామండలేశ్వర్ శ్రీ స్వామి అవధేశానంద గిరిజీ మహారాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం నేపథ్యంలో హిందూ అమెరికన్ ఫౌండేషన్ భద్రతాపరమైన సూచనలు జారీ చేసింది.

# న్యూయార్క్ మేయర్‌కు అమెరికన్ గాయని చురకలు

## - యూనివర్సల్ వన్‌నెస్ కార్యక్రమాన్ని వ్యతిరేకించడంపై ఆగ్రహం

**న్యూయార్క్:** అమెరికాలోని ప్రతిష్టాత్మక మాడిసన్ స్క్వేర్ గార్డెన్ (ఎంఎస్‌జీ) వేదికగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ పాల్గొననున్న 'యూనివర్సల్ వన్‌నెస్' కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్న వారిపై అమెరికన్ గాయని, నటి మేరీ మిల్బెన్ తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్న న్యూయార్క్ నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీని ఆమె తప్పుపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీపై ఉన్న కక్షతోనే భగవత్ ప్రత్యర్థులు ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్నారని ఈ ఆఫ్రికన్-అమెరికన్ సింగర్ విమర్శించారు. మిల్బెన్ తన సోషల్ మీడియా



వేదికగా మాట్లాడుతూ మమ్దానీ, సోషలిస్ట్ పిచ్చివాళ్లందరూ ప్రధాని నరేంద్ర మోదీని, బీజేపీని వ్యతిరేకిస్తున్నందుకే మోహన్ భగవత్ పాల్గొనే కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యతిరేకత వెనుక ఉన్న వారి రాజకీయ భావజాలాన్ని తప్పుపడుతూ వామపక్ష భావజాలం అనుసరించే వారికి పెట్టుబడి దారీ విధానం అర్థం కాదని తెలిపారు. మాడిసన్ స్క్వేర్ గార్డెన్ సోషలిస్ట్ వాదనలకు తలవంచదని, కేవలం పెట్టుబడిదారీ విధానానికే లొంగుతుందని అన్నారు. మీరు కూడా పెట్టుబడిదారులుగా మారి తగినంత డబ్బు సమీకరించి మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌ను అద్దెకు తీసుకుని మోదీ వ్యతిరేక భావాలతో సొంతంగా ఒక ర్యాలీ నిర్వహించుకోండి అంటూ న్యూయార్క్ మేయర్‌కు, సోషలిస్టుల బృందానికి చురకలంటించారు. మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వేదికగా జరిగే కార్యక్రమానికి 'సార్వత్రిక ఏకత్వ వేడుక' అని పేరు పెట్టడం తనకు నచ్చిందని తెలిపారు. ఈ వేదికపై భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై అర్థవంతమైన చర్చ జరుగుతుందని ఆశిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. 2023లో వాషింగ్టన్ రొనాల్డ్ రీగన్ భవనంలో మోదీ ప్రసంగానికి ముందు భారత జాతీయగీతాన్ని ఆలపించిన మిల్బెన్.. 'జన గణ మన', 'ఓం జై జగదీషే హరే' వంటి గీతాలతో భారత్‌లో ఆదరణ పొందారు.

# నేపాల్ వరదల్లో ఇన్ఫోసిస్ అధికారి గల్లంతు

## ఆచూకీ కోసం సంబంధిత అధికారులతో తీవ్రస్థాయిలో గాలింపు




నేపాల్‌లో బీభత్సం సృష్టించిన ఆకస్మిక వరదల్లో ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈఓ లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ గల్లంతయింది. ఆయన వ్యక్తిగత పర్యటన నిమిత్తం నేపాల్‌కు వెళ్లినట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది. ప్రస్తుతం ఆయనతో సంబంధాలు తెగిపోయాయని, ఆచూకీ కోసం సంబంధిత అధికారులతో కలిసి గాలిస్తున్నామని తెలిపింది. గోపిశెట్టి కుటుంబ సభ్యులతో సంస్థ సంప్రదింపులు జరుపుతూ, వారికి అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. కాగా, నేపాల్–చైనా సరిహద్దు ప్రాంతంలో ఈ నెల 26న సంభవించిన జల ప్రళయంలో పలు రహదారులు, వంతెనలు, భవనాలు కొట్టుకుపోయాయి. ముఖ్యంగా నేపాల్‌లోని రసువా జిల్లా, చైనాలోని టిబెట్ ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లింది. సహాయక చర్యలకు ప్రతికూల వాతావరణం, దెబ్బతిన్న రవాణా, సమాచార వ్యవస్థలు సవాలుగా మారాయి. ఈ విపత్తు కారణంగా వందలాది మంది భారతీయుల ఆచూకీ గల్లంతైనట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. సుమారు 320 మంది భారతీయులు ఇంకా అందుబాటులోకి రాలేదని వెల్లడించింది. అటు చైనాలో సుమారు 400 మంది భారతీయులు చిక్కుకున్నప్పటికీ సురక్షితంగా ఉన్నారని వెల్లడించింది. ఆయా కుటుంబ సభ్యులు వారితో కాంటాక్ట్‌లో ఉన్నారని తెలిపింది. చైనా వైపు చిక్కుకున్న వారిలో కొంతమంది ఇప్పటికే నేపాల్‌కు చేరుకున్నారు. తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులు కూడా సురక్షితంగా ఢిల్లీ చేరుకున్నారు. నేపాల్‌లో సహాయక చర్యలు కొనసాగుతుండగా, గల్లంతైన భారతీయుల ఆచూకీ కోసం భారత దౌత్య అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గోపిశెట్టి ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్‌కు నాయకత్వం వహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యూహరచన, సాంకేతికత, కార్యకలాపాలు, డిజిటల్ పరివర్తనలో సలహాదారుడిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇన్ఫోసిస్‌లో గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్‌గా, యాక్సెంచర్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.



# మమతా బెనర్జీపై కేసు నమోదు

## కోల్‌కతా హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని అభియోగం

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేసు నమోదైంది. తృణమూల్ ఛాత్ర పరిషత్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కోల్‌కతా హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారంటూ కోల్‌కోతా పోలీసులు శనివారం సుమోటాగా మమతా బెనర్జీపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. హేస్టింగ్స్ పోలీస్ స్టేషన్‌లో మమతతో పాటు తృణమూల్ ఛాత్ర పరిషత్ కార్యక్రమ నిర్వాహకులపై కూడా కేసు నమోదు చేశారు. పోలీసులు చెబుతున్న దాని ప్రకారం.. సెంట్రల్ కోల్‌కతాలోని ఃక్యాథెడ్రల్ రోడ్ఃలో కేవలం ఒక వైపు మాత్రమే సభ నిర్వహించుకోవాలని, రెండో వైపు వాహనాల రాకపోకల కోసం ఖాళీగా ఉంచాలని హైకోర్టు ఆదేశించింది. కానీ, టీఎంసీ కార్యకర్తలు రోడ్డు మొత్తాన్ని ఆక్రమించడంతో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నిర్వాహకులు కోర్టు నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ సేపు ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. సభలో పాల్గొన్న మద్దతుదారులు పోలీసు బారికేడ్లను నెట్టివేస్తూ, భద్రతా సిబ్బందితో ఘర్షణకు దిగారు. దీనిపై ఓ పోలీస్ అధికారి మాట్లాడుతూ.. 'కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారనే కారణంతో మమతా బెనర్జీతో పాటు కార్యక్రమ నిర్వాహకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశాము. దర్యాప్తులో భాగంగా అందరినీ విచారిస్తామని అన్నారు.

# సెంట్రల్ జైలు ఆకస్మిక తనిఖీ

## పలు రకాల ప్రశ్నలతో అధికారులను ఉక్కిరిబిక్కిరి చేసిన తమిళనాడు సీఎం



తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ చెన్నై సమీపంలోని పుఝల్ సెంట్రల్ జైలులో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జైలు సదుపాయాలు, ఖైదీలకు అందుతున్న వైద్యం, ఆహారం, విద్య, వృత్తి శిక్షణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి అవసరాలు, సమస్యలను కూడా తెలుసుకున్నారు. పుఝల్ సెంట్రల్ ప్రిజన్–1లోని పలు విభాగాలను సీఎం విజయ్ పరిశీలించారు. క్వారంటైన్ ప్రాంతం, సందర్శకుల హాల్, జైలు ఆసుపత్రి, డ్రగ్ డీ–అడిక్షన్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్, మహాత్మా గాంధీ కమ్యూనిటీ కాలేజీ తరగతి గదులు, లైబ్రరీ, అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు. హై–సెక్యూరిటీ బ్లాక్, ఉరిశిక్ష అమలు చేసే ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఖైదీలతో సీఎం విజయ్ నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న సదుపాయాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు కేవలం శిక్ష విధించడం కాకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, వృత్తి శిక్షణ ద్వారా పునరావాసానికి అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. జైలులో పుస్తకాల లభ్యతను కూడా పెంచాలని సీఎం సూచించారు. చదువు, నైపుణ్య శిక్షణ, ఖైదీల ఆసక్తులకు అనుగుణంగా వివిధ కార్యకలాపాలను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పుఝల్ జైలులోని వృత్తి శిక్షణ కేంద్రాన్ని కూడా విజయ్ పరిశీలించారు. ఖైదీలు తయారు చేసిన ఇనుప ర్యాకులు, పేపర్ కవర్లు, ఆఫీస్ ఫైల్ బోర్డులతో పాటు హ్యాండ్లూమ్, టైలరింగ్ విభాగాల్లో తయారవుతున్న వస్తువులను పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం నాణ్యతను కూడా తనిఖీ చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గతంలో ప్రభుత్వ చిన్నారుల ఆసుపత్రిని, అనంతరం దళిత విద్యార్థుల ప్రభుత్వ హాస్టల్‌ను కూడా ఆయన ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

# ఐదోసారి భగ్గుమన్న సీఎన్‌జీ ధరలు

దేశ రాజధాని ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లో సీఎన్‌జీ ధరలు మరోసారి పెరిగాయి. శనివారం ఉదయం నుంచి కిలో సీఎన్‌జీపై రూ.3.89 చొప్పున పెంచుతున్నట్లు నగర గ్యాస్ పంపిణీ సంస్థ ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ ప్రకటించింది. దీంతో ఢిల్లీలో ప్రస్తుతం కిలో సీఎన్‌జీ ధర రూ.86.98కి చేరుకుంది. అలాగే, నోయిడాలో రూ.95.59, ఘాజియాబాద్‌లో రూ.95.59, గురుగ్రామ్‌లో రూ.92.01, మీరట్‌లో రూ.95.47, ముజఫర్‌నగర్‌లో రూ.95.47, షామ్లీలో రూ.95.47కు ధరలు చేరుకున్నాయి. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు పెరగడం, అంతర్జాతీయ మార్కెట్లో ఎల్ఎన్‌జీ ధరలు భారీగా పెరగడం తాజా ధరల పెంపునకు ప్రధాన కారణమని ఐజీఎల్ వెల్లడించింది. మే 15 నుంచి ఇప్పటివరకు నాలుగు విడతల్లో ధరలు పెరిగాయి. తాజా పెంపుతో ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో వేలాది మంది సీఎన్‌జీ వాహనదారులపై అదనపు భారం పడనుంది. సీఎన్‌జీతో నడిచే ప్రైవేటు కార్లు, ట్యాక్సీలు, ఆటోలు, వాణిజ్య వాహనాల నిర్వహణ వ్యయం పెరగనుంది. దీంతో ఈ భారం చివరికి ప్రయాణికులపై పడనుంది. అంతర్జాతీయంగా ఎల్ఎన్‌జీ ధరలు సంక్షోభానికి ముందు స్థాయితో పోలిస్తే దాదాపు రెట్టింపయ్యాయని ఐజీఎల్ తెలిపింది. సీఎన్‌జీ సరఫరాకు అవసరమైన సహజ వాయువులో గణనీయమైన భాగాన్ని దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీ ద్వారానే సమకూర్చుకుంటున్నామని పేర్కొంది. హోర్ముజ్ జలసంధి మీదుగా ఎల్ఎన్‌జీ కార్గో రవాణాకు అంతరాయం ఏర్పడటంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయని వివరించింది.



# కోపమంతా ఎమ్మెల్యేల పైనే

## పంజాబ్, ఉత్తరాఖండ్ కన్నా ఉత్తర ప్రదేశ్‌లోనే ఎక్కువ, తాజా సర్వేలోజనాభిప్రాయం

*2027 అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఓటర్ల అభిప్రాయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. మూడు రాష్ట్రాల్లోనూ ప్రజలు తమ ముఖ్యమంత్రుల కంటే ఎమ్మెల్యేల పనితీరుపైనే ఎక్కువ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తాజా సర్వేలు వెల్లడించాయి. 'హోట్ వైబ్' నిర్వహించిన సర్వేలో మూడు రాష్ట్రాల్లోని 6,000 మందికి పైగా ఓటర్లను ఆగస్టు 25 వరకు ప్రశ్నించారు. దీనితో పాటు ఇండియా–సీ ఓటర్ సర్వేలో జూలై 1 నుంచి ఆగస్టు 25 మధ్య 25,184 మంది అభిప్రాయాలను సేకరించారు. పంజాబ్, ఉత్తరాఖండ్‌తో పోల్చుకుంటే ఉత్తరప్రదేశ్‌లోనే ఎమ్మెల్యేలపై అసంతృప్తి అత్యధికంగా కనిపించింది. 49 శాతం మంది తమ ప్రస్తుత ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తిగా ఉన్నట్లు చెప్పారు. కేవలం 27.9 శాతం మంది మాత్రమే ఎమ్మెల్యేల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై అభిప్రాయం కొంత మెరుగ్గా ఉంది. 41.8 శాతం మంది ప్రభుత్వ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేయగా, 38.4 శాతం మంది అసంతృప్తి తెలిపారు. యూపీలో ప్రధాన ఎన్నికల సమస్యగా నిరుద్యోగం 23.1 శాతంతో మొదటి స్థానంలో నిలిచింది. రైతుల సమస్యలు 14.1 శాతం, విద్య–వైద్యం 13.7 శాతం, ద్రవ్యోల్బణం 12.2 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. సర్వే ప్రకారం.. బీజేపీ నేతృత్వంలోని కూటమి 41.8 శాతంతో స్వల్ప ఆధిక్యంలో ఉండగా, సమాజ్‌వాదీ పార్టీ కూటమికి 38.7 శాతం మద్దతు ఉంది. ఉత్తరాఖండ్‌లో సీఎం పుష్కర్ సింగ్ ధామి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై 39.1 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేయగా, 38.1 శాతం మంది అసంతృప్తిగా ఉన్నారు. ఎమ్మెల్యేల విషయంలో పరిస్థితి మరింత ప్రతికూలంగా ఉంది. 48 శాతం మంది ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేయగా, కేవలం 27.1 శాతం మంది సంతృప్తి తెలిపారు. పంజాబ్‌లోనూ ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఎక్కువగానే ఉంది. 45.3 శాతం మంది తమ ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేయగా, 32.2 శాతం మంది మాత్రమే సంతృప్తి తెలిపారు. అయితే సీఎం భగవంత్ మాన్ నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వంపై 40 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. 35.4 శాతం మంది అసంతృప్తి తెలిపారు.*

# మధ్య ఆసియాపై దృష్టి సారించిన భారత్

**వ్యూహాత్మక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనకు శ్రీకారం**



మధ్య ఆసియాలో భారత్ వ్యూహాత్మక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల పర్యటనకు శనివారం శ్రీకారం చుట్టారు. వచ్చేనెల 20వ తేదీ వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్‌లలో ఆయన పర్యటించనున్నారు. తొలుత తాష్కెంట్ చేరుకోనున్న మోదీ, ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్‌తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. అనంతరం బిష్కెక్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) 26వ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. మోదీ ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించడమిది నాలుగోసారి. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగనున్నాయి. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ అనుసంధానం, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలపై ఇరుదేశాల నేతలు సమీక్షించనున్నారు. భారత్ 'వికసిత్ భారత్ 2047', ఉజ్బెకిస్థాన్ 'ఉజ్బెకిస్థాన్-2030' అభివృద్ధి లక్ష్యాల మధ్య సహకారానికి ఉన్న అవకాశాలపైనా చర్చించనున్నారు. కాగా.. మధ్య ఆసియాలో భారత్‌కు ఉజ్బెకిస్థాన్ కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. వాణిజ్యం, ఇంధనం, ఆరోగ్యం, ఔషధాలు, వ్యవసాయం, రసాయనాలు, యంత్ర పరికరాలు తదితర రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్టు ఆ దేశ అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా తాష్కెంట్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్మారకాన్ని, మహాత్మా గాంధీ కేంద్రాన్ని మోదీ సందర్శించనున్నారు. ఆ తర్వాత కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌కు వెళ్లనున్నారు. సోమవారం, మంగవళవారం జరిగే ఎస్‌సీఓ సదస్సులో ఆయన ప్రసంగించనున్నారు. భద్రత, అనుసంధానం, అవకాశాలు అనే మూడు అంశాలను భారత్ కీలకంగా ప్రస్తావించనున్నారు. ఈ ఏడాది 25వ వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంటున్న ఎస్‌సీఓలో.. భారత్ 2017 నుంచి పూర్తి సభ్యదేశంగా కొనసాగుతోంది. ఈ సదస్సు సందర్భంగా పలు దేశాధ్యక్షులతో ద్వైపాక్షిక భేటీలూ జరిగే అవకాశముంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ సమావేశం కూడా ఖరారైనట్లు సమాచారం.



# ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద ఆయిల్ డీల్

**వెనెజువెలాతో ఒప్పందం కుదిరిందన్న అమెరికా చీఫ్ ట్రంప్**

వెనెజువెలాతో ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద చమురు ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా వెనెజువెలాలోని 65 బిలియన్ బ్యారెళ్లకు పైగా నిర్ధారిత చమురు నిల్వలపై అమెరికాకు మెజారిటీ నియంత్రణ లభించనుందని ట్రంప్ తెలిపారు. ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్' ద్వారా ఈ ఒప్పందాన్ని ప్రకటించారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెజ్ ఈ ఒప్పందం కోసం పనిచేశారని ట్రంప్ పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంతో భాగస్వామ్యం ద్వారా ఈ ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు నిల్వలు రెట్టింపు కంటే ఎక్కువగా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అమెరికా పన్ను చెల్లింపుదారులపై ఎలాంటి భారం లేకుండానే ఈ ఒప్పందం జరిగిందని ట్రంప్ చెప్పారు. ఈ ఒప్పందంలో ఏయే చమురు క్షేత్రాలు ఉన్నాయి, అమెరికా నియంత్రణ ఏ రూపంలో ఉంటుంది, ఏ ప్రైవేట్ కంపెనీలు ఇందులో భాగస్వాములు అనే వివరాలను అమెరికా ప్రభుత్వం ఇంకా పూర్తిగా వెల్లడించలేదు. ప్రపంచంలోనే అత్యధిక ముడి చమురు నిల్వలు కలిగిన దేశాల్లో వెనెజువెలా అగ్రస్థానంలో ఉంది. అక్కడ సుమారు 303 బిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. ఇది ప్రపంచ మొత్తం చమురు నిల్వల్లో దాదాపు 17 శాతం. అయితే భారీ నిల్వలు ఉన్నప్పటికీ వెనెజువెలా చమురు ఉత్పత్తి సామర్థ్యం చాలా తక్కువగా ఉంది. ఆ సామర్థ్యాన్ని అమెరికా గణనీయంగా పెంచనుంది.

## హెచ్-1బీ విదేశీ నిపుణులపై పగబట్టిన ట్రంప్ ప్రభుత్వం

అమెరికాలో హెచ్-1బీ వీసాలపై పనిచేస్తున్న విదేశీ నిపుణులకు ట్రంప్ ప్రభుత్వం మరో షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. హెచ్-1బీ వీసాదారులకు ప్రస్తుతం ఉన్న 60 రోజుల గ్రేస్ పీరియడ్‌ను తొలగించే ప్రతిపాదనపై వైట్‌హౌస్ సమీక్ష పూర్తయింది. విదేశీ ఉద్యోగులు, ఉద్యోగం కోల్పోయిన తర్వాత అమెరికాలో ఉండి కొత్త ఉద్యోగం వెతుక్కోవడానికి ఇప్పటివరకు 60 రోజుల గ్రేస్ పీరియడ్ ఉంది. ఆ గ్రేస్ పీరియడ్‌ను తొలగించేందుకు ట్రంప్ సర్కారు పావులు కదుపుతోంది.

# ప్రాణం కోసం పసివాడి సాహసం

**నేపాల్లో అగమ్య గోచరంగా వేలాది ప్రాణాలు, ఒళ్లు గగుర్పొడిచే సన్నివేశాలు**



నేపాల్‌లో రెండు రోజుల క్రితం సంభవించిన ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి. పదుల సంఖ్యలో గ్రామాలు తుడిచి పెట్టుకుని పోయాయి. వందలాది మంది జల సమాధి కాగా.. అనేక మందికి గల్లంతయ్యారు. ఈ విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో అనేక హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. తాజాగా ప్రాణాలను కాపాడుకునేందుకు ఓ బాలుడు చేసిన సాహసం అందరి మనసులను కదిలించింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నేపాల్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంకా నదులు ఉప్పొంగుతూ ప్రవహిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే వరద నీరు ఇళ్లను చుట్టుముట్టాయి. దీంతో ఆ ఇళ్లలో ఉన్న వారు బయటకు రాలేక.. తమను కాపాడే వారు వస్తారని ఎదురు చూస్తున్నారు. అలానే ఒక బాలుడు కూడా వరదల కారణంగా ఇంటి పైకప్పుపై చిక్కుకుపోయాడు. చుట్టూ వేగంగా ప్రవహిస్తున్న వరద నీటి ప్రవాహం కారణంగా కిందకు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో ఆ బాలుడు భయాందోళనకు గురయ్యాడు. సరిగ్గా అదే సమయంలో అటుగా వచ్చిన రెస్క్యూ హెలికాప్టర్‌ను బాలుడు గమనించాడు. వెంటనే అప్రమత్తమైన ఆ చిన్నారి తన వద్ద ఉన్న టీ షర్ట్‌ను తీసి గాల్లోకి ఊపాడు. ఆ బాలుడిని గుర్తించిన నేపాల్ సైనిక దళానికి చెందిన హెలికాప్టర్ ఆ ఇల్లు ఉన్న ప్రాంతానికి చేరుకుని పైకప్పునకు సమీపంలో గాల్లోనే నిలిచింది. హెలికాప్టర్ మరింత దగ్గరకు రాగానే, బాలుడు ఎంతో ధైర్యంతో దాని అడుగు భాగాన్ని గట్టిగా పట్టుకున్నాడు. అదే సమయంలో హెలికాప్టర్‌లో ఉన్న సైనికుడు తన చేయి అందించి రక్షించడంతో బాలుడు క్షేమంగా బయటపడ్డాడు. నేపాల్‌లో వరద బాధితుల రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా సైన్యం చేపట్టిన ఈ సాహసోపేత చర్యకు సంబంధించిన వీడియో నెటిజన్లను మనసును కదలించింది.

# ఉక్రెయిన్‌లో రష్యా డ్రోన్ దాడి



**27 మంది దుర్మరణం**

ఉక్రెయిన్ రాజధాని కీవ్ శివారులో రష్యా డ్రోన్ దాడి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. బుచా జిల్లాలోని ఓ గిడ్డంగిపై జరిగిన దాడిలో భారీగా మంటలు చెలరేగడంతో పాటు పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 27 మంది మృతి చెందారు. దాదాపు 42 మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. దాడి ప్రాంతం నుంచి వందలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రాంతీయ గవర్నర్ టిమూర్ తకాచెంకో శనివారం టెలిగ్రామ్ ద్వారా ఈ వివరాలను వెల్లడించారు. దాడి జరిగిన ప్రాంతం నుంచి 380 మందికి పైగా ప్రజలను తరలిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 200 మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నారని.. వారిలో చిన్నారులు కూడా ఉన్నారని చెప్పారు.

**భారీగా పేలుళ్లు.. ఎగసిపడిన మంటలు**

బుచా జిల్లాలోని మైలా గ్రామంలో శుక్రవారం రాత్రి 8 గంటల తర్వాత ఈ దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. డ్రోన్ దాడి అనంతరం గిడ్డంగిలో మంటలు చెలరేగాయని.. అవి పేలుళ్లతో మరింత తీవ్రంగా మారాయని గవర్నర్ పేర్కొన్నారు. దాడి అనంతరం గిడ్డంగిలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడం చట్టబద్ధమేనా? అందుకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై ఉక్రెయిన్ ప్రాసిక్యూటర్ కార్యాలయం దర్యాప్తు ప్రారంభించింది. పేలుడు పదార్థాలు, ఇతర ప్రమాదకర సామగ్రిని అక్కడ నిల్వ చేసేందుకు సంస్థకు అవసరమైన అనుమతులు, ప్రభుత్వ ఆమోదాలు ఉన్నాయా అనే విషయాన్ని కూడా పరిశీలించనున్నట్లు అధికారులు తెలిపారు.

**ఆ తప్పులే మళ్ళీ..**

గత జులైలో కీవ్ సమీపంలోని విష్నేవ్‌లోని ఓ ఆయుధాల గిడ్డంగిపై జరిగిన ఘోర దాడిని ఉక్రెయిన్ ప్రధాని సెర్గీ కొరెట్స్కీ గుర్తుచేశారు. ఆ ఘటనలో ప్రభుత్వ రంగ సంస్థ భద్రతా నిబంధనలు పాటించలేదని దర్యాప్తులో తేలినట్లు తెలిపారు. 'యుద్ధం ప్రారంభమై ఏళ్లు గడుస్తున్నా.. మళ్లీ చేసిన తప్పులు చేయడం నేరపూరిత నిర్లక్ష్యమే. బాధ్యులెవరైనా సరే కఠినంగా శిక్షించాలి. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలి' అని ఆయన పేర్కొన్నారు.

# ‘గ్రాండ్ చెస్ టూర్’ విజేత.. ప్రజ్ఞానంద

**ఉత్కంఠ ఫైనల్లో కరువానాపై గెలుపు**

**ఈ టైటిల్ నెగ్గిన భారత ఆటగాడిగా రికార్డు**

సెయింట్ లూయిస్ (యూఎస్ఏ): సంచలన ప్రదర్శనతో అంతర్జాతీయ చదరంగంలో అదరగొడుతున్న భారత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద ఖాతాలో మరో అరుదైన విజయం. ఈ తమిళనాడు స్టార్ ప్రతిష్టాత్మక గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్‌లో చాంపియన్‌గా నిలిచాడు. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన తుదిపోరులో ప్రజ్ఞానంద 15–13తో అమెరికా గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాను ఓడించాడు. తద్వారా ఈ మెగా టోర్నీలో విజేతగా నిలిచిన తొలి భారత ప్లేయర్‌గా 21 ఏళ్ల ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. ట్రోఫీతో పాటు రూ. 1.91 కోట్ల ప్రైజ్‌మనీని ప్రజ్ఞ అందుకున్నాడు. ఈ గెలుపుతో ప్రజ్ఞ.. వచ్చే ఏడాది గ్రాండ్ చెస్ టూర్ టోర్నీకి నేరుగా అర్హత సాధించాడు. ఇక.. మూడోస్థానం పోరులో అమెరికాకు చెందిన మరో గ్రాండ్‌మాస్టర్ వెస్లీ సో 18–12తో విన్సెంట్ కీమర్ (జర్మనీ)పై గెలిచి పోడియం ఫినిష్ చేశాడు.

**అద్భుతంగా పుంజుకుని...**

ఆఖరి రోజు కరువానాతో పోరు ప్రారంభానికి ముందు 3–9తో వెనుకంజలో నిలిచిన ప్రజ్ఞానంద.. అనూహ్యంగా పుంజుకొని టైటిల్ నెగ్గడం విశేషం. చివరి రోజు మొత్తంగా రెండు ర్యాపిడ్ గేమ్స్ (ఒక్కో విజయానికి 4 పాయింట్లు), నాలుగు బ్లిట్జ్ గేమ్స్ (ఒక్కో గెలుపునకు 2 పాయింట్లు)లో ఇద్దరూ తలపడగా.. మొదట రెండు ర్యాపిడ్ గేమ్‌లను నెగ్గిన ప్రజ్ఞ 11–9తో ఫాబియానోపై రెండు పాయింట్ల ఆధిక్యం సాధించాడు. అనంతరం బ్లిట్జ్ పోరులో తొలి గేమ్ డ్రాగా ముగియగా, రెండో గేమ్‌లో ప్రజ్ఞ ఓడడంతో 12–12తో స్కోర్లు సమమయ్యాయి. ఈ దశలో ఉత్కంఠ తారస్థాయికి చేరిన వేళ.. మూడో గేమ్‌ను సొంతం చేసుకొని ప్రజ్ఞ 14–12తో ఆధిక్యంలోకెళ్లాడు. ఇక, టైటిల్ నెగ్గాలంటే కనీసం డ్రా చేసుకోవాల్సిన ఆఖరిదైన నాలుగో బ్లిట్జ్ గేమ్‌ను ప్రజ్ఞ డ్రాగా ముగించి ట్రోఫీ దక్కించుకున్నాడు. మొత్తంగా రెండు ర్యాపిడ్ గేములలో రెంటినీ నెగ్గిన ప్రజ్ఞ.. నాలుగు బ్లిట్జ్ గేముల్లో ఓ గెలుపు, ఒక ఓటమి, రెండు డ్రాలు అందుకున్నాడు.

**లోపాలను సవరించుకుని..**

ఈ ఏడాది ఆరంభంలో ప్రజ్ఞానందకు అంతగా కలిసిరాలేదు. ఏప్రిల్‌లో ముగిసిన క్యాండిడేట్స్ టోర్నీలో ఫేవరెట్‌గా దిగిన ప్రజ్ఞ.. ఆ టోర్నీలో విఫలమై ఏడో స్థానంలో నిలిచాడు. దీంతో తీవ్ర నిరాశకు లోనైన అతడు తన గేమ్‌పై మరింత దృష్టి పెట్టాడు. మార్గదర్శి విశ్వనాథన్ ఆనంద్‌తో చర్చించి తన ఆటతీరులో లోపాలను సవరించుకున్నాడు. మరుసటి నెలలోనే నార్వే చెస్‌కు సిద్ధమయ్యాడు. ఆ టోర్నీలో ప్రపంచ నెంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్ ను క్లాసికల్ ఫార్మాట్‌లో రెండుసార్లు ఓడించిన ప్రజ్ఞ.. అదేజోరులో టైటిల్ విజేతగా నిలిచాడు. జూన్‌లో వరల్డ్ ర్యాపిడ్, బ్లిట్జ్ టీమ్ చాంపియన్‌షి?పలో జట్టు పరంగా విఫలమైనా.. ర్యాపిడ్ విభాగం వ్యక్తిగత విభాగంలో బోర్డు 1లో స్వర్ణం నెగ్గి సత్తా చాటాడు. ఈ నెల ఆరంభంలో సెయింట్ లూయిస్ ర్యాపిడ్, బ్లిట్జ్‌తో పాటు సింక్‌ఫీల్డ్ కప్‌లను నెగ్గిన భారత స్టార్.. ఇప్పుడు గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌తో తన కెరీర్‌ను మరింత శోభాయమానం చేసుకున్నాడు.



## ఆసియా క్రీడలకు నీరజ్ చోప్రా దూరం




భారత స్టార్ జావెలిన్ త్రోయర్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రాకు భారీ షాక్ తగిలింది. చీలమండ గాయం కారణంగా 2026 సీజన్ మొత్తానికి అతడు దూరమయ్యాడు. దీంతో సెప్టెంబర్‌లో జరగనున్న ఆసియా క్రీడలతో పాటు డైమండ్ లీగ్ ఫైనల్‌లోనూ నీరజ్ బరిలోకి దిగే అవకాశం లేకుండా పోయింది. శిక్షణ సమయంలో చీలమండకు లిగమెంట్ టియర్ అయినట్లు నీరజ్ స్వయంగా వెల్లడించాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టాగు. వైద్యులు, తన టీమ్‌తో చర్చించిన తర్వాత ఈ సీజన్‌లో మిగిలిన పోటీలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు.

**ఫామ్‌లోకి వస్తున్న వేళ..**

సుదీర్ఘ గాయం తర్వాత ఈ ఏడాది జూన్‌లో దోహా డైమండ్ లీగ్‌తో నీరజ్ మళ్లీ పోటీల్లోకి వచ్చాడు. అక్కడ 85.69 మీటర్ల దూరం విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. అనంతరం గ్లాస్గోలో జరిగిన ఒలింపిక్స్‌లో 85.83 మీటర్లతో రజత పతకం సాధించాడు. ఆ తర్వాత డైమండ్ లీగ్‌లో సీజన్ బెస్ట్ త్రో నమోదు చేసి మంచి ఫామ్‌లోకి వస్తున్న సంకేతాలు ఇచ్చాడు. అయితే అదే సమయంలో తగిలిన గాయం అతడి సీజన్‌కు తెరదించింది.

**ఆసియా క్రీడలకు దూరం**

సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జపాన్‌లోని ఐచి–నాగోయాలో ఆసియా క్రీడలు జరగనున్న సంగతి తెలిసిందే. పురుషుల జావెలిన్ త్రోలో నీరజ్ భారత్‌కు ప్రధాన పతక ఆశాకిరణంగా ఉన్నాడు. గతంలో సాధించిన స్వర్ణ పతకాన్ని ఈసారి కూడా నిలబెట్టుకోవాలని భావించిన అతడికి గాయం రూపంలో ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ‘నేను నా రిథమ్‌ను అందుకుంటున్నానని అనిపించిన సమయంలో ఈ గాయం అవ్వడం చాలా నిరాశ కలిగిస్తోంది. అయితే ఎదురుదెబ్బలు కూడా ప్రయాణంలో భాగమే’ అని నీరజ్ పేర్కొన్నాడు. నీరజ్ దూరం కావడంతో ఆసియా క్రీడల్లో భారత జావెలిన్ ఆశలు ఇప్పుడు రోహిత్ యాదవ్‌పై పడనున్నాయి. ఇటీవల భువనేశ్వర్ లో జరిగిన వరల్డ్ అథ్లెటిక్స్ సిల్వర్ లెవల్ కాంటినెంటల్ టూర్ ఈవెంట్‌లో రోహిత్ 87.68 మీటర్ల దూరం విసిరి వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణం సాధించాడు. నీరజ్ గైర్హాజరీలో భారత జావెలిన్ బృందానికి రోహిత్ ప్రధాన బలంగా మారనున్నాడు.

## నాతో బౌలింగ్ రిస్క్ అనుకున్నాడు.. కానీ!



టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు చెబితే ముందుగా గుర్తొచ్చేది అతడి విధ్వంసకర బ్యాటింగ్. అయితే ఈ 15 ఏళ్ల కుర్రాడిలో మరో టాలెంట్ కూడా ఉంది. అదే బౌలింగ్. దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ తరఫున ఆడుతున్న సూర్యవంశీ.. నార్త్ ఈస్ట్ జోన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో బంతితోనూ అదరగొట్టాడు. మూడు ఓవర్లు వేసి రెండు వికెట్లు తీశాడు. తాజాగా ఆ విషయాన్ని గుర్తు చేసుకున్న వైభవ్.. కెప్టెన్ ఇషాన్ కిషన్‌పై సరదా వ్యాఖ్యలు చేశాడు. బ్యాటర్లను అడిగితే.. వాళ్లందరికీ బౌలింగ్ చేయడం ఇష్టమే. బ్యాటర్ బౌలింగ్ చేయడం.. బౌలర్ బ్యాటింగ్ చేయడం ఎంతో సరదాగా ఉంటుంది. ప్రత్యర్థి జట్టు వికెట్లు పడకపోవడంతో నాకు రెండు, మూడు ఓవర్లు బౌలింగ్ ఇచ్చారు. ఇషాన్ భయ్యా నాకు బంతి ఇవ్వడం రిస్క్ అనుకున్నాడు. కానీ.. నేను వికెట్ టేకర్‌నని అతడికి తెలియదు. నా మనసులో ఒకటే అనుకున్నా. ఐదు వికెట్లు తీసినా నాకు మూడు ఓవర్లే దొరుకుతాయి. అందుకే ఒకే చోట బంతిని కచ్చితంగా వేయాలని ప్రయత్నించా. నా స్పెల్‌ను వీలైనంత బాగా ముగించాలనుకున్నా. గత మ్యాచ్‌లో బ్యాటింగ్ సరిగా సాగలేదు. అందుకే బంతితో జట్టుకు సహకరించడం చాలా ఆనందంగా అనిపించింది. ఒక బ్యాటర్ వికెట్ తీస్తే వచ్చే ఆనందానికి మించినది మరొకటి ఉండదు’ అని వైభవ్ వెల్లడించాడు. చెప్పాడు.

## పాంటింగ్ రికార్డును బ్రేక్ చేసిన జో రూట్..

టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇంగ్లండ్ టెస్ట్ జట్టు కెప్టెన్, స్టార్ ప్లేయర్ జో రూట్ చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ ఆల్ టైమ్ రికార్డును రూట్ అధిగమించాడు. స్వదేశం లో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా పాంటింగ్ (7,578 పరుగులు) ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉండగా.. తాజాగా ఆ రికార్డును జో రూట్ (7,594) బ్రేక్ చేశా డు. లార్డ్స్ వేదికగా పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఈ ఫీట్ సాధించాడు. స్వదేశంలో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు జాబితాలో భారత్ క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ 7,216 పరుగులతో మూడో స్థానంలో ఉండగా, మహేలా జయవర్ధనే, జాక్వెస్ కల్లిస్ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. మరోవైపు జో రూట్ విషయానికి వస్తే.. అతడు ఫామ్‌లో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పాకిస్థాన్‌తో జరుగుతున్న ఈ సిరీస్‌లో బలహీనమైన బౌలింగ్ దాడిని ఎదుర్కొంటున్న రూట్, మూడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 94 పరుగులు మాత్రమే చేశాడు. కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహిస్తున్న జో రూట్ నుంచి మరింత మె

మెరుగైన ప్రదర్శనను అభిమానులు కోరుకుంటున్నారు. ఇక లార్డ్స్ వేదికగా జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. మ్యాచ్ రెండో రోజు ఇంగ్లండ్ పేసర్లు విజృంభించడంతో పాకిస్థాన్ జట్టు కేవలం 101 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ అజాన్ అవైస్ (46) మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. పునరాగమనం చేసిన బాబర్ ఆజమ్ (8) తీవ్రంగా నిరాశపరిచా డు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆలీ రాబిన్సన్ 4 వికెట్లు పడగొట్టగా, జోఫ్రా ఆర్చర్ 3, జోష్ టంగ్ 2 వికెట్లతో చెలరేగారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ కూడా ప్రారంభంలో తడబడింది. 60 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. స్వల్ప స్కోరు వద్దే వెనుదిరిగినప్పటికీ, జో రూట్ (24 పరుగులు) ఈ ఇన్నింగ్స్‌లోనే పాంటింగ్ రికార్డును బ్రేక్ చేయడం విశేషం. ప్రస్తుతం ఓపెనర్ ఎమిలియో గెయ్ (30 నాటౌట్), హ్యారీ బ్రూక్ క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం ఇంగ్లండ్ జట్టు 261 పరుగుల భారీ ఆధిక్యంలో ఉంది.

## మహిళల ఆసియాకప్‌లో థాయ్‌లాండ్ భోణీ

మహిళల టీ20 ఆసియా కప్ 2026 ఘనంగా ప్రారంభమైం ది. తొలి మ్యాచ్‌లో థాయ్‌లాండ్ బోణీ కొట్టింది. తక్కువ స్కోరే నమోదైన ఈ మ్యాచ్‌లో 6 పరుగుల తేడాతో హాంకాంగ్‌పై థాయ్‌లాండ్ విజయం సాధించింది. టాస్ ఓడిన థాయ్‌లాండ్ మొదట బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 120 పరుగులు చేసింది. థాయ్ లాండ్ జట్టు కెప్టెన్ నరుమోల్ చైవాయి (31 బంతుల్లో 43; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఇక హాంకాంగ్ బౌలర్లలో మరీనా లాంప్లో నాలుగు వికెట్లు పడగొట్టింది. అనంతరం స్వల్ప లక్ష్యఛేదనలో హాంకాంగ్ మహిళల జట్టు తడబడింది. ఒక దశలో 84/3తో పటిష్ఠ స్థితిలో కనిపించిన హాంకాంగ్ జట్టు... చివరకు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 114 పరుగులకే పరిమితమైంది. కారీ చాన్ (28), యాస్మీన్ (28), మరీనా ( 22) పోరాడినా ఫలితం లేకపోయింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును నరుమోల్ చైవాయి అందుకుంది. నేడు జరగనున్న మ్యాచ్‌లో యూఏఈతో శ్రీలంక తలపడనుంది.



చైతన్య రథం సినిమా
ఆదివారం 30 ఆగస్టు 2026 X




# ఏఐలో నక్క తోక ఫిలిమ్స్ సినిమా

నక్క తోక ఫిలిమ్స్ బ్యానర్‌పై జైవర్ధన్ మేడి దర్శకత్వంలో యోగేంద్ర ప్రసాద్ పొట్లూరి, రాణి మాడిసన్ నిర్మాతలుగా రూపొందుతున్న చిత్రం "అంబా'స్ రివెంజ్". పూర్తిగా ఏఐలో తెరకెక్కించిన విజువల్ ఫీస్ట్ మూవీ ఇది. భారతదేశపు ఇతిహాసాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన మహాభారతంలో అంబ ప్రతీకారం నుంచి లైన్ తీసుకుని ఈ కథ చేసాము. మహా భారతంలో భీష్ముని వల్ల ఒక జన్మలో మరణించిన ఆమె, మరో జన్మలో భీష్మునిపై పగ తీర్చుకున్న ప్రయాణాన్ని చూపించే దిశగా ఈ చిత్రం ఉంటుంది. మనుషులు ఎవరు నటించకుండా కేవలం ఏఐ ద్వారా రూపొందించిన ఈ చిత్ర టీజర్ ఇటీవల విడుదల ఆవిష్కరించారు. నిర్మాత యోగేంద్ర ప్రసాద్ పొట్లూరి మాట్లాడు తూ 'ఏఐలో సినిమా చేయడం చాలా ఖర్చుతో కూడిన విషయం. సాధారణంగా ఇటువంటి సినిమా చేయాలంటే తక్కువ ఖర్చు అనుకుంటారు కానీ ఒక టూల్ ఉపయోగించే లోపు మరొక టూల్ వస్తుంది. అలా బాగా ఖర్చు పెరిగింది. ప్రస్తుతం అందరూ రీల్స్‌లో ఏఐ చూస్తున్నారు. కానీ ఈ సినిమా చాలా అద్భుతంగా ఉండబోతుంది" అన్నారు. దర్శకుడు జైవర్ధన్ మేడి మాట్లాడుతూ "సినిమా అంబ అయినప్పటికీ శిఖండి నుంచి చూడబోతున్నాము. సినిమాలో ప్రముఖ పాత్రలు ప్రేక్షకులకు పరిచయం చేయడం కోసం టీజర్ విడుదల చేశాము. త్వరలో ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాము" అన్నారు. ప్రమోద్ ఎంసి సంగీతం అందించిన ఈ ఏఐ చిత్రానికి హ్యారీ బ్రెయిన్ ఎడిటింగ్ అండ్ డిఐ చేయగా కిషోర్‌కుమార్ ఏనుగు డైలాగ్స్, లిరిక్స్ అందించారు.




## ఫోక్ స్టార్ హీరోగా

# సినిమా ప్రారంభం

తెలంగాణ మట్టి వాసనలతో సంచలనమైన జానపద పాటలతో వందల మిలియన్ల వ్యూస్ సాధించి ప్రేక్షకులకు దగ్గరైన కిట్టు పవన్ హీరోగా శనివారం ఓ మూవీ ప్రారంభమైంది. యం.యస్ వారాహి క్రియేషన్స్, శివమ్ మీడియా పతాకంపై ప్రొడక్షన్ నెం 3గా ముని శివ, శివమల్లాల ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మాదాపూర్ శివమ్ మీడియా కార్యాల యంలో ప్రారంభమైన ఈ చిత్రానికి దిలీప్ సాయి నాయక్ దర్శకుడు. ఈ సినిమా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆస్కార్ అవార్డు విన్నర్ చంద్రబోస్, దర్శకుడు ఆర్.పి పట్నాయక్, నేషనల్ అవార్డు విన్నర్ సతీష్ వేగేశ్న, విజయ్ వెన్నం వంటి వారు పాల్గొన్నారు. దర్శకుడు దిలీప్‌కి స్క్రిప్ట్‌ని సతీష్ వేగేశ్న, బుల్లెట్‌బండి లక్ష్మణ్ అందించగా.. హీరో కిట్టుపై చంద్రబోస్ క్లాప్ నిచ్చారు. ఆర్‌పి పట్నాయక్ తొలిషాట్‌కి గౌరవ దర్శకత్వం వహించగా.. విజయ్ వెన్నం కెమెరా స్విచ్ఛాన్ చేసి టీమ్‌కి అభినందనలు తెలిపారు. అనంతరం రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ.. ఈ టీమ్ గురించి నాకు బాగా తెలుసు. అంతా ఎంతో టాలెంట్ ఉన్నవారు. నిర్మాతలు ముని శివ, శివమల్లాల, బుల్లెట్‌బండి లక్ష్మణ్, సంగీత దర్శకుడు మదిన్ నాకు ఎంతో ఆత్మీయులు. వారందరూ చేస్తున్న ఈ ప్రయత్నం పెద్ద విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. సతీష్ వేగేశ్న మాట్లాడుతూ.. మంచికథతో వచ్చిన దర్శకుడు దిలీప్‌కి మా శివలిద్దరూ ఎంతో సపోర్ట్ చేస్తున్నారు. వీరందరికి పెద్ద విజయం రావాలని కోరుకుంటున్నానని తెలిపారు.

ఆర్‌పి పట్నాయక్ మాట్లాడుతూ ఈ నిర్మాతలిద్దరూ మంచి సినిమాలు చేసి పెద్ద నిర్మాతలుగా మారి పదులకొద్ది సినిమాలు తీయాలని కోరుతున్నాను. ఈ సినిమా టీమ్ అందరికీ మంచి సినిమాగా మారాలని అన్నారు. హీరో కిట్టు పవన్ మాట్లాడుతూ.. నేనొక చిన్న నటునిగా ఫోక్ సాంగ్స్ చేసేవాడిని. అలాంటిది నేను చేస్తున్న ఈ సినిమాకి ఇంత పెద్దవాళ్లు వచ్చి సపోర్ట్ చేయటం ఎంతో ఆనందంగా ఉందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంకా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధర్మస్థల నియోజకవర్గం' ట్రైలర్



మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సుమన్, సాయికుమార్, నటరాజ్, రాయంచ కొక్కుర, వరుణ్ సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన పొలిటికల్ ఎంటర్‌టైనర్ 'ధర్మస్థల నియోజకవర్గం'. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వంలో మేరుం భాస్కర్ నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో చిత్ర యూనిట్ విడుదల చేసిన అధికారిక ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరమైన సన్నివేశాలు, ఆలోచింపజేసే పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌ను గమనిస్తే.. దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షోభాలు, అల్లర్లు, ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్రల ప్రస్తావనతో ఈ ట్రైలర్ మొదలైంది. 'మనీ తప్ప మానవత్వంతో సంబంధం లేని మృగాల మధ్య బతుకుతున్నాం' అని సుమన్ చెప్పే డైలాగ్‌తో పాటు.. 'ఇది ధర్మ స్థలం.. దీని ఇంటి పేరు వైరాజ్.. ఇక్కడ మంత్రి, ముఖ్యమంత్రి, రాజ్యాంగం అన్నీ నేనే', 'రాజకీయం అనేది మృగాలు ఉండే అడవి లాంటిది. వాటి జోలికి వెళ్లకుండా తప్పించుకుని తిరిగితే ప్రశాంతంగా బతకొచ్చు' అని డైలాగ్ కింగ్ సాయికుమార్ చెప్పే డైలాగ్స్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. చివరిలో 'రాజకీయ నాయకులు ఆడించినట్లు ఆడడం, వాళ్లిచ్చింది పుచ్చుకోవడం మారాలి.. అది ఈ ధర్మస్థల నియోజకవర్గం నుంచే మొదలవ్వాలి' అంటూ సాగే మీడియా సమావేశం సీన్.. సినిమాలోని ప్రధాన కాన్సెప్ట్‌ను తెలియజేస్తోంది.




## అమెరికాలో.. నాని, అనిరుధ్ దుమ్ము లేపారుగా

నేచురల్ స్టార్ నాని లేటెస్ట్ మూవీ 'ది పారడైజ్' సెకండ్ సింగిల్ అమెరికాలో అనిరుథ్ లైవ్ కన్సర్ట్ లో విడుదల అయ్యింది. మ్యూజిక్ సెన్సేషన్ అనిరుథ్ స్వయంగా ఈ పాటను ఆలపించగా, అతనితో కలిసి హీరో నాని సైతం స్టెప్పులేసి కన్సర్ట్ లో పాల్గొన్న కుర్రకారులో సరికొత్త జోష్ నింపాడు. డల్లాస్ లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్‌లో జరిగిన ఈ వేడుకకు హాజరైన వారంత విజిల్స్, క్లాప్స్ తో హోరెత్తించేశారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ సింగిల్ 'ఆయా షేర్' చార్ట్ బస్టర్ గా నిలవగా, ఇప్పుడు దానికి ఈ సెకండ్ సింగిల్ 'యేష నాగుల' జత అయ్యింది. తెలంగాణ ఫోక్ మాస్ ఆంథమ్ గా దీనిని కాసర్ల శ్యామ్ రాయగా, సినిమాలో పాటను జంగిరెడ్డి, సందీప్ కుమార్ పాడారు. సందీప్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. ఈ స్పెషల్ సాంగ్‌ను మూవీలో నాని, కీర్తి సురేశ్‌పై చిత్రీకరించారు. సుధాకర్ చెరుకూరి నిర్మించిన 'ది ప్యారడైజ్' సినిమాలో కయాదు లోహర్ హీరోయిన్ కాగా మోహన్ బాబు ఓ కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 24న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఇప్పుడు అనిరుథ్‌తో కలిసి అతని అమెరికా కన్సర్ట్ లో నాని పాల్గొనడంతో 'ది ప్యారడైజ్'కు వరల్డ్ వైడ్ గ్రేట్ రికగ్నైజేషన్ వచ్చింది. సహజంగానే నాని సినిమాలు యుఎస్‌ఎలో మంచి కలెక్షన్స్ ను రాబడుతుంటాయి. ఇప్పుడు ఈ 'ది ప్యారడైజ్'తో ఆ పాత రికార్డులన్నీ చెల్లా చెదురైపోతాయని నాని అభిమానులు నమ్ముతున్నారు. దానికి అనిరుధ్ కన్సర్ట్ లో సెకండ్ సింగిల్ రిలీజ్ చేయడం మరింత ఉపయోగపడబోతోంది.

# 'కింగ్ 100' గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ 'కింగ్' అక్కినేని నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రంపై గత కొంతకాలంగా అనేక రకాల టైటిల్స్ ప్రచారంలోకి వచ్చాయి. అయితే, వాటన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ మేకర్స్ 'కింగ్ 100' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో అందరికీ అదిరిపోయే ట్విస్ట్ ఇచ్చారు. (ఆగస్ట్ 29న నాగార్జున పుట్టినరోజును పురస్కరించుకుని చిత్ర బృందం విడుదల చేసిన స్పెషల్ బర్త్‌డే గ్లింప్స్ సినీ ప్రియులను ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా నాగార్జున సతీమణి అమల అక్కినేని సోషల్ మీడియా వేదికగా ఈ గ్లింప్స్‌ను విడుదల చేస్తూ పెట్టిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఆమె తన పోస్ట్‌లో.. "99 సినిమాలు పూర్తయినా సినిమాపై ఆయనకున్న ప్యాషన్ ఇప్పటికీ అలాగే ఉంది. ఆయన సినీ ప్రయాణాన్ని దగ్గరుండి చూడటం, విజయా లను వేడుక చేసుకోవడం, అన్ని సమయాల్లోనూ ఆయనకు తోడుగా నిలవడం నా అదృష్టం. ఆయన పుట్టినరోజు సందర్భం గా ఈ 100వ చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉంది. లవ్ యు ఫరెవర్ నాగ్!" అంటూ ఎంతో ప్రేమగా శుభాకాంక్షలు తెలిపారు.

ఇక 'కింగ్ 100' గ్లింప్స్ విషయానికి వస్తే.. ఆద్యంతం గూస్‌బంప్స్ తెప్పించే విజువల్స్, అదిరిపోయే ఎలివేషన్లతో హై-వోల్టేజ్ యాక్షన్ మోడ్‌లో రూపొందించారు. "మనుషుల్లో రెండు రకాలు.. డబ్బున్నోళ్లు, డబ్బు లేనోళ్లు.. డబ్బు లేనప్పుడు నన్ను లూజర్ అన్నారు.. డబ్బున్నప్పుడు దే కాల్ మీ ది కింగ్".. అంటూ నాగార్జున తన మార్క్ బేస్ వాయిస్‌తో చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ టీజర్‌కే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. "దిస్ ఐడెంటిటీ ఈజ్ మోర్ పవర్‌ఫుల్ దేన్ మనీ.. ఆ ఐడెంటిటీ నిలబెట్టుకోవడం కోసం నేను పరిగెడుతూనే ఉన్నా" అంటూ.. ఒక చేత్తో చిన్నారిని ఎత్తుకుని మంటల నడుమ నిలబడిన నాగార్జున లుక్, మరోవైపు స్టైలిష్ వింటేజ్ కార్ ఎంట్రీ అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాయి. నాగార్జున స్వాగ్, గ్రేస్, వింటేజ్ లుక్స్ ఈ గ్లింప్స్‌లో నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి.

అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై అక్కినేని కుటుంబం నిర్మిస్తోన్న ఈ భారీ మైలురాయి చిత్రానికి రా. కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, రాజా మహదేవన్ రిచ్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ ప్రతి ఫ్రేమ్‌ను గ్రాండ్‌గా ఎలివేట్ చేశాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటి టబు కీలక పాత్ర పోషిస్తుండగా.. గ్లింప్స్ చివర్లో చిత్రాన్ని 2026 డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. మొత్తంగా చూస్తే.. నాగార్జున 100వ సినిమా నుంచి వచ్చిన ఈ ఫస్ట్ గ్లింప్స్ అంచనాలను ఒక్కసారిగా పెంచేసిందనడంలో ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు.

